ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 301, పేజీలు : 12 వెల : 6.50


జమ్ము కాశ్మీర్‌లో 14 చోట్ల సిబిఐ సోదాలు 9లో

భారత్‌లో 17 లక్షల యూట్యూబ్ విడియోలు తొలగింపు

# బోధనేతర బాధ్యతలుండవ్

## ఎన్నికల విధులనుంచీ మినహాయింపు

## ఆరోగ్య విషయంలో బాధ్యతగా వ్యవహరించాలి

## మహిళా టీచర్లకు శెలవులు అమలు కావాలి

## దిశ యాప్, చట్టంపై అవగాహన పెంచండి: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయుల విధులనిర్వహణ విషయంలో ప్రభుత్వం సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కీలక నిర్ణయం తీసుకుంది.గతంలో మాదిరిగా ఉపాధ్యాయులు ఇకపై బోధనేతర విధులకు హాజరు కాకుండా చర్యలు చేపట్టింది.ఇందుకు సంబంధించి సిఎం జగన్ చొరవతో కార్యాచరణ చేపట్టింది. ఉపాధ్యాయులు విధులకు సంబంధించి పలు సవరణలను చేసింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పడానికే పరిమితమైనప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చు నన్నది సిఎం జగన్ అభిప్రాయం.అందుకు అనుగుణంగా ఆయన అధికారులకు పలు కీలకాదేశాలను జారీచేసి పలు ఉపాధ్యాయుల విధులు తదితర అంశాలపై సంస్కరణలను తీసుకుని వచ్చారు.ఈ సంస్కరణలను అనుసరించి సాధ్యమైనంత వరకు ఉపాధ్యాయులు పాఠశాలల్లో బోధన,ఇతర విద్యా సంబంధిత కార్యకలాపాల్లోనే పాల్గొనాలి. విద్యేతర కార్యక్రమాల్లో పాల్గొనకూడదు.

ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం నుంచి విద్యా విధానంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చింది.దీనివలన పూర్వ ప్రాథమిక విద్య నుంచే విద్యార్థి రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాయ పరిణామాలకు అనుగుణంగా జ్ఞానం, విజ్ఞానం అందే విధంగా ప్రభుత్వం చర్యలుతీసుకుంది.ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టింది.నూతన విద్యా విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు పునశ్చరణ అవసరమవుతుంది.అంతే కాకుండా బోధనేతర విధులు ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయుల విధుల్లో కీలక సంస్కరణలను తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు.అందులో భాగంగానే ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా స్థాయిలను మెరుగుపర్చడానికి ఉపాధ్యాయులు తమ సమయాన్ని కేంద్రీకరించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీచేసింది. ఏదైనా అనివార్య పరిస్థితుల్లో విద్యేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వినియోగించాల్సి వస్తే, మొదట ప్రభుత్వ శాఖల్లోని సిబ్బంది అవసరం ఉందనుకున్నప్పుడే వినియోగించారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తే, ప్రత్యామ్నాయం లభిస్తే పాఠశాలల్లో బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని సీఎం జగన్ అధికారులను సూచించారు. సిఎం జగన్ సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలోని ఉన్నత,పాఠశాల విద్యా శాఖలు ఉపాధ్యాయులను ఎన్నికల విధులనుంచి తప్పించింది.తదనుగుణంగా ఏపీ ఉచిత,నిర్బంధ విద్య (విద్యాహక్కుచట్టం) నియమావళి-2010కి సవరణలు చేసింది. విద్యాహక్కు చట్టం అమలుకు అనుగుణంగా 2011 మార్చి 3న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవరించింది.

విద్యాహక్కు చట్టపరిధిలో తాజాగా 185 సంఖ్యతో ఉత్తర్వును జారీ చేసింది.ఇందుకు సంబంధించి సిఎం జగన్ ఆదేశాలు జారీచేసిన వెంటనే విద్యాహక్కు చట్టం నియమాలు-2010ని సవరించేందుకు ప్రభుత్వానికి ఈ-ఫైల్ పంపివారి సంతకాలు తీసుకుంది.ఇందుకు సంబంధించి స్పష్టతను ఇస్తూ నేడు సీఎంవోకార్యాలయం, విద్యా శాఖ, సమాచార, పౌరసంబంధాల శాఖ నుంచి పూర్తి వివరాలు అందుబాటులోకి వచ్చాయి. విద్యాహక్కు చట్టం2009లోని సెక్షన్ 27 ప్రకారం జనభా గణన. విపత్తు, సహాయ విధులు, స్థానిక సంస్థలు రాష్ట్ర శాసనసభలు, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన విధులు ≫2



# ప్రపంచ దేశాలకు భారత్ ప్రేరణ

## నేడు జి-20 అధ్యక్ష బాధ్యతల స్వీకరణ

## పర్యావరణహిత పరిష్కారాలకు వేదిక

## క్రియాశీలకంగా భారత్ అజెండా

**న్యూఢిల్లీ, నవంబరు 30:** జి 20కి అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన 17 దేశాలు చెప్పుకోదగిన ఫలితాలు అందించాయి. వాటిలో స్థూల ఆర్థిక స్థిరత్వానికి పూచీ, అంతర్జాతీయ పన్నుల విధానాన్ని హేతుబద్ధీకరించడం, దేశాలకు రుణభారాన్ని ఉపశమింపచేయడం సహా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కార్యసాధనలకు సంబంధించిన లాభాలను మనం అందుకోవడంతో పాటు మరిన్ని విజయాలు సాధించాలని భారతప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. భారతదేశం తనకు అప్పగించిన ఒక ముఖ్యమైన పదవిని స్వీకరిస్తున్న తరుణంలో జి20 మరింత ముందుకు పోగలుగుతుందా, విశాల మానవాళికి ≫2



# గ్రామ స్థాయికి 'సంక్షేమం'

## కొత్త సిఎస్‌గా జవహర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**సచివాలయం, నవంబం30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ సమీర్ శర్మ పదవీకాలం నవంబర్ 30వ తేదీతో పూర్తి కావడంతో ఆయన స్థానంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జవహర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ తనకు సీఎస్ పనిచేసే అవకాశం కల్పించి ≫2

# ఎపి సర్కారు 1500కోట్లు రుణం

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజర్వుబ్యాంకు సెక్యూరిటీ వేలం ద్వారా రూ.1500కోట్లు రుణం తీసుకుంది.మూడు విభాగాలుగా ప్రభుత్వం ఈ రుణం తీసుకుంది.ఇందులో రూ.500కోట్లు 11 ఏళ్ల కాలపరిమితిలో తీర్చేవిధంగా 7.64 శాతం వడ్డీకి తీసుకుంది. ఏడేళ్ల కాలపరిమితిలో తీర్చే విధంగా రూ.500 కోట్లు రుణాన్ని 7.55శాతం వడ్డీపై తీసుకుంది. ఆరేళ్లకాలంలో కాలపరిమితిలో తీర్చే విధంగా రూ.500కోట్లు 7.55 శాతం వడ్డీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంది. దీంతో ఇప్పటి వరకు ఏపీ మార్కెట్టు రుణం రూ.45,300కోట్లు ≫2

# పొంచిఉన్న 'అల్పపీడన' ముప్పు

**విశాఖపట్నం, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రానికి డిసెంబర్ మొదటి వారంలో అల్పపీడన ముప్పు పొంచి ఉందని వాతావరణశాఖ తెలిపింది. డిసెంబర్ 4 లేదా 5వ తేదీల్లో అండమాన్ సముద్రంలో అప్పపీడన ద్రోణి ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్పష్టం చేసింది. దీనిప్రభావంతో 6 నుంచి దక్షిణ కోస్తా ప్రాంతంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ముఖ్యంగా ప్రకాశం, తిరుపతి,నెల్లూరు, జిల్లాల్లో ≫2

# మూడున్నరేళ్లలో 55వేల కోట్ల వ్యయం

## పిల్లలకు మనం ఇవ్వగలిగిన ఆస్తి చదువులే

## విద్యావ్యవస్థలో సంస్కరణలు మార్పులకు చర్యలు

## మదనపల్లె బహిరంగ సభలో సిఎం జగన్

**మదనపల్లె, నవంబరు 30 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని టిప్పుసుల్తాన్ మైదానంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాదీవెన బటన్ నొక్కే కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభలో ఆయన బుధవారం మాట్లాడుతూ పిల్లలకు మనం ఇవ్వగలిగిన ఆస్తి చదువులేనని, విద్యావవస్థలో సంస్కరణలు మార్పులకు చర్యలు తీసుకొన్నామన్నారు. మూడున్నరేళ్లలో విద్యమీద ఖర్చు రూ.55వేల కోట్లు పెట్టామని తెలిపారు. గొప్పగా చదవండి మీ చదువులకు నేను పూచినని ముఖ్యమంత్రి విద్యార్థులకు భరోసా ఇచ్చారు. మీలో ఒకడిగా..మీవాడిగా మీతో దేవుడి దయతో మనందరి ప్రభుత్వం మీ అన్న మీతమ్ముడు, మీ బిడ్డ ప్రభుత్వం అధికారంచేపట్టి ఈరోజుకు సరిగ్గా మూడున్నరేళ్ళు అయ్యిందన్నారు. పిల్లలకు చదువులే మనం ఇవ్వగలిగే ఆస్తిగా కొనియాడారు. పేద కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలన్నా ఆ కుటుంబాల తలరాతలు మారాలన్నా అది సాధ్యామయ్యేది ఎప్పుడంటే చదువనే అస్త్రం ఆ పిల్లల చేతుల్లోకి వచ్చినపుడేనని అన్నారు. దివంగత రాజశేఖర్‌రెడ్డి(నాన్నగారు) మొట్టమొదటి సారిగా దేశంలో ఎక్కడా కనీవిని ఎరుగని విధంగా పూర్తి ఫీజురీయంబర్సమెంటు పథకాన్ని తీసుకొచ్చారు. ప్రతి పేదవాడి జీవిత చర్తి మార్చాలని తపన పడ్డారన్నారు. అలాంటి గొప్ప పథకాన్ని ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలన్నీ నీరుగార్చుతూ వచ్చాయి. అరకొరగా ఫీజులిస్తూ, అవికూడా సంవత్సరాల తరబడి బకాయిలు పెడుతూ చివరకి ఈ పథకాన్ని కూడా మొత్తంగా నీరుగార్చే కార్యక్రమం చేశాయి.

నేను చేసిన పాదయాత్రలో అలాంటి పరిసితులు నా కళ్ళారా 3648 కిలో మీటర్లు సాగిన పాదయాత్రలో ప్రతిజిల్లాలోనూ, ప్రతి నియోజకవర్గంలో చూశానని, వారు చెప్పిన గాధలను నా చెవులారావిన్నాను. ఆరోజు నేను అన్నాను నేను విన్నాను. నేను ఉన్నాను అని చెప్పిన మాటలు నాకు గుర్తుస్తున్నాయ న్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితులను అన్నింటిని మార్చే అడుగులు మన ప్రభుత్వంలో పడ్డాయి. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే జగనన్న విద్యాదీవెన పేరుతో పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంటు అంటే వందశాతం ఫీజులన్నింటిని కూడా మీ ప్రభుత్వం నేరుగా భుజస్కందాలపై మోస్తుంది. మూడున్నర సంవత్సరాలుగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామ న్నారు. ఇదొక్కటే కాకుండా పిల్లలు బాగుండాలని ఆ చదువులను చదివించేం దుకు తల్లిదండ్రులు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని హాస్టల్ ఖర్చులు కోసం ఏడాదికి రూ.20వేలు ప్రతి పాపకు, పిల్లాడికి మేలు జరిగేలా జగనన్న వసతి దీవెన పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో ప్రతి బిడ్డా పోటీ ప్రపంచంతో నిలవాలని, గెలవాలని మంచిఆలోచనలతో మొత్తం విద్యావ్యవస్థలోనే సంస్కర ణలు తీసుకొచ్చాం. వాటిలో భాగంగానే ఈరోజు ఇక్కడ పూర్తి రీయంబర్స్ మెంటు పథకాన్ని పేదవర్గాల పిల్లలు పేద చదువులు చదువుకోవడం ఒకహక్కుగా పొందగలిగే పరిస్థితిన తీసుకువచ్చాం.

# ప్రజా చైతన్యంతోనే వైఎస్సార్సీ పాలనకు అంతం

## బాబాయ్ వివేకాని హత్య చేసినంత ఈజీ కాదు

## ఇప్పుడు లోకేష్‌ని లక్ష్యంగా చేసుకున్నారంట..

## పోలీసు శాఖ మెడపై కత్తిపెట్టి పనిచేయిస్తున్నారు

## విజయరాయి బహిరంగ సభలో చంద్రబాబు ఆగ్రహం

**ప్రభాతవార్త-ఏలూరు:** నాకు కొత్త చరిత్ర అవసరం లేదు..40 ఏళ్ల రాజకీయాల్లో తిరుగులేని చక్రంతిప్పిన తనకు పదవి అవసరం లేదు..రాష్ట్ర ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలి..ప్రజా చైతన్యంతోనే వైఎస్సార్సీ అరాచక పాలనకు అంతం..బాబాయ్‌ని అంతమొందించినంత ఈజీ కాదు నన్ను అంతమొందించడం..ఇప్పుడు వాళ్ళ లక్ష్యం లోకేష్ అంట..తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదు..తాను తలుచుకుని వుంటే సిఎం జగన్ ఇంట్లో నుండి బయటకు వచ్చే వాడే కాదు.. వివేకానంద రెడ్డి హత్య కేసును తెలంగాణ రాష్ట్రానికి మార్చుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయంతోనే ఈ ప్రభుత్వం చేస్తున్న పాలన బట్టబయలైంది.. పోలీసుల మెడపై కత్తిపెట్టి పనిచేయిస్తున్నారు.. లండన్ నుండి దెందులూరుకు వచ్చిన బాబును తిరిగి అక్కడికే పంపుతాం..ప్రజలకు అండగా నిలబడాలని వస్తుంటే మీ విన్యాసాలు ఏమిటి..ఏ



విజయరాయి గ్రామంలో బుధవారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

పార్టీతో పెట్టుకుంటున్నావో గుర్తు పెట్టుకోండి.. డ్వాక్రా సంఘాలు నా మానసపుత్రిక..ఇదే విషయాన్ని ఇటీవల ప్రధాన మంత్రి ≫2

# జెసి ప్రభాకర్‌రెడ్డి ఆస్తులు జప్తు

## బస్సుల కొనుగోళ్లలో అక్రమాలపై ఇడి ఝులక్



**అనంతపురం, నవంబరు 30 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి టిడిపి నేత, మున్సిపల్ చైర్మన్ జెసిప్రభాకర్‌రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. బస్సుల కొనుగోలు కుంభకోణం కేసులో ప్రభాకర్‌రెడ్డి, ఆయన అనుచరుడు చవ్వా గోపాల్‌రెడ్డి ఆస్తులను బుధవారం ఈడి అటాచ్ చేసింది. దివాకర్‌రెడ్డి రోడ్‌లైన్స్, జటాదర ఇండస్ట్రీస్‌కు చెందిన 22.10 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది. బిఎస్-4 వాహనాల రిజిస్ట్రేషన్‌లో అవకతవకలు జరిగినట్లు ఈడి గుర్తించింది. అశోక్ లేలాండ్‌నుంచి తక్కువ ధరకు వాహనాలు కొన్నట్లు తెలిపింది. స్క్రాప్ వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో కొత్త వాహనాలు నడిపినట్టు ఈడి పేర్కొంది. బిఎస్-4 వాహనాల స్కాంలో రూ.38.36 కోట్ల కుంభకోణం జరిగినట్లు తెలిపింది.

రూ.6.31 కోట్ల విలువైన నగదు, ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు సీజ్ చేశారు. 15.79 కోట్ల విలువైన 68 చరాస్తులను సీజ్ చేశారు. టిడిపి సీనియర్ నేతలు జెసి దివాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి బ్రదర్స్ సుప్రీం కోర్టు నిషేధించిన బిఎస్-3 కేటగిరికి చెందిన 154 లారీలు, బస్సులను తుక్కు కింద జటాధర ఇండస్ట్రీస్ పేరున 50, సి.గోపాల్ రెడ్డి అండ్ కో పేరున 104 వాహనాలను కొన్నారు. నకిలీ పత్రాలతో వాటిని బిఎస్-4 వాహనాలుగా చలామణిలోకి తీసుకొచ్చారు. అనంతరం వాటిని నాగాలాండ్ రాజధాని కోహిమాలో రిజిస్ట్రేషన్ చేయించి, ఎన్ఓసి పొందారు. ఆ తర్వాత 15 రోజుల్లోనే వాటిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్‌లలో మళ్లీ రిజిస్ట్రేషన్ చేయించారు. ఆంధ్రప్రదేశ్ ≫2



# నేటి నుండి విఐపి బ్రేక్ దర్శనం

## ఉదయం 8 గంటలనుంచే ప్రారంభం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సాఫీగా, ప్రశాంతంగా ఆనందనిలయంలో కులశేఖరపడి వద్దనుంచి వీక్షిస్తున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం మార్పు చేసింది. ఈ నూతన విధానం గురువారం(నేటి నుంచి)ఉదయం నుండే ప్రయోగాత్మకంగా మొదలుపెడుతోంది. డిసెంబర్ 1వతేదీ నుండి ఉదయం 8గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు మొదలైతే మధ్యాహ్నం 12గంటల వరకు భక్తులను అనుమతించి తిరుమలేశుని దర్శనం చేయించేలా ప్రణాళికలు రూపొందించారు.మధ్యలో గంటసమయం వరకు కల్యాణోత్సవసేవ భక్తులను అనుమతించేలా చూస్తారు. ఇదివరకు తెల్లవారుజామున 5.15గంటలకు ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌దర్శనాలు, ఆ తరువాత శ్రీవాణి బ్రేక్ (ఉదయం 5.30,-5.45 గంటల ప్రాంతం)తదుపరి సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాల భక్తులను (ఉదయం 6.15-7.15గంటల మధ్య ప్రాంతంలో)అనుమతిస్తున్నారు. దీనివల్ల విఐపి బ్రేక్ దర్శనం భక్తుల దర్శనాలతో రాత్రంతా గంటలతరబడి వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండే భక్తులు ఉదయంవేళ వెంకన్న దర్శనం ఆలస్యమవుతుండటం, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు పొందిన భక్తులు ముందురోజు ఉదయం తిరుమలకు చేరుకుని గదులు పొంది మరుసటిరోజు మధ్యాహ్నం సమయంలో ఖాళీ చేస్తుండటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వీటన్నిటినీ కొంతవరకు నియంత్రించి, వెంకన్న దర్శనార్థం విచ్చేస్తున్న సామాన్య భక్తులకు మరింత సంతృప్తిగా, త్వరగా స్వామివారి దర్శనం చేయించేలా అధికారులు కసరత్తుచేపట్టారు. దర్శనాల సమయం మార్పుతో తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల,అర్చన సేవల తరువాత ఏకంగా సామాన్యభక్తుల దర్శనాలు అనుమతిస్తారు. తిరుమల ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు, అమలువిధానంపై ఇప్పటికే టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్ బాబు, సీనియర్ డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు,ఆలయ వర్గాలతో కూడా చర్చించి తగిన మార్పులు చేసేలా సూచించారు. (నేటి నుంచి)డిసెంబర్ 1వతేదీ నుంచి నెలరోజులపాటు విఐపి బ్రేక్‌దర్శనాలను ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అనుమతించనున్నారు. ఈ నెలరోజులు సాధ్యాసాధ్యాలు, ప్రోటోకాల్ విఐపి భక్తుల నుంచి వచ్చే సూచనలు, సలహాలు తీసుకుని తదుపరి ఈ సమయాన్ని నిరంతరాయంగా కొనసాగించనున్నారు.

**బ్రేక్‌లో గంటకు వెయ్యిమందికి దర్శనం!:**

సాధారణంగా తిరుమల ఆలయంలో సామాన్యభక్తుల క్యూలైన్‌లో స్వామివారి దర్శనాలను గంటకు 4వేలమందివరకు చేయిస్తుంటే, విఐపి బ్రేక్‌లో గంటకు వెయ్యిమంది భక్తుల వరకు దర్శనం చేయిస్తున్నారు. ఇలా రోజుకు దాదాపు నాలుగైదువేలమంది వరకు భక్తులను విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆనంద నిలయంలో కులశేఖరపడి వరకు (శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సన్నిధికి 10 అడుగుల ముందుకు)భక్తులను అనుమతిస్తారు. ఇదే విధానం ప్రస్తుతం అమలుచేస్తున్నారు. ఇలా చేయడం వల్ల గంటకు వెయ్యిమంది నుంచి 1200 మంది వరకు భక్తులకు దేవదేవుని ప్రశాంతంగా దర్శనం చేయిస్తున్నారు. ఇలా ఏకంగా నాలుగైదువేలమంది భక్తులు వరకు విఐపి బ్రేక్ దర్శనాలు చేసుకొంటుండటంతో అమాంతం మూడున్నరగంటల నుంచి నాలుగు ≫2

## చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ కన్నుమూత 9లో




గుజరాత్‌లోని కెవాడియా ఏక్తానగర్‌లో మియావాకి పార్కును ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

# బ్రేక్ దర్శనం

≫ గంటల సమయం ఈ దర్శనాలకే సరిపోతుంది. ఆలయంలోపల ప్రస్తుతం సర్వదర్శనం భక్తులతోపాటు కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజలసేవ, సహస్రదీపాలంకారసేవ భక్తులతోపాటు ఆన్‌లైన్ 300 రూపాయల ప్రత్యేక ప్రవేశదర్శనాలు, సుపథం దర్శనాలు, ప్రత్యేక దర్శనాల భక్తులను జయవిజయులవరకే మహాలఘులో అనుమతించి మూలమూర్తి వెంకన్నను అల్లంత దూరంగానే దర్శనం చేసుకోవాల్సి వస్తోంది. వర్షీ కాలు వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఈ నేపథ్యంలో వీరందరికీ సకాలంలో మరింత సంతృప్తికరంగా ఆ దేవుని దర్శనం చేయించడానికి విఐపి బ్రేక్ దర్శనంలో మార్పులు చేశారు. గతఆరునెలలుగా సామాన్యభక్తులు సరాసరి 70 నుంచి 80వేలమంది వరకు ఉంటున్నారు. ఈసంఖ్య లక్షమంది వరకు చేరినా సాఫీగా దర్శనం చేయించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

# బాధ్యతలుండవ్

≫ మినహా విద్యేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించకూడదు. సీఎం జగన్ ఈ వల్లన్ని సమగ్రస్థాయిలో అమలు పరిచే దిశలో ఇచ్చిన సెక్షన్-27లో మరిన్ని కీలక సవరణలు చేసిన ప్రభుత్వం యాక్ట్‌ను మరింత బలోపేతం చేసింది. ఉపాధ్యాయుల ఆరోగ్యవిషయంలో పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు అందజేసారు. ఇదే సందర్భంలో ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రతి పాఠశాలల్లోను విద్యార్థులకు మత్తుమందుల వలన కలిగే అనర్థాలు,ఇతర ప్రమాదాలపైన. ఫ్యాక్టో చట్టంపైన అవగాహన కల్పించాలన్నారు. ఆరు కేటగిరీల్లో ఈ విద్యావిధానం ఉంటున్నందున ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయులకు నూతన విద్యావిధానానికి అనుగుణంగా అవసరమైన బోధనా విధానాలపై మార్గదర్శనం అందుబాటులో ఉండాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా అధికారులు స్కూళ్ల మ్యాపింగ్ పూర్తి చేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా విద్యాసంవత్సరంతో మొదలై, 2023 జూలై,. 2024 జూలై ఇలా దశలవారిగా ఆరు కేటగిరీల స్కూళ్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రతి పాఠశాలకు విధిగా ప్రహరీ ఉండాలన్నారు. విద్యా విధానం విధి విధానాలపై ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ ఉండాలన్నారు.మహిళా ఉపాధ్యాయినీలకు వారికి ప్రభుత్వం కల్పించిన హక్కులను అనుసరించి సెలవులు అందుబాటులో ఉండే విధంగా సక్రమైన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.అంతే కాకుండా ఉపాధ్యాయులకు పిల్లల సంరక్షణకు నిర్దేశించిన సెలవులను పెంచి నందున తదనుగుణంగా కార్యచరణ ఉండాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థినీలకు కల్పించే దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి మహిళా పోలీసుకు విద్యావ్యవస్థలలో నిర్వర్తించాల్సిన విధులపై ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలల్లోను విద్యార్థులకు మత్తుమందుల వలన కలిగే అనర్థాలు,ఇతర ప్రమాదాలపైన. ఫ్యాక్టో చట్టంపైన అవగాహన కల్పిస్తామన్నారు. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నూతన విద్యావిధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు.



గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్‌కోసం సమాయత్తమవుతున్న పోలింగ్ సిబ్బంది

# నేడు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

అహ్మదాబాద్: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ గురువారం జరగనున్నది. గుజరాత్ అసెంబ్లీలో మొత్తం 182 స్థానాలుండగా, తొలి విడత 89 స్థానాలకు పోలింగ్ జరగనున్నది. తొలి విడత ఎన్నికల బరిలో మొత్తం 788మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. తొలి విడత ఎన్నికలు జరిగే 19 జిల్లాల్లో 2,39,76,670మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. తొలి విడత పోలింగ్ కోసం 25,430 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. పోలింగ్ ఉదయం 8గంటలకు మొదలై సాయంత్రం 5 గంటలకు ముగియనున్నది.తొలి విడత ఎన్నికలు జరిగే స్థానాల్లో ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లు మొత్తం 89 నియోజకవర్గాల నుంచి తమ అభ్యర్థులను బరిలోకి దించగా, ఆమ్ ఆద్మీ పార్టీ 88 స్థానాల్లో పోటీ పడుతోంది. తొలి విడత ఎన్నికల్లో మొత్తం 70మంది మహిళలు బరిలో నిలిచారు. బిజెపి నుంచి 9మంది, కాంగ్రెస్ నుంచి ఆరుగురు, ఆప్ నుంచి ఐదుగురు మహిళలు తొలివిడత పోటీ పడుతున్నారు. తొలి విడత ఎన్నికలబరిలో 339మంది స్వతంత్రులు నిలిచారు. చివరిది, రెండో విడత పోలింగ్ డిసెంబర్ 5న జరగనున్నది. డిసెంబర్ 8న ఓట్లు లెక్కించి, ఫలితాలు వెల్లడిస్తారు. గుజరాత్ ఎన్నికలు ఈసారి ఆసక్తికరంగా మారాయి. గతంలో బిజెపి, కాంగ్రెస్ మధ్యే ముఖాముఖి పోటీజరిగేది. ఈసారి కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ నుంచి ఆ రెండు పార్టీలు గట్టి పోటీనిఎదుర్కోనున్నట్లు చెబుతున్నారు.

# 1500కోట్లు రుణం

≫ వరకు తీసుకున్నట్లు స్పష్టమైంది.ఈ ఏడాది ఇప్పటి వరకు బహిరంగ మార్కెట్ నుంచి ఇంత మొత్తం రుణం తీసుకుంది.ఇదే సందర్భంలో ధాన్యం సేకరణకు వీలుగా జాతీయ సహకార అభివృద్ధి సంస్థ(ఎన్‌సీడీసీ) ఇతర ఆర్థిక సంస్థల నుంచి రూ.3200 కోట్లు రుణం తీసుకునేందుకు ఏపీ మార్క్‌ఫెడ్ ఉత్తర్వులు జారీ చేసింది.గత ఏడాది మొత్తం రూ.5వేల కోట్లుకు అనుమతినిచ్చింది.మార్క్‌ఫెడ్ రూ.1800కోట్లను తీసుకుంది.అందులో రూ.1,371,99 కోట్లును సివిల్ సప్లయిస్ సంస్థ చెల్లించింది.

# భారత్ ప్రేరణ

≫ ప్రయోజనాన్ని అందించడంలో మనం ఒక ఉత్ప్రేరకంగా రూపొందగలుగుతామా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్నారు. అయినా సాధించగలమని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు. మనకున్న పరిస్థితులే మన ఆలోచనా విధానాలను రూపొందిస్తాయి. చరిత్రను నిశితంగా పరిశీలిస్తే మానవజాతి లోటుపాట్ల మధ్య మనుగడ సాగిస్తూ వచ్చింది. పరిమితంగా ఉన్న వనరులకోసం పరస్పరం పోట్లాడుకుంటున్నాం. ఇందుకు కారణం మన అస్తిత్వం. వనరులను ఇతరులకు దక్కకుండా చూడటం, ఆలోచనలు, సిద్ధాంతాలు, గుర్తింపుల మధ్య ప్రతిఘటనలు, పోటీలు ప్రమాణాలుగా మారాయన్నారు. అయితే మనం ఇప్పటికీ శూన్యభావ మనస్తత్వంలో చిక్కుకుంటున్నాం. ప్రదేశాలు, వనరుల కోసం దేశాలు పోట్లాడుకుంటున్నాయి. నిత్యావసర వస్తువుల సరఫరాలను ఆయుధాలుగా వాడుకోవడం, టీకా మందుల కోసం కోట్లాది మంది ప్రజలు అల్లాడుతుంటే కొంత మంది టీకా మందులను అక్రమంగా నిలువ చేయడం వంటివే ఈ కోవకే చెందుతాయి. ఘర్షణ, అత్యాశ అనేవి మానవ స్వభావమని కొంత మంది అన్నప్పటికీ ఈ వాదనతో తాను ఏకీభవించనని మోడీ స్పష్టం చేశారు. అంతేగాక మనుషులు స్వతహాగా స్వార్థపరులు అయితే గనుక అందరిలో మౌలికంగా ఏకత్వాన్ని చూడాలని ఆధ్యాత్మిక సంప్రదాయాలు ఘోషిస్తున్నాయి. అటువంటి ఒక సంప్రదాయమే భారత్‌లో ప్రజాదరణ పొందింది. ప్రాణం ఉండి, ప్రాణం లేని వాటిని సైతం పంచతత్వాలతో ఏర్పడినవిగానే చూస్తున్నాయన్నారు. నేల, నీరు, నిప్పు, గాలి, ఆకాశం పంచతత్వాలు భౌతిక, సామాజిక, పర్యావరణహితానికి అవసరమని మోడీ హితవు పలికారు. జి20 అధ్యక్ష స్థానంలో ఉండే భారత్ ఏకత్వం తాలూకు సార్వత్రిక భావను ప్రోత్సహిస్తుందన్నారు. అందుకే ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే ఇతివృత్తంగా ఉంటుందన్నారు. ఇది ఒక నినాదం మాత్రమే కాదు. ఇది మానవ స్థితిగతులలో ఇటీవల వచ్చిన మార్పులను గురించి తెలుసుకోవడంలో మనం విఫలం కావడాన్ని లెక్కలోకి తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ప్రజలందరి కనీస అవరాలను తీర్చడానికి తగినంత ఉత్పాదన చేయడానికి తగిన వనరులు మన దగ్గర ఉన్నాయి. మనుగడ కోసం పోరాడాల్సి అవసరం లేదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, మహమ్మారులు వంటి సవాళ్లను కలిసి కట్టుగా ఉండి పరిష్కరించుకోగలమన్నారు. అదృష్టవశాత్తు ప్రస్తుతమున్న సాంకేతిక పరిజ్ఞానం మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారాలకు సాధనాలను ప్రసాదిస్తున్నవన్నారు. మనం జీవిస్తున్న సువిశాల వర్చువల్ ప్రపంచం డిజిటల్ టెక్నాలజీ ఎంతగా వ్యాప్తి చెందిందో చాటిచెబుతున్నదన్నారు.

అనేక భాషలు, మతాలు, ఆచారాలు, విశ్వాసాలను ఇముడ్చుకొన్న మనదేశం ప్రపంచ లఘురూపంగా ఉందన్నారు. ప్రాచీన సంప్రదాయాలకు నిలయమైన భారత్ ప్రజాస్వామ్య మూలస్తంభ స్వరూపానికి తోడ్పాటునిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యానికి మాతృకగా ఉన్న భారత్‌లో జాతీయ ఏకాభిప్రాయం డిమాండ్ ద్వారా రూపొందినది కాదు లక్షల కొద్దీ స్వేచ్ఛాయుత గళాలు ఆలపించే శ్రావ్యమైన సంగీత బాణి అంటూ వివరించారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. పౌర ప్రధాన పరిపాలన, నిరాదరణకు గురైన పౌరులపై శ్రద్ధ తీసుకోవడంతో పాటు ప్రతిభగల యువత సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్నది. దేశాభివృద్ధిని సంప్రదాయ పరిపాలనా పద్ధతుల్లో కాకుండా ప్రజలే నాయకత్వం వహించే ప్రజా ఉద్యమంగా రూపొందిస్తున్నది. అన్ని వర్గాలను కలుపుకుంటూ డిజిటల్ పబ్లిక్ గూడ్స్ తయారు చేసేందుకు సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నాం. ఇవి సామాజిక భద్రత, ఆర్థిక సమ్మిళితం, ఎలక్ట్రానిక్ పేమెంట్స్ వంటి విభిన్నమైన రంగాలలో విప్లవాత్మక ఫలితాలు సాధించాము. ఈ కారణాల వల్లే భారత్ ప్రపంచస్థాయి సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తున్నది. జి20 ప్రాథమ్యాలను రూపొందించేందుకు భాగస్వామ్య దేశాలను మాత్రమే కాకుండా ప్రపంచంలోని పేద దేశాలను కూడా సంప్రదిస్తామన్నారు. భూమిని రక్షిస్తూ, కుటుంబ సామరస్యాన్ని సాధింస్తూ, భవిష్యత్తుపై ఆశతో ఉండడమే మన ప్రాథమ్యాలుగా ఉంటాయంటూ మోడీ స్పష్టం చేశారు. భూమిని కాపాడుకునేందుకు ప్రకృతి విషయంలో ధర్మకర్తృత్వ భూమికను పోషిస్తూ భారత్ తన సంప్రదాయాలకు తగినట్లుగా దీర్ఘకాల మనుగడలో ఉండే పర్యావరణ జీవన సరళులను ప్రోత్సహిస్తుందన్నారు. మానవ పరివారంలో సఖ్యతను పెంపొందించడం, ఆహారం, ఎరువులు, ఔషధ ఉత్పత్తుల సరఫరాలో రాజకీయాలు చోటు చేసుకోకుండా కృషి చేస్తుందన్నారు. అందువల్ల భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు సంక్షోభాలకు దారి తీయవన్నారు. భవిష్యత్ తరాలకు ఆశను కల్పించడం, సామూహిక విధ్వంసక ఆయుధాల వల్ల కలిగే దుష్ప్రరిణామాలు తగ్గించడం, దేశాల మధ్య నిజాయితీగల సఖ్యతను ప్రోత్సహిస్తామన్నారు. భారత్ జి20 ఎజెండా సమ్మిళితంగా, ప్రతిష్టాత్మకంగా, ఆచరణాత్మకంగా, నిర్ణయాత్మకంగా ఉంటుందన్నారు. భారత్ జి20 అధ్యక్ష బాధ్యత కాలంలో స్వస్థత, సామరస్యానికి ప్రాధాన్యత కల్పించేలా మనమంతా ఏకమవ్వాలన్నారు.

# 'అల్పపీడన' ముప్పు

≫ తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని, ఆంధ్రా, యానాంలో దిగువ ట్రోపోస్పిరిక్ స్థాయిలలో తూర్పు, ఆగ్నేయ దిశలోగాలులు వీస్తున్నాయి. దక్షిణ కోస్తా ఆంధ్రాలో పొడివాతావరణం ఏర్పడే అవకాశం ఉందని, తేలిక పాటి నుంచి ఒకమోస్తరు వర్షాలు ఒకటి లేక రెండు చోట్ల కురిసే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. రెండు రోజుల తరువాత తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముందన్నారు.

## వారం - వర్జ్యం

**1-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ

అష్టమి ఉ.11-16; శతభిషం ఉ.10-35

వర్జ్యం సా.04-41 ల 06-12

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 829842
2nd Prize Rs.7000/- 42926
3rd Prize Rs.3500/-
06265 09158 13083 52610 53385
62346 67967 77695 92207 99974
4th Prize Rs.200/-
0217 3889 4122 6358 7050 7384 8448
8771 9375 9717
5th Prize Rs.100/-
0656 1754 1928 2081 4419 5088 6245
7151 8075 9240
6th Prize Rs.50/-
0021 2199 3094 4806 6369 7543 9282
0023 2205 3135 4827 6371 7628 9306
0135 2281 3151 4848 6378 7766 9418
0156 2359 3421 4916 6510 8099 9690
0460 2418 3457 5043 6534 8102 9896
0671 2546 3472 5044 6550 8177 9899
0799 2594 3745 5068 6554 8187 9952
0834 2612 3783 5348 6591 8201 9955
0930 2624 4022 5380 6669 8377 9976
1087 2679 4166 5672 6934 8501 9983
1241 2779 4345 5697 7122 8533
1593 2992 4409 5780 7246 8544
1669 2999 4538 5841 7335 8919
1673 3033 4645 5908 7453 9091
2054 3088 4675 6291 7527 9277

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 926671
2nd Prize Rs.7000/- 59091
3rd Prize Rs.3500/-
07391 09524 15516 16198 16904
34458 35361 37351 77783 89546
4th Prize Rs.200/-
0313 1191 1369 3999 5641 5960 6020
7189 7303 7578
5th Prize Rs.100/-
0420 0722 0817 5800 6006 6702 6973
8763 9052 9906
6th Prize Rs.50/-
0006 1566 4697 5762 7309 8290 9302
0047 1587 4748 5932 7323 8336 9444
0148 1811 4974 6158 7337 8432 9549
0278 1943 4978 6161 7397 8487 9577
0439 2306 5014 6202 7457 8534 9654
0527 2578 5110 6231 7594 8785 9658
0531 2934 5170 6365 7655 8790 9740
0562 3258 5189 6407 7663 8870 9832
0889 3422 5199 6408 8061 8877 9847
1042 3503 5412 6553 8080 8904 9911
1116 3685 5488 6581 8123 9093
1286 3963 5622 6658 8173 9119
1288 4278 5631 6773 8207 9139
1323 4390 5677 6833 8269 9145
1540 4669 5728 7251 8273 9214

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 981765
2nd Prize Rs.7000/- 01677
3rd Prize Rs.3500/-
07034 11779 26603 26879 31715
55787 67086 76953 80248 85316
4th Prize Rs.200/-
0536 2403 3064 3198 4911 5120 6653
6780 7261 7419
5th Prize Rs.100/-
0200 1049 1674 3032 4333 4625 5216
6519 8828 9525
6th Prize Rs.50/-
0202 1211 2656 4857 6763 8150 9163
0223 1265 2765 4944 7021 8218 9186
0250 1299 2908 4973 7141 8270 9211
0278 1399 3244 5023 7359 8361 9546
0285 1552 3252 5034 7436 8430 9554
0301 1591 3530 5073 7445 8578 9569
0331 1784 3580 5096 7464 8639 9686
0407 1821 3666 5853 7678 8730 9724
0491 1937 3733 5859 7714 8769 9739
0562 2059 3755 5983 7771 8854 9999
0650 2091 3799 5987 7833 8915
0658 2214 4197 6030 7839 9110
0780 2345 4270 6069 8109 9119
0861 2467 4347 6559 8117 9130
0936 2497 4368 6677 8126 9153

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 459838
2nd Prize Rs.7000/- 76238
3rd Prize Rs.3500/-
06270 06390 09953 15483 40781
44831 58635 61814 62676 77068
4th Prize Rs.200/-
1452 3227 3687 3719 4302 4922 5173
5668 6079 7675
5th Prize Rs.100/-
2930 3299 4410 4891 5201 7011 7098
7737 8156 9378
6th Prize Rs.50/-
0246 0998 2625 4305 5868 7641 8924
0359 1057 2635 4417 6000 7679 8951
0453 1284 2673 4795 6035 7686 9276
0464 1337 2782 4859 6084 7688 9642
0483 1339 2916 4881 6149 7750 9737
0489 1356 2922 4954 6215 7763 9747
0510 1390 3153 4978 6291 7886 9748
0627 1399 3257 5047 6354 7912 9764
0639 1616 3401 5112 6379 7958 9848
0676 1673 3437 5324 6654 7983 9997
0688 1747 3724 5455 6698 8187
0734 1848 3823 5461 6749 8275
0786 2139 3923 5524 6801 8581
0904 2238 4108 5670 6910 8659
0942 2277 4195 5721 7451 8866

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 574624
2nd Prize Rs.7000/- 13216
3rd Prize Rs.3500/-
00481 02462 06542 15875 28282
38093 46231 53012 65046 81992
4th Prize Rs.200/-
0966 1188 1763 3991 4370 5080 5160
5951 9894 9926
5th Prize Rs.100/-
0753 1305 2067 2785 5258 7034 8795
8914 8956 9880
6th Prize Rs.50/-
0249 2233 3411 5184 6511 7715 9162
0367 2418 3414 5279 6589 7744 9400
0480 2746 3699 5318 6598 7899 9409
1096 2777 3798 5389 6712 7906 9552
1146 2798 3813 5531 6750 7977 9569
1262 2887 3859 5576 6800 8117 9718
1277 2907 3946 5801 6901 8163 9735
1314 3003 4141 5833 7045 8231 9931
1390 3017 4143 5851 7241 8331 9976
1779 3067 4385 5931 7265 8338 9995
1782 3195 4830 6119 7390 8523
1869 3218 4975 6161 7436 8555
2078 3240 5058 6312 7479 8713
2084 3241 5132 6352 7544 9130
2136 3254 5139 6429 7571 9136

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 642589
2nd Prize Rs.7000/- 78606
3rd Prize Rs.3500/-
19055 19568 46413 47873 48407
52359 54769 64704 68986 87111
4th Prize Rs.200/-
0312 0908 2299 2749 4613 5400 7002
7540 8015 8288
5th Prize Rs.100/-
0756 1056 1147 1996 2781 3734 5050
5135 8963 9254
6th Prize Rs.50/-
0094 1188 2891 4154 6038 8258 9424
0253 1225 3428 4166 6416 8313 9440
0286 1493 3454 4169 6879 8363 9450
0381 1753 3501 4393 6967 8460 9504
0462 1782 3531 4442 7175 8537 9516
0496 1895 3625 4462 7272 8547 9574
0548 2015 3627 4511 7392 8795 9579
0602 2031 3745 4735 7405 8855 9665
0623 2083 3765 5094 7443 9022 9720
0703 2135 3768 5180 7577 9037 9991
0755 2192 3804 5210 7921 9041
0767 2284 3821 5237 7944 9081
0797 2291 3856 5676 8064 9099
0944 2377 3966 5722 8146 9259
1023 2681 4016 5832 8243 9300

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 236949
2nd Prize Rs.7000/- 24631
3rd Prize Rs.3500/-
02378 07092 22998 30312 36227
46413 53655 63196 74735 87059
4th Prize Rs.200/-
1573 3471 4038 4975 5176 5764 5907
7112 7218 8966
5th Prize Rs.100/-
0521 0600 1526 2456 2977 3771 6269
6540 7575 9664
6th Prize Rs.50/-
0057 0723 2990 4940 6067 7468 8837
0069 0868 3245 4942 6155 7511 8938
0104 1056 3409 4972 6247 7871 8944
0118 1140 3488 5008 6337 8133 8993
0205 1450 3657 5084 6375 8184 9063
0253 1709 3659 5139 6393 8197 9137
0315 1786 3728 5342 6498 8286 9251
0321 1836 3860 5362 6760 8331 9288
0348 2173 4034 5377 6863 8401 9295
0503 2372 4078 5425 6910 8589 9316
0549 2517 4103 5500 7007 8615
0564 2708 4214 5527 7024 8672
0597 2713 4294 5578 7119 8695
0618 2759 4566 5579 7142 8704
0720 2985 4775 5789 7323 8800

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 692443
2nd Prize Rs.7000/- 70462
3rd Prize Rs.3500/-
04100 15390 23155 31713 40771
43886 60542 64812 94000 98890
4th Prize Rs.200/-
0163 2437 2750 3210 4044 5344 5363
7956 8018 8340
5th Prize Rs.100/-
3201 3231 3668 5076 5097 5200 5907
7072 7357 9610
6th Prize Rs.50/-
0081 1217 3659 5634 6756 7955 9386
0137 1259 3787 5686 6926 7970 9419
0171 1276 3794 5713 6977 8009 9543
0341 1307 3915 5803 7063 8167 9559
0430 2165 3963 5840 7126 8501 9597
0494 2171 3981 5905 7285 8528 9642
0608 2354 4076 5937 7487 8576 9690
0618 2416 4194 5940 7521 8715 9719
0651 2674 4218 5944 7658 8781 9766
0747 2814 4315 6007 7673 8799 9776
0798 3207 4457 6060 7709 9105
0822 3565 4969 6089 7831 9129
1125 3571 5088 6292 7917 9164
1161 3606 5266 6309 7941 9229
1175 3635 5375 6539 7942 9296

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:30/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 125245
2nd Prize Rs.7000/- 47741
3rd Prize Rs.3500/-
28683 44296 49647 58152 59017
62664 68435 79363 83604 84342
4th Prize Rs.200/-
0608 0642 3025 4307 6606 6912 7726
9362 9525 9632
5th Prize Rs.100/-
0712 2003 3381 3389 5266 7330 7943
9039 9406 9432
6th Prize Rs.50/-
0038 1892 3227 4407 5767 7352 8395
0235 2309 3447 4448 5865 7384 8444
0489 2320 3453 4458 5970 7574 8621
0682 2345 3461 4543 6006 7637 8718
0740 2366 3502 4671 6016 7779 9268
0884 2385 3652 4777 6160 7899 9461
1328 2537 3722 4881 6226 7932 9480
1405 2712 3741 4948 6365 7987 9574
1464 2834 3836 5037 6374 8015 9724
1468 2859 3870 5238 6493 8060 9838
1522 2944 3905 5322 6579 8185
1554 2980 4101 5384 6643 8293
1576 3098 4283 5495 6741 8361
1726 3108 4320 5679 6950 8367
1809 3211 4402 5716 7044 8390

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 954801
2nd Prize Rs.7000/- 34579
3rd Prize Rs.3500/-
13773 29672 33218 34558 34709
41289 74308 87810 90342 96050
4th Prize Rs.200/-
2076 3260 3495 3900 4300 4366 5690
6179 7527 9743
5th Prize Rs.100/-
0920 1927 2539 2878 5962 6291 7023
7495 7893 8508
6th Prize Rs.50/-
0075 1850 3066 5061 6100 7541 9227
0081 1877 3187 5153 6265 7577 9297
0157 2013 3405 5165 6501 7704 9371
0326 2014 3506 5238 6612 8104 9624
0445 2171 3517 5406 6636 8135 9715
0664 2227 3694 5444 6799 8145 9751
0680 2354 3711 5507 6856 8155 9818
0828 2389 3989 5629 6942 8192 9896
0860 2424 4112 5661 7078 8197 9957
0947 2525 4294 5748 7227 8584 9985
1266 2529 4356 5765 7278 8784
1312 2638 4439 5897 7280 8814
1600 2666 4485 6051 7387 8980
1664 2898 4730 6094 7452 9134
1673 3061 4949 6095 7483 9152

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:30/11/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 436717
2nd Prize Rs.7000/- 71756
3rd Prize Rs.3500/-
14641 25505 36199 47203 47812
58318 69306 71538 82510 93646
4th Prize Rs.200/-
1135 3886 4043 4623 4633 5784 8124
9139 9618 9963
5th Prize Rs.100/-
0074 1065 1198 1545 3350 5414 7306
8290 8406 8901
6th Prize Rs.50/-
0131 2404 3790 5910 7137 8351 9483
0391 2420 3915 5912 7149 8417 9549
0728 2671 3961 5999 7165 8640 9573
0807 2970 4095 6330 7268 8865 9611
0860 2982 4103 6340 7719 8897 9791
0892 3003 4113 6364 7744 8955 9799
0931 3206 4138 6736 7755 8963 9824
1084 3209 4834 6761 7813 9009 9901
1244 3299 4835 6788 7910 9132 9982
1470 3330 4957 6847 8062 9172 9990
1774 3390 5178 6881 8119 9236
1903 3440 5293 6945 8158 9250
2340 3547 5538 6975 8213 9253
2349 3549 5555 7018 8225 9334
2392 3559 5772 7022 8236 9343

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 768462
2nd Prize Rs.7000/- 24315
3rd Prize Rs.3500/-
13626 24564 35254 35713 46119
57382 68166 79340 81237 92193
4th Prize Rs.200/-
0646 0935 1797 2609 4458 4805 6016
8143 8700 9339
5th Prize Rs.100/-
0040 1021 1185 2750 3079 3807 4180
6136 6280 8035
6th Prize Rs.50/-
0051 2523 4008 4948 6273 7557 8660
0226 2706 4046 5018 6282 7633 8973
0251 2811 4092 5210 6338 7739 9019
0409 2936 4206 5235 6432 7821 9099
0438 2964 4271 5262 6581 7842 9274
0458 3125 4346 5289 6619 7883 9321
0658 3129 4477 5423 6621 7898 9873
0817 3154 4500 5441 6701 7935 9887
0966 3180 4551 5625 6894 8086 9965
1404 3436 4649 5798 6895 8087 9982
1584 3561 4651 5824 6901 8098
1886 3607 4773 5834 6985 8136
2038 3657 4841 5917 7203 8415
2356 3748 4862 6011 7291 8463
2409 3800 4896 6093 7314 8477

# వైఎస్సార్సీ పాలనకు అంతం

≫ నరేంద్ర మోడీ కూడ చెప్పారంటే తెలుగుదేశం పార్టీ ముందు చూపుతో ఎటువంటి కార్యక్రమాలు చేపడుతుందనేది గ్రహించండి..అంటూ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సంచలన వ్యాఖ్యలు చేస్తూ వైఎస్సార్సీ పాలనను తీవ్ర దుయ్యబట్టారు. బుధవారం ఏలూరు జిల్లాలోని దెందులూరు నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా టిడిపి నూతనంగా చేపట్టబోతున్న 'ఇదేమి కర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గంలోని విజయరాయి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ తన జీవితంలో ఎప్పుడూ చూడని స్పందన దెందులూరు నియోజకవర్గంలో ప్రజల నుండి చూస్తుండటం ఆనందంగా వుందన్నారు. తన పర్యటనకు వైఎస్సార్సీ అడ్డంకులు సృష్టిస్తుంటే తెలుగు తమ్ముళ్ళు జవాన్లను తలపిస్తూ నా పోరాటానికి అండగా వుండి ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకాలు రాజ్యమేలుతున్నాయన్నారు. జగన్ సిఎంగా గెలిస్తే అమరావతి వుండదని, పోలవరం ప్రాజెక్టును ముంచేస్తాడని తాను ముందుగానే చెప్పిన విషయం ప్రజలు గుర్తెరగాలన్నారు. వైఎస్.వివేకానంద రెడ్డి హత్యని గుండెపోటుగా చిత్రీకరించారని, కోడికత్తి డ్రామా కూడా జగన్ కావాలని ఆడిన నాటకమేనని విమర్శించారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో వివేకా కుమార్తె సునితను మోసం చేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, అయినప్పటికీ ఎన్నో ధైర్య సాహసాలతో సునిత సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో వైఎస్.వివేకానంద రెడ్డి కేసును తెలంగాణ రాష్ట్రానికి మార్చాలని కోరడంతో సుప్రిం అందుకు అనుగుణంగా తీర్పునిచ్చిందన్నారు. దీనిని బట్టి వైఎస్సార్సీ ప్రభుత్వంపై ఎంతటి అపనమ్మకం వుందో ప్రజలే గ్రహించాలని అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో ముగ్గురు నిజాలు చెప్పి సిబిఐ రక్షణలో వున్నారని మరొక సిఐని మభ్యపెట్టి కేసును సిబిఐ మీదకు మరలించారని విమర్శించారు. పోలీసుల మెడ మీద కత్తి పెట్టి ప్రభుత్వం పనిచేయిస్తుందన్నారు. అలాగే పోలీసులు సైతం అవమానాన్ని దిగమింగి విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఒక వేళ ఎవరైనా ప్రభుత్వానికి సహకరించకపోతే విఆర్‌లోకి పంపుతారేమోనన్న భయంతో మనసు చంపుకుని పోలీసులు పని చేస్తున్నారన్నారు. 2029వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌ని పేదరికంలేని రాష్ట్రంగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానన్నారు. తమ టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టుపై అందరినీ మెప్పించి, కేంద్రాన్ని ఒప్పించి 72 శాతం పనులు పూర్తి చేసి డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం నిర్మాణంతో పాటు 42 గేట్లను ఏర్పాటు చేశామన్నారు. అదే సమయంలో పోలవరం కుడికాల్వ పనులకు అడ్డంకిగా మారిన భూసేకరణ విషయంలో అప్పటి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతులను ఒప్పించి కోర్టులో కేసులను విత్‌డ్రా చేయించి రైతుల నుండి భూమి సేకరించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో భూములకు సొమ్ములు చెల్లించి కుడికాల్వ పనులు పూర్తి చేశామన్నారు. అయితే వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండర్స్ పేరుతో సొమ్ముల కోసం పనులు నిలుపుదల చేసి కాంట్రాక్టర్లను మార్చి ఇంజనీర్లను మార్చి గోదావరి వరద ముంపునకు గురయ్యేలా చేసి డయాఫ్రం వాల్ దెబ్బతినేలా చేసిందన్నారు. ఇప్పుడు క్రొత్తగా ఒక మంత్రి వచ్చారని ఆయనకు డయాఫ్రం వాల్ అనేది ఎక్కడుంటుందో తెలీదని, ఆకాశంలో వుంటుందని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు గిరిజనులకు పునరావాసంగాని, ఆర్‌అండ్‌ఆర్ గాని ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

# 'సంక్షేమం'

≫ నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను గ్రామ స్థాయి వరకు తీసుకువెళ్లి చివరి వ్యక్తి వరకు వెళ్లేలా అధికారులను నడిపిస్తానన్నారు. 1990 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో విశ్వవిద్యాలయం టాపర్‌గా నిలిచి, ఆరు బంగారు పతకాలు సాధించారన్నారు. కోవిడ్ సమయంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రజలకు సేవలు అందించడంలో ప్రభుత్వ అధికారులను సమర్థవంతంగా నడిపించడం నా పరిపాలనా జీవితంలో సంతృప్తిని ఇచ్చిందన్నారు. మరి ముఖ్యంగా టిటిడి ఈవోగా పనిచేసిన తరుణంలో పలు మార్పులు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పెద్ద మొత్తంలో భక్తులు దైవ దర్శనానికి వచ్చేందుకు పూర్తి సహకారాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, కరికల వలవన్, బీ రాజశేఖర్, ఎస్ఎస్ రావత్, జీ సాయి ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు ఎంటీ కృష్ణబాబు, సీఈవో ముఖేష్ కుమార్ మీనా, ముత్యాల రాజు, ఎం రవిచంద్ర పలువురు కార్యదర్శులు, ఉన్నతాధికారులు సీఎస్ జవహర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

# ఆస్తులు జప్తు

≫ 101 వాహనాలు, తెలంగాణలో 33 వాహనాలు, కర్ణాటకలో 15 వాహనాలు, తమిళనాడులో ఒకటి, చత్తీస్‌గడ్‌లో ఒక బస్సు నిర్వహిస్తున్నారు. ఆ వాహనాల లైసెన్సులకు కూడా ఫోర్జరీ పత్రాలు సమర్పించారు. అంతేకాక వాహనాల బీమాలోనూ వీరు ఫోర్జరీకి పాల్పడ్డారు. వీటిని కొద్ది రోజులపాటు తిప్పి ఆ తర్వాత పోలీసుల నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో ఎన్‌ఓసి వాటిని ఇతర రాష్ట్రాల వారికి విక్రయించేశారు. కానీ వీటిని కొనుగోలు చేసిన వారు తాము మోసపోయామని గుర్తించి ఫిర్యాదు చేశారు. సమగ్ర సమాచారం కోసం పోలీసులు నేషనల్ ఇన్సురెన్స్ కార్పోరేషన్ (ఎన్ఐసి) రికార్డులను పరిశీలించారు. జేసి కుటుంబం సమర్పించిన బిమా పత్రాలు నకిలీవని తేలింది. దీంతో అనంతపురం డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు 2020 జూన్‌లో జెసి ప్రభాకర్‌రెడ్డి, అస్మిత్‌రెడ్డిలతోపాటు 23 మందిపై వివిధ సెక్షన్ల కింద 35 కేసులు నమోదు చేశారు. ప్రభాకర్‌రెడ్డి, అస్మిత్‌రెడ్డిలను అరెస్టు చేశారు. అనంతరం బెయిల్‌పై విడుదలయ్యారు.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వాహన యోగం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధగమిస్తారు. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. ధార్మిక చింతన అలవడుతుంది.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** దేశాంతర ప్రయాణ సూచన. వ్యాపారులకు అనుకోని నష్ట సూచన.

**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**వృశ్చికం:** స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. ఆర్థిక ఇబ్బందులుంటాయి. ఓర్పు అవసరం.

**ధనుస్సు:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**మీనం:** విద్యార్థులకు శుభ యోగం. ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65కోట్లు

మరణాలు-66.39 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 277

మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 4

మృతులు -0

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గాడితప్పిన పాలన



## రెగ్యూలర్ ఇఓ నియామకమే దిక్కు

**శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెగ్యూలర్ ఇఓను నియమించకుంటే పరిపాలన ఇంకా గాడి తప్పుతుందనే అభిప్రాయం వ్యక్తమౌతుంది. సుమారు ఏడాదిగా ఇక్కడి ఆలయానికి తిరుపతి ఆర్‌జెసి నిఫుల్ అడిషనల్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన 13 జిల్లాల్లో దేవాదాయ శాఖకు సంబంధించిన పరిశీలించాల్సి ఉంది. దాంతో ఆయన శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలన మీద పూర్తిస్థాయి దృష్టి సారించలేక పోతున్నారు. ఇక్కడ గతంలో పని చేసిన ఇఓను వారి పేరెంట్ డిపార్టుమెంట్ రెవెన్యూ శాఖకు బదిలి చేసారు. దాంతో ఇక్కడ ఆలయానికి ఫుల్ అడిషనల్ చార్జి ఇఓగా తిరుపతి ఆర్‌జెసిని నియమించారు.

**ఆలయంలో గాడితప్పుతున్న పాలన:**
శ్రీకాళహస్తీశ్వరాలయ పాలన గత ఆర్నెల్లుగా గాడి తప్పుతుంది. ఇక్కడ రెగ్యూలర్ ఇఓ లేకపోవటంతో సిబ్బంది మొక్కుబడిగా పని చేస్తున్నారు. ఇక ఇక్కడ గతంలో ఎన్నడూ లేని విధంగా పరిపాలన గాడి తప్పుతుంది, దళారుల ఇష్టారాజ్యంగా మారింది. ఇక నెలలో రెండు సార్లు అంతర్గత బదిలీలతో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతుంది. ఇక్కడ దళారులు రోజూ కనీసం రూ.4-5వేలు అక్రమ సంపాదనకు పాల్పడుతూ సంస్కరణలు అమలు జరగటం లేదు. ఒకప్పుడు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పరిపాలిస్తే నేడు ఆలయాన్ని దళారుల పాలన రెగ్యూలర్ ఉద్యోగులకు సవాలుగా మారింది. ఇక్కడి ఆలయంలో 'దళారులను నియంత్రించే శక్తి శివయ్య రెగ్యూలర్ ఉద్యోగులకు, అధికారులకు ఇవ్వలేదు.' ఎవరైనా దళారులను ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారు.

ఇక్కడ సమస్య దళారులు. వారికి అండ రాజకీయ నాయకులు. సమస్య వస్తున్నది దళారులతో. అయితే ఏదైనా జరిగితే రెగ్యూలర్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు బలి అవుతున్నారు. ఇందుకు ఉదాహరణ శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నారదపుష్కరిణిలో ఓ రాజకీయ పార్టీ జెండాలు కట్టారు. బ్యానర్లు ఏర్పాటు చేసారు. ఇక్కడ కార్యక్రమాలు ఏర్పాటుచేసుకున్నట్లు రాజకీయ పార్టీ ప్రకటించింది. కానీ ఎవ్వరూ స్పందించలేదు. తీరా ఈ అంశం వివాదాస్పందం కావటంతో ఓ సెక్యూరిటిని అక్కడ నుంచి పంపించి చేతులు దులుపుకున్నారు. రెగ్యూలర్ ఇఓ లేక పోవటంతో ఖచ్చితమైన నిర్ణయాలు తతీసుకోలేక పోతున్నారు. ఇక సిబ్బంది కూడా తెంపుగా పని చేయాలేక పోతున్నారు.

**పాలకులు చొరవ చూపాలి:**
సుమారు పది నెలల నుంచి ఇక్కడ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ లేదు. పాలకులు ఎందుకో స్పందించటం లేదు. తిరుపతి ఆర్‌జెసినే రెగ్యూలర్‌గా నియమిస్తే ఆయన కఠిన చర్యలు తీసుకుంటారు. గతంలో ఇక్కడ పని చేసిన ఇఓనే కొనసాగించాలని పాలకులు భావించారు. కానీ ఎందుకో ఆ ప్రయత్నం ఫలించలేదు.

దాంతో ఆయన ఇటీవల బ్యాంకులోని బంగారు నగలను అప్పగించారు. ఇక్కడ ఆర్‌జెసిని రెగ్యూలర్‌గా ఇఓగా నియమిస్తే ఆయన ఇక్కడే తిష్ట వేస్తారు. పరిపాలన సరి చేస్తారు. కానీ ఆర్‌జెసిని ఫుల్ అడిషనల్ చార్జిగా నియమించటంతో ఆయన ద్వితీయ పాత్రాభినయం చేస్తున్నారు. రద్దీ రోజుల్లో ఇఓ క్యాంపులకు వెళ్లటంతో ఇక్కడ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. దళారుల ఇష్టారాజ్యంగా మారుతుంది.



# శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు తిరుపతిలోనే

## మాధవంలో ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవాణి ట్రస్ట్‌కు విరాళాలిచ్చి, విఐపి బ్రేక్ దర్శనాలు కోరుకునే భక్తులకు ఆఫ్‌లైన్‌లో టిక్కెట్ల జారీని ఇకపై(నేటి నుంచి)తిరుపతిలోనే అందుబాటులోకి తీసుకువచ్చారు. తిరుపతి శ్రీనివాసంలోని మాధవం విశ్రాంతి గృహంలో ఈ శ్రీవాణి టిక్కెట్లు ప్రత్యేక కౌంటర్లు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహిస్తుంది. ఈ కౌంటర్లను బుధవారం ఉదయం తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం లాంఛనంగా ప్రారంభించారు. ఇది వరకు తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఈ కౌంటర్లుఉండేవి. అయితే ఆఫ్ లైన్‌లో టిక్కెట్లు కొనుగోలుచేసే భక్తులు తిరుమలకు చేరుకుని అవసరమైన ఆధారాలతో దరఖాస్తుచేసుకుని, గదులు లభించకుంటే ఇబ్బందులు పడుతున్నారు. దీంతో టిటిడి పాలకమండలి, అధికారులు ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ల కౌంటర్లను తిరుపతిలోని మాధవంకు తరలించారు. ఇక్కడ కౌంటర్ల ద్వారా ఉదయం 8గంటల నుంచి రాత్రి 10గంటల వరకు టిక్కెట్లుజారీచేస్తారు. తిరుమలలో సామాన్య భక్తులకు వసతి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంగా కూడా డిసెంబర్ 1వతేదీ (నేటి)నుంచి ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ టిక్కెట్లును భక్తులకు తిరుపతి మాధవం విశ్రాంతి నిలయం (శ్రీనివాసం ఆవరణలో ఉన్న)లోనే జారీచేసేలా కౌంటర్లుప్రారంభించారు. గదులు కూడా ఇందులోనే భక్తులకు కేటాయిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ నాగేశ్వరరావు, యుబిఐ రీజనల్ అధికారి శ్రీరాంప్రసాద్, చీఫ్‌మేనేజర్లు బ్రహ్మయ్య, నగేష్ కుమార్, విజిఓ మనోహర్, డిప్యూటీ ఇఓ పార్వతి, ఇఇ కృష్ణారెడ్డి, ఎఇఓ ధనంజయులు పాల్గొన్నారు. కాగా తొలిటిక్కెట్లను గుంటూరుకు చెందిన ఎన్. లక్ష్మీహరీష్, జి.రూపసింధుకు జెఇఓ వీరబ్రహ్మం అందజేశారు. తిరుపతిలో ఆర్టీసి బస్టాండు, రైల్వే స్టేషన్‌కు చేరుకున్న భక్తులు మాధవంకు వచ్చి ఆఫ్ లైన్‌లో (10వేలరూపాయలు విరాళం, 500 రూపాయలు టిక్కెట్)శ్రీవాణి బ్రేక్‌దర్శనంటిక్కెట్లు అందుకోవచ్చు. ఈ ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాల ద్వారా 1500 ఆలయాలు నిర్మించేందుకు టిటిడి అనుమతించింది.

# 2024 ఎన్నికల్లో మిషన్ 294

## తెలుగురాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో యుగతులసీ పోటీ

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** మునుగోడు ఎన్నికల్లో పోటీచేసిన యుగతులసీ పార్టీ 2024 ఎన్నికల్లో మిషన్ 294 నినాదంతో తెలుగురాష్ట్రాల్లోన్ని అన్ని స్థానాల్లో పోటీచేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు కె.శివకుమార్ తెలిపారు. రాజకీయ పార్టీగా సంచలనం సృష్టించబోతున్నామని, అన్ని స్థానాల్లో తమపార్టీ అభ్యర్థులను పోటీకి నిలబెడుతుందని అన్నారు. రాజకీయమంటే ప్రజలకు మంచి చేసేవిధంగా ఉండాలని, తెలుగుప్రజలేగాక దేశంలోని హిందువులు గోమాతను జాతీయప్రాణిగా గుర్తించాలని కోరుతున్నారని అన్నారు.



# రూ.7లక్షల విలువైన సైకిళ్లు విరాళం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బందికి అవసరమైన 50 సైకిళ్లను తమిళనాడు చెన్నై దాత విరాళంగా ఇచ్చారు. బుధవారం ఉదయం 7లక్షల రూపాయలు విలువైన ఈ సైకిళ్లను తిరుమల ఆలయం ఎదుట చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రశాంత్ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి అందజేశారు. పూజలు చేసిన అనంతరం సైకిల్ పనితీరును ఛైర్మన్ సుబ్బారెడ్డి తొక్కి చూశారు. సైకిల్ తొక్కడం వ్యాయామంతో సమానమని, ఇదో ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు సౌరభ్, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, విజిఓ బాలిరెడ్డి, టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ప్రభాకర్‌బాబు, భారతి, అభిషేక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ పురస్కారమే నాకు ఆశీస్సులు



## ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు

**విజయనగరం, ప్రభాత వార్త :** గురజాడ పురస్కారాన్ని ఆశీర్వచనంగా భావిస్తున్నానని ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని గురజాడ సంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో చాగంటి కోటేశ్వరరావుకు బుధవారం గురజాడ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ గురజాడ గ్రాంధికానికి దూరంగా జరిగి వ్యవహారిక భాషలో రచనలు చేయడం ఆరోజుల్లో అతిపెద్ద విప్లవమని కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. గురజాడ అప్పారావును వాల్మీకితో పోల్చుతూ మహర్షి ఎలాగైతే ఆవేదన చెంది రక్తం నిండిన నయనాలతో రచనలు చేసారో, గురజాడ కూడా అలనాటి సమాజంలోని దురాచారాల పట్ల గుండె రగిలిపోయే రచనలు చేసారని చాగంటి కొనియాడారు. గురజాడ పురస్కారం చాగంటికా అన్న వివాదాన్ని సున్నితంగా ఖండిస్తూ తాను గురజాడ పురస్కారాన్ని చేతులతో స్వీకరించి తలపై గురజాడ ఆశీస్సుగా భావించినట్లు పేర్కొన్నారు. గురజాడ పురస్కారం తనకు అందజేయడంలో సమాఖ్య వారికి ఇబ్బందిగా ఉన్నట్లయితే రద్దు చేసుకోవచ్చునని తాను సూచించినట్లు చాగంటి వివరించారు. ఎవరికీ పురస్కారం ఇచ్చినా తాను కార్యక్రమానికి హాజరై గురజాడ పట్ల తన గౌరవాన్ని చాటుకుంటానని ఆయన చెప్పారు. గురజాడ రచనలు గురించి కోటేశ్వరరావు ప్రస్తావిస్తూ ఏదో రాత్రిళ్లు నిద్రపట్టని సమయంలో వచ్చిన ఆలోచనల నుంచి మహాకవి రచనలు పుట్టలేదని... సమాజాన్ని ఏకాగ్రతతో పరిశీలించి సమస్యలపై పూర్తి అవగాహన ఏర్పరుచుకుని రచనలు చేసినందునే అవి శాశ్వతత్వాన్ని పొందాయని ఆయన అభివర్ణించారు. గురజాడ అత్యంత గంభీరంగా తన రచనలు ద్వారా దేశ భక్తిని ప్రకటన చేసారని చాగంటి ప్రస్తుతించారు.

అలాగే ప్రకృతిని నిశితంగా పరిశీలించి రచనలుగావించారన్నారు. గురజాడ స్పృశించని అంశం లేదని... ఆయన కవిత్వాన్ని ఆశ్వాదించని మనిషి ఉండరన్నారు. నిజానికి సాహిత్యంలో గురజాడకు నోబెల్ బహుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. గురజాడ స్ఫూర్తిని ప్రకాశం పంతులు, ఘంటసాల వంటి వారు ప్రదర్శిస్తూ సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి సాయపడవోయ్ అన్న తీరున వ్యవహరించారన్నారు. గురజాడ మొత్తం భారత జాతికి ముత్తాత వంటివారన్నారు. గురజాడ రాసిన దేశభక్తి గేయాలను పిల్లలకు నేర్పిస్తే గొప్ప దేశభక్తులుగా తయారవుతారన్నారు. తాను ఆయన దేశభక్తి గేయాలపై మాట్లాడి ఆయన పాదాలకు సమర్పించుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మీ, గురజాడ సమాఖ్య సభ్యులు, పలువురు రచయితలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆనందనిలయం బంగారుతాపడం

## ఫిబ్రవరి 23నుంచి బాలాలయం నిర్మాణం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు ఫిబ్రవరి 23నుంచి బాలాలయం నిర్మాణం ప్రారంభించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం 1957-58 సంవత్సరంలో ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేసేందుకు టిటిడి అనుసరించిన విధానాన్నే అనుసరించాలని తీర్మానించారు. యధావిధిగా భక్తులను అనుమతించి వెంకన్న దర్శనం కొనసాగేలా చూస్తారు. ఆనందనిలయం బంగారుతాపడానికి భక్తులు సమర్పించిన బంగారాన్ని వినియోగించాలని నిర్ణయించారు. బుధవారం సాయంత్రం 3గంటలకు తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలకమైన అంశాలు చర్చించి, తగిన నిర్ణయం తీసుకుని ఆమోదించారు. సాయంత్రం మీడియాప్రతినిధులకు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి బోర్డు తీర్మానాలను వెల్లడించారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయాన్ని బంగారుతాపడం ఆగమం ప్రకారం చేపట్టేందుకు నిర్ణయించారు. 2023ఫిబ్రవరిలో ఈ పనులు చేపట్టేందుకు బాలాలయం నిర్మించి ఆ తరువాత ఆరునెలల్లో బంగారుతాపడం పనులు పూర్తిచేయనున్నారు. ఆధ్యాత్మికనగరం తిరుపతి అలిపిరి వద్ద స్పిరిచ్యువల్‌సిటీ నిర్మాణపనులకు డిజైన్లు ఖరారుచేశారు. త్వరలో మొదటిదశ టెండర్లు పిలవనున్నట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.

# నేడే వైయస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ

## డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

**విశాఖపట్నం(అల్లిపురం), నవంబర్ 30, ప్రభాతవార్త:** వైయస్ఆర్ పెన్షన్ కానుక కింద 62.31 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం చేసినట్లు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ నెల పెన్షన్ మొత్తాలను డిసెంబర్ 1వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే వారి చేతికి అందించాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గురువారం తెల్లవారుజుము నుంచే వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ మేరకు పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ. 1584. 87 కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదలచేసిందని తెలిపారు. నవంబరు 2022 నుంచి 17,173 అమరావతి భూమిలేని పేదల పింఛన్లు వైయస్ఆర్ పింఛను కానుకతో ఏకీకృతం చేయబడ్డాయి అన్నారు. ఈ పింఛనలను గ్రామ వార్డు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయబడుతుందన్నారు.

# ఇడబ్ల్యుఎస్‌పై తీర్పును పునఃసమీక్షించాలి

## బిసిల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు

**విజయవాడ.నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీం కోర్టు ధర్మాసనం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లుపై చెప్పిన తీర్పును పున:సమీక్షించాలని ఎపి బీసీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. ఈ విషయంలో బిజెపి నాయకులు వ్యవహార సరళి బాగోలేదన్నారు. వారు తీర్పును స్వాగతించడం సరికాదన్నారు. హిందుత్వం గురించి మాట్లాడే బిజెపికి బిసిల సంక్షేమం విషయంలో ఏనాడు చిత్తశుద్ధి లేదన్నారు. దీర్ఘకాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్‌కు బిసిపట్ల చిత్తశుద్ధి లేదన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో డిసెంబరు1వ తేదిన విజయవాడ అలంకార్ కాంప్లెక్స్‌లోని సమావేశ ప్రాంగణంలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. అన్ని రాజకీయపార్టీలు, సామాజిక సంఘాలకు చెందిన బిసి నేతలు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మేథావులు, విశ్రాంత న్యాయమూర్తులు. విశ్రాంత ఐఎఎస్‌లు పాల్గొంటారని తెలిపారు.

# అల్లూరి జిల్లాలో ప్రభుత్వ ఇళ్ల నిర్మాణ పనులు

## జిల్లా పిడి బి.హెచ్.శ్రీనివాస్



మర్రిపాలెంలో లబ్దిదారుని వివరాలను అడుగుతున్న జిల్లా పిడి బి.హెచ్.శ్రీనివాస్

**రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో రూ.288 కోట్లు వ్యయంతో 15,969 వై.యస్.ఆర్., పియంఏవై గ్రామీణ్ పధకంలో 2021..22సం.లో భాగంగా ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని గృహ నిర్మాణశాఖ జిల్లా పిడి. బి.హెచ్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ మర్రిపాలెం గ్రామంలో పి.యం.ఏవై., వైయస్.ఆర్ గ్రామీణ్ పధకంలో మడకం బాబ్జీదొరఅనే గిరిజనుడు ద్వారా నిర్మించుకుంటున్న ఇంటిని పిడి శ్రీనివాస్, డిఇ యం.వి. నరసింహరావు, ఏఇ చలపతి పరిశీలించారు. ఇంటి నిర్మాణంపై పిడి శ్రీనివాస్ లబ్దిదారుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 58 వేల గిరిజన కుటుంబాల వారు ఇంకా ఇళ్లు కావాలని అర్జీలను చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 15,969 గృహాల్లో 2,500 కుటుంబాల వారు 49 జగనన్న లేఅవుట్‌ల్లో ఇళ్లను నిర్మించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే 1,000 ఇళ్లననిర్మాణాలకు రూ.15 కోట్లు బిల్లులను సంబందిత లబ్ధిదారుల ఖాతాలో జమచేసినట్లు వెల్లడించారు. గత 2016 సం. నుండి 2020 సం.వరకూ ప్రభుత్వ పధకంలో ఇళ్ళను నిర్మించుకున్న 4,508 మంది లబ్ధిదారులకు రూ.9 కోట్లు బిల్లులు రావాల్సి ఉందన్నారు. ఈవిషయాన్ని పాడేరు, రంపచోడవరం ఎమ్మెల్యేలు బాగ్యలక్ష్మి, ధనలక్ష్మిలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారన్నారు. వై.యస్.ఆర్, పియంఏవై గ్రామీణ్ పధకంలో 2021.22సం.లో భాగంగా ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇదే కాకుండా మహిళా సంఘాల ద్వారా పావలావడ్డీకి రూ.35 వేలు, ఉపాధిహామీ 90 రోజులు పనిదినాలు ద్వారా పెరిగిన ధరలు ప్రకారం రూ.5వేలు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఇళ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా వాగులు నుండి తెచ్చుకోవడానికి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అనుమతులు ఇచ్చారన్నారు. చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల్లో ఇళ్ళనిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మర్రిపాలెం గ్రామానికి చెందిన చోడి ఆదినారాయణ తను 2017..18సం.లో ప్రభుత్వ పధకంలో ఇంటిని నిర్మించుకోగా, రూ.65 వేలు మాత్రమే బిల్లులను ఇచ్చారని, ఇంకా రూ.1లక్షా 25 వేలు ప్రభుత్వం నుండి రాలేదని పిడి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. యం.వి.నరసింహారావు, ఏఇ ఏవివి చలపతి, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.రామ్‌ప్రసాద్, మాజీ సర్పంచ్ మడకం లక్ష్మి, తోలాటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల డిమాండ్లు నెరవేర్చాలి

## ముఖ్యమంత్రికి సద్బుద్ధిని ప్రసాదించాలని వేడుకున్నాము :తిరుమలలో రాష్ట్ర సర్పంచ్‌లు



**తిరుమల,నవంబరు 30 ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సర్పంచ్‌ల 12 డిమాండ్లు నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ ,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి తెలిపారు. మాగ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని, సర్పంచ్‌ల ఉద్యమం, ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలని స్వామివారిని కోరామని చెప్పారు. రాష్ట్రంలో గ్రామాలు బాగుపడటానికి, సర్పంచ్‌లకు నిధులు మంజూరుచేసేలా ప్రభుత్వానికి మంచిమనసు కలిగించాలని వేడుకుంటూ రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా సర్పంచ్‌లు మంగళవారం తిరుపతికి చేరుకుని అలిపిరి మెట్లమార్గంలో కాలినడకన తిరుమలకు వచ్చేందుకు ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టులు చేశారన్నారు. నిన్న రాత్రివరకు నిర్బంధించి పోలీసు కేసుల తరువాత బయటకు వచ్చామన్నారు. ఆ శ్రీనివాసుడే తమకు దిక్కని, విడుదలైన తరువాత ఎట్టకేలకు ఆటుపోట్లను దాటి తిరుమలకు చేరుకున్నామని వైవిబి రాజేంద్రప్రసాద్, లక్ష్మీముత్యాలరావు ,సర్పంచ్‌లు తెలిపారు. పట్టుదలతో బుధవారం తిరుమలకు చేరుకుని సర్పంచ్‌లతో కలసి వెంకన్నను దర్శించుకున్నామన్నారు. తమ పంతం నెగ్గించుకుని స్వామివారికి సర్పంచ్‌ల మొర వినిపించామన్నారు. అంతా మంచిజరిగేలా ఏడుకొండల స్వామి ఆశీస్సులుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆలయం వెలుపల సర్పంచ్‌ల సంఘం నాయకులు బిర్రుప్రతాప్‌రెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, రావల్ల సుధాకర్, ఏరుక నాయుడు, శ్రీనివాస్‌యాదవ్, కొండయ్య, దేగల కృష్ణమూర్తి, పార్థసారధిరెడ్డి, ముత్యాలరావు, నాగరాజు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

# రాష్ట్రంలో ఎయిడ్స్ తగ్గుతుంది

## ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్

**సచివాలయం. నవంబర్ 30. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణకు చేసిన కృషితో ఎయిడ్స్ బారిన పడిన వారి సంఖ్య, మరణిస్తున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్ తెలిపారు. దేశంలోనే హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ అమలులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందన్నారు. 1988 నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహా మేరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినం పాటిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం ఈక్వలైజ్ అనే థీమ్‌ను యుఎన్ ఎఐడిఎస్ ప్రకటించిందన్నారు. ఈ కార్యకలాపాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలు, స్థానిక ఎన్‌జివోలు భాగస్వాములు అవుతారన్నారు. సాధారణ జనాభాలో హెచ్ఐవీ పాజిటివిటీ 6.74 శాతం (2010-11) నుండి 0.87 శాతం (2022-23)కి తగ్గిందన్నారు.

అలాగే గర్భిణీలలో హెచ్ఐవీ పాజి టివిటీ 0.46 శాతం (2010-11) నుండి 0.05 శాతం (2022-23)కి తగ్గిందన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ 1992 నుండి వివిధ ఫేసులలో అనేక కార్యక్రమాలు చెపట్టి హెచ్ఐవీ పరీక్ష కేంద్రాలను, ఎఆర్‌టి మందులు ప్రాథమిక ఆరోగ్య స్థాయి వరకు అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అదేవిధంగా ఎక్కువమందులు ఇచ్చే స్థాయి నుండి ఒక్క మాత్ర తీసుకునే విధంగా అతి తక్కువ కాలంలో శరీరంలో వైరస్ స్థాయిని తగ్గించేటట్లు చేస్తుందన్నారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారు ఎలాంటి వివక్షకు గురికాకుండా ఉండేందుకు హెచ్ఐవీ, ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యాక్ట్-2017 తీసుకురావడం జరిగిందన్నారు. 2021-2026 యుఎన్ఎఐడిఎస్ లక్ష్యం 95-95-95లో భాగంగా హెచ్ఐవీ పాజిటివీతో ఉన్న వారిలో 95 శాతం మందికి వారి స్థితి వారికి తెలియాలని, ఈ 95 శాతం మంది ఏఆర్‌టి మందులు తీసుకుంటూ ఉండాలని, వీరిలో 95 శాతము మందికి వైరస్ అణిచివేయబడిన స్థితికి చేరాలని నిర్ణయము తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 113 రక్తనిల్వ కేంద్రాలు, 185 రక్త నిధి కేంద్రాలతో అనుసంధానమై రక్త సేకరణ మరియు సరఫరా జరుగుతుందన్నారు. స్వచ్ఛంద రక్త దాన శిబిరాలు ఏర్పరిచి అక్కడ నుండి బ్లడ్ బ్యాంక్స్‌కు రక్తం తీసుకురావడం కొరకు 13 రక్త సేకరణ మరియు రవాణావ్యానులు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 2,09,888 హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులు చికిత్స పొందుతున్నారన్నారు. హెచ్ఐవీ పట్ల వివక్షను తొలగించి యువతీ, యువకులలో అవగాహన కల్పించడం కోసం సేఫ్ లైఫ్ (సురక్షితమైన జీవితం) ప్రచార కార్యక్రమాన్ని అన్ని విద్యా సంస్థలలో ప్రారభించడం జరిగిందని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వాలి

## డాక్టర్ శ్యామ్‌పాల్ కొలకలూరి

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వాలని, ఈ విషయంలో కేంద్రం ఎటువంటి అభ్యంతరాలు పెట్టకూడదని జాతీయ క్రైస్తవ మండలి(ఎన్‌సిసి) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్‌పాల్ కొలకలూరి డిమాండ్ చేసారు. ప్రాజెక్టులు అభివృద్ధికి సూచికలు అన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై ఆశించిన స్థాయిలో ఆసక్తిని కనపర్చడం లేదన్నారు. అదే తరహాలో ఏపీకి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలకు అనుగుణంగా నిధులు ఇవ్వాలన్నారు. ఈ ప్రాజెక్టును నిర్మాణానికి సంబంధించి కేంద్రప్రభుత్వం ఎప్పటికప్పుడు నివేదికల పేరిట నిధుల విడుదల విషయంలో జాప్యం చేస్తోందన్నారు. నిర్మాణ పనులకు అవసరమైన అడ్‌హాక్ నిధులను విడుదల చేయడంలో మళ్లీ నిబంధనలు, నివేదికలు ఎందుకన్నారు. ఈ విషయమై ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసినట్లు తెలిపారు. ఏపీ ప్రభుత్వం క్రైస్తవాలయాల అభివృద్ధికి, స్మశాన వాటికల నిర్మాణానికి రూ.152కోట్లు నిధులను కేటాయించడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు తప్పుపట్టడం సరికాదన్నారు. వీర్రాజు క్రైస్తవులు హిందు సమాజంలో అంతర్భాగంగా ఉన్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు.

ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు హిందువన్నారు. ఎంపీ ల్యాడ్స్ అభివృద్ధి నిధులు కేటాయింపుకు మతాలను ఆపాదించడం సరికాద న్నారు. రాజకీయాంశాల్లో తరచు క్రైస్తవుల ప్రస్తావన సరికాదన్నారు. సామాజిక అంశాలపై ఎన్‌సీసీ పరంగా స్పందిస్తామన్నారు. బాబా సాహేబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరించి ప్రశ్నించడం మతాలకు, సామాజిక వర్గాలకు ఆపాదించడం సరికాదన్నారు, పోలవరంతో సహా ఏపీకి ప్రత్యేక హక్కును కల్పిం చాలన్నారు.

వార్త

అవినీతి అనేది ఊబి వంటిది.
అంటుకుంటే వదలదు.

-కార్లైల్

## పశుప్రవృత్తికి పగ్గాలేవి?

భారతదేశం సంస్కృతీ,సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాము. దానికి సమాజంలో పూజ్యనీయులైన మహిళల ధన,ప్రాణ,మాన రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవమర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించారు. దేశంలో రానురాను మహిళా రక్షణ విషయంలో విఫలమవుతున్నామేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అలాగే మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సంస్కారం, సభ్యతలు మరింత పెరగాలి. మంచిఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న హైదరాబాద్ నడిబొడ్డులో జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఒక యువతిపై సామూహిక మానభంగం జరిగిన దారుణ సంఘటన మరిచిపోకముందే తాజాగా నిన్న నగరశివారులో పదోతరగతి చదువుతున్న బాలికపై అదే పాఠశాలలోని తోటి నలుగురు విద్యార్థులు సామూహికంగా అత్యాచారానికి పాల్పడిన సంఘటన విస్తుగొల్పిస్తున్నది. ముఖ్యంగా నిత్యం స్మార్ట్‌ఫోన్‌లలో అశ్లీల చిత్రాలు చూడడం అలవాటు చేసుకున్న ఆ నలుగురు మైనర్లు తమతో చదివే ఒక బాలికపై కన్నేసి మొన్న ఆగస్టు పదిహేడో తేదీన ఆమె ఇంటికి వెళ్లి ఎవరూ లేని సమయంలో ఆ బాలికను భయపెట్టి, బెదిరించి సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. ఈ దురాఘాతాన్ని అంతా వారిలో ఒకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ సంఘటన గూర్చి ఏమాత్రం బయటకుచెప్పినా సెల్‌ఫోన్‌లో తీసిన వీడియో బయటపెడతామని బెదిరించడంతో ఆ బాలిక పెదవి విప్పలేకపోయింది. ఈ వీడియోను చూపి బెదిరిస్తూ మళ్లీ ఒకటి, రెండుసార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. వరుస దారుణాలు తట్టుకోలేకపోయిన ఆ బాలిక తనపై జరిగిన ఈ ఆకృత్యాలను తల్లిదండ్రులకు వివరించింది. అయితే కొందరు పెద్దలు దీనిని రాజీచేసేందుకు ప్రయత్నాలు చేసినట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఆ వీడియో బయటికి రావడంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఫోక్సో చట్టంతోపాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. ఇటీవల చిన్న వయసులోనే నేరాలబాట పడుతున్న యువకుల సంఖ్య రాను రాను పెరిగిపోతున్నది.మొన్న వికారాబాద్ జిల్లా పుదూరు మండలానికి చెందిన ఒక బాలిక తన కోరిక తీర్చేందుకు అంగీకరించలేదనే కోపంతో చెట్టుకేసి కొట్టి అపస్మారకస్థితి లోకి చేరుకున్నాక అత్యాచారం చేసి చంపేశాడు ఇరవైఏళ్ల యువకుడు. అంతకుముందు రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో పదిహేడేళ్ల మైనర్ యువకుడు అదే వయసులో ఉన్న ఒక బాలికపై అత్యాచారం చేశాడు. దేశవ్యాప్తంగా పరిశీలించినా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. జాతీయ నేరగణాంకాల సంస్థ (ఎన్‌ఎస్‌ఆర్‌బి) గణాంకాల ప్రకారం 2020లో తెలంగాణ రాష్ట్రంలోనే దాదాపు 1266 మంది వివిధనేరాల్లో అరెస్టు అయ్యారు. ముఖ్యంగా మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలు ఇవన్నీ లేతవయసులోని పిల్లలను నేరాలబాట పట్టిస్తున్నాయి. తెలిసీతెలియని వయసులో యువతలో పెరిగిపోతున్న విశృంఖలత్వం ఫలితంగా ఘోరాలు పెరిగిపోతున్నాయి. మద్యం, డ్రగ్స్‌కు అలవాటుపడ్డ వారు ఆ మత్తులో హత్యలు, అత్యాచారాలకు పాల్పడడం సాధారణమైపోయింది. దీనికితోడు అంతర్జాలం సదుపాయం అందుబాటులో ఉండడం, స్మార్ట్‌ఫోన్లు తోడుకావడంతో అశ్లీల చిత్రాలకు అతుక్కుపోతున్నారు. ఇవన్నీ కలిపి నేరాలవైపు నడిపిస్తున్నాయి. ఇక దారుణాలకు గురైన బాలికలు కొందరు బయటకు చెప్పుకోలేక తమలోతాము కుమిలికుమిలి ఆత్మహత్యల వైపు మొగ్గు చూపుతున్నారు.తాజాగా హైదరాబాద్‌లో జరిగిన దారుణ సంఘటన కూడా నిందితులు తమ సెల్‌ఫోన్‌లో తీసిన వీడియో బయటపెట్టడంతోనే వెలుగుచూసింది. చాలా కేసులు పోలీసులకు, పోలీసు రికార్డులకు ఎక్కడం లేదు. ఏయువతీ తాను వేధింపులకు గురవుతున్నానని, లేక ఇలా మోసపోయానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసించడంలేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం, సాక్ష్యాలతో రుజువు చేయడం సాధ్యమయ్యేపనికాదు. ఒకవేళ అన్నీ సమకూర్చినా తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం బాధితుల్లో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన షీటీమ్స్ కొంతమేరకు ఫలితాలు సాధిస్తున్నాయి. కానీ అవి కేవలం నగరాలకే పరిమితమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకైనా నియంత్రించవచ్చునని ఆశించారు. కానీ అది నిరాశే అయింది. ఆ తర్వాత కూడా ఈ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతాం. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారతావనిలో మహిళల భద్రత ప్రశ్నార్థకమే అవుతుంది. ఇదిదేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

రాజకీయవేత్తలు ఎక్కడైనా ఒక్కటే. నదులు లేని చోట వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తారు.



నికిటా కృశ్చేవ్

## ప్రజావాక్కు



### గొత్తి కోయల హక్కులు కాపాడాలి

భద్రాద్రిజిల్లా బెండాలపాడు అడవుల్లోని గొత్తికోయలకు చెందిన 40 కుటుంబాలను అడవి ఖాళీచేసి వెళ్లాలని అటవీ అధికారులు నోటీసులు ఇవ్వడం సరికాదు.ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చి ఎర్రబోడులో దశాబ్దాలుగా అడవిని నమ్ముకొని బతుకుతున్న 200 మంది పట్ల నిర్బంధంగా వ్యవహరించడం బాధాకరం. అటవీరేంజర్ శ్రీనివాసరావును వారే హత్య చేశారన్న ఆరోపణలున్నాయి. దానిపైపోలీసులు దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. అంతేకానీ వాళ్లని అటవీ నుంచి వెళ్లిపోవాలనడం దేశంలోపౌరులు ఎక్కడైనా జీవించవచ్చని రాజ్యాంగం కల్పించినహక్కును హరించడమే.అంతేగాక గ్రామనుంచి గుత్తికోయలను బహిష్కరించాలని తీర్మానించిన తీరు స్థానికుల్లోని కక్షపూరిత పక్షవాతాన్ని తెలియచేస్తోంది. ఈ విషయంలో వారిపై చట్టం,న్యాయపరంగా చర్యలుతీసుకోవాలి. రాజ్యాంగానికి లోబడి ప్రభుత్వం, అధికారులు నడుచుకోవాలి. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యాన్ని ధర్మాన్ని కాపాడాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### టీచర్లు బోధనకే పరిమితం

ఎపిలో ఉపాధ్యాయులను ఇకనుంచి విద్యేతర కార్యక్రమాల విధుల నుంచి మినహాయించి బోధనకే పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రఉచిత, నిర్బంధ విద్యాహక్కు 2010చట్టాన్ని సవరిస్తూ ఈ మేరకు ఉత్తర్వు 185తో పాటుగెజిట్ ప్రకటన వెలువరించారు. ఈనిర్ణయం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియ, విద్యాసంబంధిత కార్యక్రమాలు సమగ్రంగా కొనసాగి,విద్యాప్రమాణాలు పెరుగుదలకు దోహదపడనుంది. ఉన్నత చదువులు చదివి వృత్తిలో ప్రవేశించిన ఉపాధ్యాయుల్లో పాఠశాలల్లో అమలు పరుస్తున్న బోధనేతర కార్యక్రమాలను చూసి తమను పాఠాలు చెప్పనీయడం లేదనే బాధఉంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కార్యాలయాల నిర్మాణం చేపట్టాలి!

రాష్ట్రరాజధాని అమరావతిలోగతప్రభుత్వం కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు, సంస్థలకు జాతీయ బ్యాంకులకు ఆయా కార్యాలయాల నిర్మాణానికి వారుకోరిన భూమిని కేటాయించడంజరిగింది. కేటాయింపులు జరిగి అయిదు సంవత్సరాలుగడిచినా ఆ సంస్థలు నిర్మాణాలు చేపట్టకపోవడం పాలకులబాధ్యతారాహిత్యానికి అద్దంపడుతున్నది. ప్రధాని శంకుస్థాపన చేసిన రాజధానిలో పూర్తికాని అన్ని నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధర్మకర్తలా? అధర్మకర్తలా?

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతే రాజధానిగా ఉంటుందని మరింత శరవేగంగా అభివృద్ధి చేస్తామని వైకాపా నేతలు ఎన్నికలకుముందు చట్టసభల్లోనూ బహిరంగ వేదికలపై నుంచి నమ్మబలికారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని పాడుబెట్టి మూడు రాజధానులంటూ వికృత విన్యాసాలు మొదలెట్టారు. చట్టసభల్లో ఒకరకంగా, న్యాయస్థానాలకు మరో రకమైన భిన్నవాదనలు వినిపిస్తారు. చట్టసభల్లో చేసిన తీర్మానాలనువెనక్కి తీసుకుని న్యాయస్థానాలకు తప్పుడు సంకేతాలు ఇస్తారు. మూడున్నర సంవత్సరాలుగా ఖరీదైన న్యాయవాదులను నియమించుకొని రాజధానుల సమస్యను మరింత జటిలం చేశారు. ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగం చేశారు. ప్రతిఅంశానికి వక్రభాష్యాలు చెప్పడం వికేంద్రీకరణ పేరుతో న్యాయస్థానాల చుట్టూ పాలనను కేంద్రీకృతం చేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### జోనల్ కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజలసౌలభ్యం కొరకు విజయవాడ,విశాఖపట్నంలో లోకాయుక్తజోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరం కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదు.లోకాయుక్త కోరినలోకాయుక్త జోనల్ కార్యాలయాలనే ఏర్పాటు చేయలేని పాలకులు మూడు రాజధానులునిర్మిస్తారా?మూడురాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను ఎందుకు విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకుచెప్పాలి. రాష్ట్రఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఆలస్యం చేస్తే ముఖ్యమంత్రి విశ్వసనీయత మరింత తగ్గే ప్రమాదంఉంది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ర్యాగింగ్ భూతాన్ని తరిమివేయాలి

సీనియర్ల వేధింపులు తట్టుకోలేక అస్సాంలోని దిబ్రూగఢ్ యూనివర్సిటీలో ఒకవిద్యార్థి ఆత్మహత్యచేసుకోవడం విచారకరం. అడపాదడపా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.భవిష్యత్తును గూర్చిఎన్నో కలలుగనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇలాంటి సంఘటనల వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతారు.ర్యాగింగ్‌కు పాల్పడేసీనియర్ విద్యార్థుల భవిష్యత్తు, ర్యాగింగ్‌కు బలి అయ్యే జూనియర్ విద్యార్థుల జీవితాలు నాశనమవుతాయి.

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురంజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# స్వదేశీ విద్య ద్వారా 'భారతీయత'

**ఇంతపెద్ద దేశాన్ని చెరబట్టిన తెల్లదొరలు, ఇక్కడి విద్యావిధానాన్ని తమ మనుగడకు అనువుగా మార్చేశారు. ఫలితంగా మనది కాని ఆంగ్లం,ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసేందుకు మాత్రమే అనువైన బోధనా విధానాలు బడులను ఆక్రమించాయి. ఈ చట్రంలో ఇరుక్కున్న స్వదేశీవిద్య శతాబ్దాల పోరాటంతో దాస్యశృంఖలాలను తెంచుకుని స్వతంత్ర ప్రస్థానం ఆరంభించింది.ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని కొనసాగుతుంది. ఆధునిక విద్యావిధానంలో కేవలం ప్రతిభకే ప్రాధాన్యం, వ్యక్తి, వ్యక్తిత్వంతో నిమిత్తం లేకుండాపోయింది. గురువులు, తల్లిదండ్రులు కూడా పరోక్షంగా దీనినే ప్రోత్సహిస్తున్నారు. అందుకే రక్షక భటుడు అవుతాడు కాని విలువలు ఉండవు. న్యాయవాది అవుతాడు న్యాయం కోసం పోరాడరు. వ్యాపారి అవుతాడు కాని వినియోగదారుడి గురించి ఆలోచించరు. ధనార్జనే అందరికీ ప్రధానంగా మారిపోతుంది. నూతన విద్యావిధానం ద్వారానైనా భారతీయతకు ప్రాధాన్యం వస్తుందని ఆశిద్దాం.**

పిన్నింటి బాలాజీరావు

భారత్ ఒకప్పుడు ప్రపంచ దేశాలకు విద్యాధామం. గణితం, ఖగోళం, ఆయుర్వేదం, తత్వం వంటి శాస్త్రాలకు కేంద్ర బిందువు. చైనా, ఇండోనేషియా, కొరియా, జపాన్, పర్షియా (ఇరాన్) మయన్మార్ (బర్మా), టర్కీ (తుర్కియే) తదితర దేశాల విద్యార్థుల కలలకు గమ్యస్థానం. వేల సంవత్సరాలు పరాయి పాలనకు చిక్కి ఈ వైభవం చరిత్రగా మిగిలిపోయింది. ప్రాచీన భారతీయ విద్యావిధానంలో ముఖ్యమైనవి ప్రకృతి, జీవరాశులు, సంఘం, కుటుంబవ్యవస్థ, మానవ సంబంధాలు. భారతీయులు ఎన్ని పరిశోధనలు చేసినా ఏ ఆచారాలు, సంస్కృతులు సంప్రదాయాలు పాటించినా ఇవి ముఖ్య భూమికగా ఉండేవి. వాటి మనుగడకు ప్రమాదం కలిగించేవి ఏవి అమలు చేసేవారు కాదు. క్రీస్తు పూర్వమే ప్రపంచ ఖ్యాతి పొందిన విశ్వ విద్యాలయాలు భారతదేశంలో ఉన్నాయి. పాశ్చాత్యులు కేవలం వ్యాపార దృక్పథంతోనే విదేశాలలోకి కాలు పెట్టారు. పాశ్చాత్య ప్రభావం వల్ల ప్రకృతి, జీవరాశులు, సంఘం, కుటుంబ వ్యవస్థ, మానవ సంబంధాల మీద గట్టి దెబ్బ తగిలిందని చెప్పొచ్చు. పాశ్చాత్య విజ్ఞానం మనిషిని సంఘ జీవనం నుంచి వెలివేసింది. మనిషి మానసికంగా, శారీరకంగా శక్తిని, మానవ సంబంధాలని కోల్పోతున్నాడు. భారతదేశ జీవన విధానానికి ఆయువుపట్టు కుటుంబ వ్యవస్థ, విద్యా విధానం. విద్యా విధానంలో మార్పు కుటుంబ వ్యవస్థ మీద పడి దాని ప్రభావం సమాజంపైన, దాని ప్రభావం ప్రకృతి పైనా పడుతుంది. భారతదేశ నాగరికత అతి ప్రాచీనమైనది. గణితం, ఖగోళశాస్త్రం, రత్నశాస్త్రం, పరిపాలన కళలు, జీవశాస్త్రం, న్యాయశాస్త్రం వంటి అనేక వాటిలో ఎంతో అభివృద్ధి చెందారు.భారతదేశంలో ఈ విజ్ఞానాన్నంతా నిగూఢంగా ఉంచి ఆచారాలు, సంప్రదాయాలలో నిక్షిప్తం చేసి అందరు ఆచరించేలా ప్రచారంచేశారు. భారతదేశ విద్యావిధానం పూర్వం గురు శిష్యుల పరంపరగా ఉండేది.ఆశ్రమ ధర్మాలలో మొదటిదైన బ్రహ్మచర్యం తీసుకొని శిష్యుడు గురువు సేవచేస్తూ విద్య అభ్యసించేవాడు. ఇవి విలువలతో కూడిన విద్య ఉండేది. శాంతి, సహనం, సత్ప్రవర్తన లాంటివి విద్యాభ్యాసంలో అంతర్భాగంగా ఉంటాయి. అన్ని విద్యలు అందరికి పూర్తిగా అందించేవారు కాదు. ప్రతిభని బట్టి మాత్రమే కాకుండా వారి వ్యక్తిత్వానికి మొదటి ప్రాధాన్యత ఉండేది. శిష్యుడు గురు సేవ చేస్తూ విద్యనభ్యసించేవాడు. దీని వలన వారిలో సేవా దృక్పథం ఏర్పడుతుంది. విద్య పూర్తిగా ఉచితంగా చెప్పేవారు. విద్యాభ్యాసం అనంతరం మాత్రమే గురుదక్షిణ ఇచ్చేవారు. ఉదా. భారతంలో అర్జునుడు అందరికి తెలుసు. తన గురువైన ద్రోణాచార్యుడు బ్రహ్మాస్త్ర ప్రయోగం తన సొంత కుమారుడైన అశ్వత్థామకు కాకుండా అర్జునుడికి మాత్రమేనేర్పాడు. అశ్వత్థామ ఎన్నిసార్లు తండ్రి వెంటపడ్డా నేర్పలేదు.దానికి కారణం అశ్వత్థామకు ప్రతిభ లేకపోవడం కాదు. తను చాలా ఆవేశపరుడు. ఆవేశపరుడు విచక్షణ కోల్పోతాడు. దానివల్ల తన విద్యని దుర్వినియోగం చేస్తాడు అందుకని నేర్పలేదు. ఏకలవ్యుడి విషయంలో కూడా ఇదే విషయం అర్థం అవుతుంది. శతాబ్దాలుగా సంస్కృత విద్యకు దూరమయ్యాం. సంస్కృత భాషలో ఉన్న ఉపనిషత్తులు,



భగవద్గీత, ఇతిహాసాలను చదువుకోకుండా వదిలేశాం. ఫలితంగా భారతీయ ధర్మానికి దూరమయ్యాం. భగవద్గీతలో ఎన్నో ఆధునిక విషయాలున్నాయి. అంతెందుకు మన సుమతీశతకం, వేమన శతకాల్లో ఎన్నో అద్భుతసత్యాలు దాగి ఉన్నాయి. పూర్వం పెద్దవారు పిల్లలకు ఈ శతకాల్నంటినీ చెప్పేవారు. ఇతిహాసాలను కథలుగానైనా చెప్పేవారు.ప్రతిఇంట్లో భగవద్గీత నిత్యపారాయణ గ్రంథంగా ఉండేది. ఈ కాలం వారిని శతకాలు చదవమన్నా, రామాయణ, భారతాలు చదవమన్నా ఇదేం చాదస్తం!అంటారు. సంస్కృత భాష విషయానికి వస్తే పూర్వం సంస్కృత భాష ఆసేతు హిమాచలం అనుసంధాన భాషగా ఉండేది. 17వ శతాబ్దం వరకు సంస్కృతమే వ్యావహారిక భాషగా ఉండేది. ఫలితంగా సంస్కృత భాషలో అపారమైన సాహితీ సంపద సృష్టిజరిగింది.ఆంగ్లేయులరాకతో సంస్కృత భాషకు దూరమయ్యాం. కాలక్రమంలో భారతదేశానికి వచ్చిన ఎందరో ఇతర ఖండాలవారికి భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలు అనాగరికంగా అనిపించాయి. ఎందుకంటే వాటి ప్రాముఖ్యం కాని వాటిలో ఉన్న అర్థంకాని వారికి తెలియనివి. ఉదాహరణకు ఇక్కడి ప్రజలు నుదుటిన తిలకం ధరిస్తారు. అలాగే ఆడవారు కాళ్లకు రాసుకునే పసుపు, ఇవి ఏమీ వారికి తెలియని విద్యలు. ఈ ప్రపంచంలో ఇలాంటివి మరి ఎక్కడా జరగనివి ఇక్కడ జరుగుతాయి. మహమ్మదీయులు, ఆంగ్లేయులు సుదీర్ఘకాలంపాటు మనల్ని పాలించడం భారతీయ విద్యావ్యవస్థ కుంటుపడడానికి ప్రధాన కారణం. కాగా భారతీయ విద్యా పరిరక్షణకు ఒక వ్యవస్థ అంటూ ఏదీ లేకపోవడం మరో ప్రధాన కారణం. భారతీయుల బలం వారి సనాతనధర్మం. అందుకే మన ధార్మిక, సాంస్కృతిక మూలాల్ని దెబ్బతీయడం ప్రారంభించారు ఆంగ్లేయులు. అనంతమైన మన సాహితీ సంపద చూసి వాళ్ల కళ్లుచెదరిపోయాయి. ఆ విజ్ఞాన భాండాగారాలే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా భారతదేశాన్ని సమున్నతంగా ఉంచుతున్నాయి. భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని, ఆ సంపదను వారికి దూరంచేస్తే తప్ప వారు బలహీనపడరని భావించారు.వ్యూహాత్మకంగా అన్నివైపులనుంచి మనసంస్కృతి, సాహిత్యం, ధర్మం మీద దెబ్బకొట్టడం ప్రారంభించారు. ఇన్ని దెబ్బలు తిన్నవారు మరో దేశమైతే ఏనాడో కుప్పకూలిపోయేది. బలమైన సనాతన ధర్మం పునాదుల మీద నిర్మితమైంది. కాబట్టి భారతీయ సమాజం ఆ దాడుల్ని తట్టుకుని నిలబడగలిగింది. బ్రిటిష్ పాలన ఆరంభమయ్యే వరకూ మనదైన విద్యావ్యవస్థ సలక్షణంగా కొనసాగింది.ఇంతపెద్ద దేశాన్ని చెరబట్టిన తెల్లదొరలు, ఇక్కడి విద్యావిధానాన్ని తమ మనుగడకు అనువుగా మార్చేశారు. ఫలితంగా మనది కాని ఆంగ్లం,ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసేందుకు మాత్రమే అనువైన బోధనా విధానాలు బడులను ఆక్రమించాయి. ఈ చట్రంలో ఇరుక్కున్న స్వదేశీవిద్య శతాబ్దాల పోరాటంతో దాస్యశృంఖలాలను తెంచుకుని స్వతంత్ర ప్రస్థానం ఆరంభించింది.ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని కొనసాగుతుంది. ఆధునిక విద్యావిధానంలో కేవలం ప్రతిభకే ప్రాధాన్యం, వ్యక్తి, వ్యక్తిత్వంతో నిమిత్తం లేకుండాపోయింది. గురువులు, తల్లిదండ్రులు కూడా పరోక్షంగా దీనినే ప్రోత్సహిస్తున్నారు. అందుకే రక్షక భటుడు అవుతాడు కాని విలువలు ఉండవు. న్యాయవాది అవుతాడు న్యాయం కోసం పోరాడరు. వ్యాపారి అవుతాడు కాని వినియోగదారుడి గురించి ఆలోచించరు. ధనార్జనే అందరికీ ప్రధానంగా మారిపోతుంది. నూతన విద్యావిధానం ద్వారానైనా భారతీయతకు ప్రాధాన్యం వస్తుందని ఆశిద్దాం. ●

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగన భట్ల

మానవాళి మనుగడకు పెను సవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవి ఇప్పటికీ చాలా దేశాలను వణికిస్తోంది. దీనిబారిన కోట్లాది మందిపడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవి సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబర్ 1, ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఎయిడ్స్ గురించి తెలుసుకొని సందేహ నివృత్తి చేసుకోవాలి. సంభోగాల వల్ల ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్తమార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజిలవల్ల, ఎయిడ్స్ అనేవ్యాధి సంక్రమిస్తుంది.ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు. కాని శక్తివంతమైన మందులు, ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ (రక్తపోటు) లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలికంగా నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి (హ్యూమన్ ఇమ్యునో డెఫిసియెన్సీ వైరస్) అను వైరస్ వలన వస్తుంది. ఎయిడ్స్ అనేది ఎక్వైవర్డ్ మ్యూన్ డెఫిసియన్సీ సింక్రోంకు పొట్టిపేరు. శరీరంలో రోగనిరోధక శక్తి బాహ్యకారణాలవల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి.హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమేసోకుతుంది. హెచ్ఐవి వైరస్ మనుషులలో చేరిన వెంటనే రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధిగ్రస్తులు జలుబు తదితర అంటు రోగాలబారిన త్వరగా పడతారు. అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గిన కొద్ది ఎయిడ్స్ ఆహ్వానిత వ్యాధులు రావడం మొదలు పెడతాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధక శక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరంలోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా,ఆరోగ్యవంతులెవరికీ రావు. జ్వరం, నోటి పూత, చర్మవ్యాధులు, నీరసం, నీళ్లవిరేచనాలు, ఆకలి తగ్గిపోవుట,అలసట, పదిశాతం బరువుని కోల్పోవడం, గ్రంథుల వాపు, మొదలగునవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు.కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవి బాధితులపై వివక్ష చూపారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ 2016 యూకెలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరు తాకడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది.కానీ తాకడం వల్లనో, కన్నీళ్లు, చెమట, లాలాజలం,మూత్రం ద్వారానో హెచ్ఐవి సోకదు. ఒకే గాలిని పీల్చడం ద్వారా, కరచాలనంల ద్వారా, ఒకే కంచంలో తినడం ద్వారా, ఒకే షవర్ కింద స్నానం చేయడం ద్వారా, వ్యక్తిగత వస్తువులను పంచుకోవడం ద్వారా, జిమ్‌లో ఒకే పరికరాలు వాడడంద్వారా, టాయిలెట్ సీటు, డోర్ హ్యాండిల్లను ముట్టకోవడం ద్వారా హెచ్ఐవి సోకదు. హెచ్ఐవి శరీర ద్రవాల ద్వారా



అంటేరక్తం, వీర్యం, తల్లిపాల ద్వారా వ్యాపిస్తుంది. కేవలం హెచ్ఐవి సోకిన వారిలోనే ఎయిడ్స్ ఉందని గుర్తించడానికి సాధ్యపడుతుంది. ఆ వైరస్ లేకపోతే, ఎయిడ్స్‌ను గుర్తించడానికి వీలుకాదు. సంప్రదాయ వైద్యం ద్వారా హెచ్ఐవి నయం కావడం అనేది అపోహమాత్రమే. హెచ్ఐవి రక్తంద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు. దానికి కారణం దోమలు కుట్టినప్పుడు అవి రక్తాన్ని పీలుస్తాయి తప్ప విడుదల చేయవు. హెచ్ఐవి వైరస్ కొద్దిసేపు మాత్రమే వాటిలోపల జీవించగలుగుతుంది. అందుకే దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ దాని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం హెచ్ఐవి ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవి సోకినట్లు తెలీదు. దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ.ఎలాంటి హెచ్ఐవి లక్షణాలు బయటపడకుండానే ఓ మనిషి 10-15 ఏళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలి వారంలో కనిపించొచ్చు. ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని తగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయటపడతాయి. సరైన చికిత్స లేకపోతే అది టిబి,క్రిప్టోకాకల్ మెనింజైటిస్, కేన్సర్లకు కూడా దారితీయవచ్చు. తమకు హెచ్ఐవి ఉన్న విషయం తెలుసుకొని సరైనచికిత్స తీసుకుంటున్నవాళ్లు ఆరోగ్యకరంగా ఎక్కువ కాలంపాటు జీవిస్తున్నారు. హెచ్ఐవి సోకిన 47 శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువ స్థాయిలో ఉంటుందని, రక్త పరీక్షల్లో కూడా అది బయటపడదని యూఎన్‌ఎయిడ్స్ చెబుతోంది. ప్రతిసారీ వైరస్‌తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ సప్రెస్డ్ దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింపచేయకుండా కూడా పిల్లలకు జన్మనివొచ్చు. ●

# ఆమ్ ఆద్మీ పోరు స్ఫూర్తి తెలుగు రాష్ట్రాల్లో ఏది?

ఆడపా నాగదుర్గారావు

గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి ఎన్నికల్లో బలంగానే కనిపిస్తోంది. ప్రస్తుతానికి బిజెపి ఇక్కడ ఢోకా లేదు. కానీ ఆమ్ ఆద్మీ పార్టీ ఓటర్లలో తీసుకొస్తున్న విధానపరమైన మార్పు ఆ పార్టీ ఓటింగ్ శాతాన్ని పెంచే అవకాశం ఉందంటున్నారు గుజరాత్‌లోని తెలుగు ఓటర్లు.గతంలో ఆ పార్టీ సృష్టించిన సంచలనాలు, విజయాలు ఈ రోజు ప్రధాని మోడీ స్వరాష్ట్రంలో మౌత్ పబ్లిసిటీతోనే చాలా బలంగా ఆమ్ ఆద్మీ చాపకిందనీరులా పనిచేసుకుంటూపోతోంది. బిజెపికి బలమైన కీలకమైనగుజరాత్‌లో ఈస్థాయి పోటీకి ఆమ్ ఆద్మీ ఎదగడంలో ఆ పార్టీ అధినేత, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ చేసిన నిర్మాణాత్మకమైన శ్రమ,ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లో వచ్చిన శూన్యతను ఒడిసిపట్టడంలో చూపించిన చాణక్యం, అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపడంలో గత ఐదు సంవత్సరాలుగా చేస్తున్న కృషి నేడు ఆపార్టీ బలమైన పక్షంగా అక్కడ ఎదగడానికి దోహదం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నెంబర్ గేమ్‌లో వెనకబడచ్చేమో కానీ బలంగానే ఓటింగ్ శాతం పెంచుకునే పరిస్థితి అక్కడ కనిపిస్తోంది. గతంలో ఎన్నడూలేని విధంగా గుజరాత్‌లో ముక్కోణపు పోటీ జరుగుతుంది. బిజెపి, కాంగ్రెస్‌తోపాటు ఆమ్ ఆద్మీ సవాల్ విసరడంతో 'ఎసిబి' వార్‌కు తెరలేచింది. ఆమ్ ఆద్మీ (ఎ),బిజెపి (బి), కాంగ్రెస్ (సి) ఈ తరహా పోరు ఆ రాష్ట్రంలో తొలిసారి జరుగుతుంది.గతంలో వివిధ రాష్ట్రాల్లో పోటీ చేసి ఢిల్లీ, పంజాబ్‌లలో సక్సెస్ అయిన ఆమ్ ఆద్మీకి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవి. ఈ దఫా ఆ పార్టీ చూపించే ప్రభావం వచ్చే దేశ సార్వత్రిక ఎన్నికల్లో కొద్దోగొప్పో ప్రభావం చూపే అవకాశాలున్నాయి. జనలోక్‌పాల్ బిల్లు కోసం జరిగిన ప్రజాపోరు నుండి పుట్టిన ఆమ్ ఆద్మీ ఈ రోజు ఢిల్లీలో, పంజాబ్‌లో గణనీయమైన విజయాలు సాధించి ప్రధాని సొంత రాష్ట్రంలో బలంగా సవాల్ విసురుతున్న పోరాటం దేశంలోని ప్రాంతీయపార్టీలకు మార్గదర్శి అయ్యే అవకాశం ఉందా? లేదా అనే చర్చ ప్రధానంగా జరుగుతుంది. అతి తక్కువ కాలంలో దేశంలోనే బలమైన రాజకీయ పార్టీగా ఎదిగిన ఆమ్ ఆద్మీపార్టీ పోరాట స్ఫూర్తి తెలుగురాష్ట్రాల్లో కానరాకపోవడం దురదృష్టకరమే. తెలుగునాట బలమైన సామాజికవర్గాలకు చెందినవారు,నటులు, అత్యంత పేరుగాంచిన ఉన్నతాధికారులు స్థాపించిన పార్టీలు కాలగర్భంలో ఎందుకు కలిసిపోతున్నాయి? ఉన్న పార్టీలు అధికారంలో ఉన్న పార్టీలను ఎదుర్కొనడంలో ఎందుకు ఫెయిలవుతున్నాయనే అంశాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీకేవలం 70 స్థానాలు ఉన్న ఢిల్లీలో గెలిస్తే ఏముంది చిన్న రాష్ట్రం,అక్కడ పలు ప్రాంతాలకు చెందిన విభిన్న ఓటర్లు ఉన్నారని వారిని ఆకర్షించగలిగి విజయం సాధించిందని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు ఆ గెలుపును మామూలుగా చూపించే ప్రయత్నం గతంలో చేశాయి.ఆ తర్వాత పంజాబ్‌లో సాధించిన విక్టరీతో అందరి నోళ్లు ఎలా మూయించిందో అందరికి తెలిసిందే. ఢిల్లీ పాలన నమూనాను, సాధించిన ఫలితాల రుచిని ప్రచారాస్త్రాలుగా




చేసుకుంటుంది. ఆమ్ ఆద్మీ కూడా ఆయా రాష్ట్రాల్లో పోటీ చేసిన ప్రతిచోటా గెలవలేదు. ఆ రాష్ట్రాల్లో స్థానికసంస్థల నుండి ఎన్నికల బరిలోకి దిగుతూ సార్వత్రికఎన్నికల నాటికి తమప్రభావాన్ని చాటుకునే ప్రయత్నం చేసుకుంటూ వస్తుంది.ఆ రాష్ట్రాల్లో పార్టీని బలమైన శక్తిగా ఉంచేలా చూసుకుంటూ క్రమేణా ఓటింగ్ శాతాన్ని పెంచుకుంటూ అధికారం వైపు ఆ పార్టీని నడిపిస్తున్న విధానం తెలుగురాష్ట్రాల్లో ఏర్పడిన కొత్త పార్టీలకు పాఠం కావాల్సిన అవసరం ఉంది. ప్రధాన జాతీయ పార్టీపైన బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు ఆయా రాష్ట్రాల్లో ఎదురైన సంక్షోభాలను,సమస్యలను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆమ్ ఆద్మీ కొంతమేరకు సక్సెస్ అవుతుంది. ప్రజాపోరాటం నుండి పుట్టిన ఆ పార్టీకి అప్పట్లో వనరులు, ఫేస్‌వాల్యూ, కోట్లుకుమ్మరించి సాధించుకునే మీడియా, పబ్లిసిటీ లేకపోయినా పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించిన ప్రజాపోరాటాలు, సామాన్యులలో సంప్రదాయపార్టీల పట్ల సామాన్య జనానికి వైరాగ్యం తీసుకురావడంలోనూ, వారి సమస్యను క్షేత్రస్థాయిలో గుర్తించడం, నాయకులను అక్కడి నుండే తయారుచేయడంలోనూ, మౌత్ పబ్లిసిటీ ద్వారా చీపురును జనానికి చేరువచేయడంలో కేజ్రీవాల్ ప్లాన్ ఈరోజు ఆ పార్టీని దేశ రాజకీయాల్లో కీలకంగా మార్చింది అనడంలో సందేహం లేదు. మరోవైపు సోషల్‌మీడియాను రూపాయి ఖర్చులేకుండా అద్భుతంగా వినియోగించుకుని తమ లక్ష్యాలకు చేరుకొనే ప్రయత్నంలో ఏఏపి సఫలీకృతమయింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలకు కనీసం మూడున్నర, నాలుగు సంవత్సరాల ముందే తన పార్టీ ఐడియాలజీని వివిధ మార్గాల్లో అక్కడ డంప్ చేస్తున్నారు. అక్కడ బలమైన పార్టీలో ఉన్న శూన్యతను, విభేదాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఆయా సామాజికవర్గాలు, విభిన్న రంగాల్లోని నిష్ణాతులపై వలవేసి పట్టుకొని వారిని రాజకీయాలవైపు నడపడంలో సక్సెస్ అవుతున్నారు.ప్రధానంగా దిగువ మధ్యతరగతి, అట్టడుగు వర్గాల్లో కేడర్‌ను,యువత, విద్యార్థులను తమ పార్టీ విధానాలవైపు అనుకూలంగా మార్చడంలోనూ తద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు ఉన్నవారిని లీడర్లుగా తయారుచేసి ఎన్నికలనాటికి బలమైనశక్తులుగా వారిని తీర్చిదిద్దుతున్నారు.అన్నిటికంటేముఖ్యంగా ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీల వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రజాసమస్యలపై పోరాటం చేయడంలో సఫలీకృతమవుతుంది ఆమ్ ఆద్మీ. ముఖ్యమంత్రి అభ్యర్థులను సైతం జనం నుండే ఎంపిక చేసే కార్యక్రమం చేపట్టడంతో విశేష ఆదరణ లభిస్తుంది. సామాన్య కుటుంబాలకు ఏమి అవసరమో కరెక్ట్‌గా గుర్తించి వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి విస్తృత ప్రచారంగా చేయడంలో ఆమ్ ఆద్మీ పక్కగా వ్యవహరిస్తోంది. తెలుగు నాట ఏర్పడిన, ఏర్పడుతున్న పార్టీలకు బలమైన నేపథ్యమే ఉంటూ వస్తుంది. ఆయా పార్టీలు అధినేతలు బలమైన సామాజికవర్గ నేతలుకావడం, మీడియా దన్ను, ఆర్థిక వనరులు బలంగా ఉన్నా ప్రజాబలం గెలుచుకోవడంలో ముందుచూపు లేకపోవడమే ప్రధానలోపంగా కనిపిస్తుంది. అధికారంలో ఉన్న పార్టీలతోపాటు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలపై ఉన్న అవినీతి ఆరోపణలు, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలపై పోరాటం చేసే తెగువ లేకపోవడం, క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని గుర్తించకపోవడంతో మెరుగైన ఫలితాలను అందుకోలేకపోతున్నాయి.పోరాడితే పోయేదేమి లేదు. బానిససంకెళ్లు తప్ప అనే వాక్కుని తెలుగునాట పార్టీలు ఆచరించనంత కాలం భూమి గుండ్రంగా తిరిగినట్లు తెలుగునాటే ఇక్కడ ప్రాంతీయపార్టీలుఇక్కడే తిరిగి కాలక్రమేణావాటి ఉనికికూడా కోల్పోయే ప్రమాదంఉంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# నిరుపేద విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన పథకం వరం

**బాపట్ల, నవంబర్30, ప్రభాతవార్త:**


పేద విద్యార్థులకు మంచి భవిష్యత్ కల్పించాలనే లక్ష్యంతో జగనన్న విద్యాదీవెన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుందని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు.స్థానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్న విద్యాదీవెన నాల్గవ త్రైమాసిక నగదు చెక్కును పంపిణి కార్య క్రమాన్ని బుధవారం లాంచనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు ఉన్నత స్దాయికి ఎదగడానికి ప్రభుత్వం ఎన్నో అవకాశాలు



జగనన్న విద్యాదీవెన నగదు చెక్కులను పంపిణి చేస్తున్న మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి,జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

కల్పిస్తుందన్నారు. ప్రభుత ్వం కల్పించే అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకుని బాగా చదుకోవాలన్నారు.విద్యార్దుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటుందన్నారు.విద్య ప్రాధాన్యతను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తించారన్నారు. విద్యార్థుల చదువులు తల్లిద ండ్రులకు భారం కాకుండా భోధన రుసుములు పదకాన్ని విసృతం చేశారన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్హులనే విద్యార్థులందరికి భోధన రుసుములు చెల్లిస్తున్నారన్నారు.విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో సిఎం నిబద్దదతో పనిచేసి ఈ పధకాన్ని ప్రారంబించారన్నారు.విద్యార్థులకు గతంలో రావల్సి న బోధన రుసుములను సైతం మంజూరు చేసిందన్నారు.నాడు నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నారు.విద్యార్దులు అహ్లాదకరమైన వాతావరణంలో చక్కగా చదువుకునే విధంగా పాఠశాలలను రూపొందిస్తున్నారన్నారు.జగనన్న విద్యాదీవెన కింద బాపట్ల నియోజకవర్గంలోని విద్యార్థులకు రూ.3 కోట్లు రావడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులందరికి రాష్ట్ర ప్రభుత్వం నాల్గవ త్రైమాసిక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, ముస్లీం, క్రిష్టియన్, మైనార్టీ, కాపు సామాజిక వర్గాల్లోని 34,159 మంది విద్యార్దులకు రూ.24.44 కోట్లు నగదు వారి తల్లుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్‌లైన్ ద్వారా బటన్ నోక్కి జమచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి బి.కల్పన,వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్ధులు,తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వార్త



అన్నమయ్య జిల్లా మదనపల్లిలో 'జగనన్న విద్యాదీవెన' కార్యక్రమంలో విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందిస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

# పిల్లలకు మంచి చదువు అందించాలని సిఎం నిరంతర కృషి

**గుంటూరు, నవంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** జూలై-సెప్టెంబర్ 2022 త్రైమాసికానికి 11.02 లక్షల మంది విద్యార్థులకు రూ.694 కోట్లన అన్నమయ్య జిల్లా మదనపల్లిలోబటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేసినసిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్‌శంకరన్ హాలు నుంచి జిల్లా కలెక్టర్

**-'జగనన్న విద్యాదీవెన' కార్యక్రమలో గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

ఎం.వేణుగోపాల్‌ఎడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ప్రభుత్వ విప్ , శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెలే ్యలు షేక్ మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధరరావు,సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గనిక ఝాన్సీరాణి,తదితరులు వీక్షించారు.



బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన 'జగనన్న విద్యాదీవెన' కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,చిత్రంలోజడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ప్రజాప్రతినిధులు



ఈసందర భ్ంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిమాట్లాడారు.. రాష్ట్ర ముఖ ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలంగా నమ్మే రంగం విద్యారంగమన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు స్కూళ్లలో మౌలిక వసరతులు, మంచినీరు వంటివి ఏర్పాటు చేశారన్నారు.. పిల్లలకు మంచి చదువు అందించాలని నిరంతరం సిఎం కృషిచేస్తున్నారన్నారు. జగనన్న విద్యాదీవెన కింద జిల్లాలోని 40,059 మంది విద్యార్థులకు రూ.30.03 కోట్ల నిధులను సిఎం జగన్‌మోహన్‌రెడి ్డ ఇవాళ బటన్ నొక్కి నేరుగావిద్యార్థుల తల్లల ఖాతాల్లో జమచేయటం జరుగుతుదన్నారు. విద్యార్థులు ఈ పూర్తిఫీజు రీయంబర్స్‌మెంట్‌ను సక్రమంగా వినియోగించుకుని వారి భవిష్యత్‌కుబంగారు బాట వేసుకోవాలన్నారు.



కారుణ్య నియామకాల ద్వారా అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

(గుంటూరు- ప్రభాతవార్త ప్రతినిధి)

# నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కెఎస్ జవహర్ రెడ్డి

**విజయవాడ, నవంబరు 29, ప్రభాతవార్త :**

నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బుధవారం కెఎస్ జవహర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వెలగపూడి సచివాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు విఎస్ దివాకర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, రాష్ట్ర అద్యక్షులు, భూపతిరాజు రవీంద్రరాజు తదితరులు కలిసి పుష్పగుచ్చములతో సత్కరించారు.



# రికార్డు స్థాయిలో పెరిగిన పానకాల నరసింహాస్వామి వారి ఆదాయం

**మంగళగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త :** నగరంలో వేంచేసిన ఉన్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహాస్వామి,పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భక్తులు కార్తీక మాసం సందర్భంగా సమరి ్పంచిన మొక్కుబడులు,హుండీల కానుకలను బుధవారం తెరిచి లెక్కించారు.ఎగువ సన్నిధి శ్రీ పానకాల స్వామి వారి ఆలయానికి రూ.10,62,128,దిగువసన్నిధి రూ.9,46,305, శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి రూ.38,165,అన్నదానం నిమిత్తం రూ.17,303 మొత్తం రూ.20,63,871 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ అన్నపరెడ్డి రామకోటిరెడ్డి ్డ తెలిపారు.సదరు హుండీల ద్వారా అమెరికన్ డాలర్ 1, బంగారం 17గ్రాములు,వెండి 375గ్రాములు భక్తు లు కానుకల రూపంలో సమర్పించినట్లు చెప్పారు.హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని కాజా గ్రూప్ దేవస్థానాల కార్యనిర్వాహణ అధికారి వెంకటరెడ్డి పర్యవేక్షించారు.

# యార్డుకు 31వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,నవంబర్ 30,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 31,258 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 31,544 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 11,505 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 25,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.16,000నుంచి 25,500 వరకు, 273 నంబర్ రకం రూ.18,000 నుంచి రూ.24,000 వరకు, 341 నంబర్ రకం రూ.14,500 నుంచి 25,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.23,500వరకు, బాడిగ రూ.16,000 నుంచి 27,000వరకు,తాలురకం రూ.4,500 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

# వివా ఫీట్ ఇండియా 4కే పరుగు

**పెదకాకాని,నవబంర్30,ప్రభాతవార్త:** వివా విద్యార్థులకు ఆజాది కా అమృత్ మహోత్సవ్ వేండుకలలో భాగంగా క్రీడా విభాగం ఆధ్వర్యంలో ఫిట్ ఇండాయా4కే నాలుగు కిలో మీటర్ల క్రాస్ కంట్రీపరుగు పందెం నిర్వహించారు. వివా ప్రాంగణం నుండి గోళ్లమూడి



గ్రామం మీదుగా సాగిన ఈపరుగు,మార్గ మధ్యంలో ఏర్పాటు చేసిన అవాంతరాలను అధిగమించి విద్యార్థులు ఈపరుగునుకొనసాగించారు.వివా ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్ ఎల్‌టి కమాండర్ కె.శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ చదలవాడ సరళ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద నివారణ చర్యలతో మంచి ఫలితాలు

**బాపట్లరూరల్,నవంబర్30,ప్రభాతవార్త:**రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ తీసుకుంటున్న చర్యల వలన జిల్లాలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని గుంటూరు రెంజ్ డిఐజి తివిక్రమ్‌వర్మ తెలిపారు.బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం డిఐజి వార్షిక తనీఖీలు నిర్వహించారు.తొలుత సిబ్బంది నుంచి డిఐజి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న కేసు డైరీలను,రికార్డులను పరిశీలించారు.ఈ

**-దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

**-రూరల్ పోలీసు స్టేషన్‌లో వార్షిక తనీఖీలు**

**-గుంటూరు రెంజ్ డిఐజి తివిక్రమ్ వర్మ**

సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక తనీకీలలో బాగంగా రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనీకి చేయడం జరిగిందన్నారు .విచారణ ధశలో ఉన్న లాంగ్ పెండ్డింగ్ కేసుల గురించి గ్రేవ్ కేసుల గురించి,సర్కిల్ కార్యాలయంలో నిర్వహించే రికార్డులను,ఇతర క్రైమ్ రికార్డులను తనీకీ చేయడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలు సత్పలితాలు ఇస్తున్నాయన్నారు. గత మూడు నెలలుగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల వలన మరణించిన వారి సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు.అదే విధంగా హైవే మోబైల్ వాహనాలకు జిపిఎస్ అమర్చి వారు ఏ ప్రదేశాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారో అనే విషయాన్ని స్వయంగా మానటరింగ్ చేస్తున్నామ న్నారు. దీని వలన కూడా హైవేలలో రోడ్డు ప్రమాదాలు తగ్గ ించ కలిగామ న్నారు.విచారణ దశలో ఉన్న ఫోక్సో కేసులను ప్రత్యేకంగా రివ్యూ చేయడం జరుగుతుందన్నారు.దర్యాప్తు లో ఉన్నకేసులలో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని అదికారులను అదేశించారు.అదే విధంగా గ్రేవ్ కేసులు,ప్రాపర్టి,హత్య కేసులల్లో విచారణ అ ధికారి దర్యాప్తు సరైన పద్దతిలో జరిగిందా లేదా అనే విషయాలను చర్చించి అదికారులకు సూచనలు చేయడం జరిగిందన్నారు.రౌడీషీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చిన్నచిన్న గొడవలు,భూతగాదాలు,వర్గ విబేధాలు,వాటిపై కేసులు నమోదైతే వాటిలో పిర్యాది,ముద్దాయిల పై నిఘా ఉంచాలన్నారు.ఇటువంటి చిన్నచిన్న కేసులలోనే తీవ్రమైన హత్యా కేసులుగా మారే అవకాశం ఉందన్నారు.సస్పెక్ట్,రౌడీల పై ప్రత్యేక నిఘా ఉంచిరాబోయే రోజుల్లో వారు ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం రూరల్ సరి ్కల్ కార్యాలయ అవరణలో మొక్కలు నాటి పరిసరాలు పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వకుల్ జిందాల్,అడిషనల్ ఎస్పీ పి.మహేష్,డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు,జిల్లా ఎస్బీ ఇన్ ్స పెక్టర్‌కె.శ్రీనివాస్,రూరల్ సిఐ జి.వేణుగోపాల్‌రెడ్డి,రూరల్ ఎస్ఐలు వెంకటప్రసాద్,పున్నారావు,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.



రూరల్ పోలీసు స్టేషన్‌లో వార్షిక తనీకీ నిర్వహిస్తున్న డిఐజి తివిక్రమ్‌వర్మ

# ప్రతి ఇంటికి సంక్షేమం

**: మంత్రి అంబటి**

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :**

ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ సాయం అందుతుందన్నారు. అన్నివర్గాలకు ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మంత్రి అంబటి

అండగా ఉంటుందన్నారు. గృహిణులు, విద్యార్థులు, వికలాంగులకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల నిధులతో సి.సి.రోడ్లు, మురుగు కాలువలు, వీధి లైన్ల ఏర్పాటు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, అచ్యుత శివప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, బండి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకే వైకాపా ప్రాధాన్యం

**ఎ కొండూరు, నవంబరు 30, ప్రభాత"వార్త" :**రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాదాన్యత ఇచ్చి వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. ఎ కొండూరు మండలం కంబంపాడు గ్రామంలో సెగ్మెంట్-2 పరిధిలో బుధవారం ఎమ్మెల్యే రక్షణనిధి, అధికారులతో, పార్టీశ్రేణుల తో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ కంభంపాడు-2 సెగ్మెంట్‌లో సుమారు రూ.10కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు, గత ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన సిసి రహదారు లు పల్లంగా ఉండటంతో డ్రైన్‌ల వ్యవస్థ సరిగా లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్, సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, వైస్ ఎంపిపి గుంటక శివారెడ్డి, చిమట రామకృష్ణ (రేజా), జాలా ముత్తు, దాసరి సతీష్, వైసిపి రాష్ట్ర నాయకుడు నరెడ్ల వీరారెడ్డి, వైసిపి మండల యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు (తిరువూరు) ఈ ఓపిఆర్‌డి రాధిక, తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ శోభన్‌బాబు, సచివాలయ కార్యదర్శి ఎస్‌కె రసూల్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి తిరువూరు ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి సిడిపివో సత్యవతి, మండల అగ్రికల్చర్ ఎస్‌కె టిప్పుసుల్తాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ లక్ష్మి, అధికారులు, వైసిపి ముఖ్య నేతలు పాల్గొనగా ఎస్సై రాజులపాటి అంకారావు, సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా బందోబస్తు నిర్వహించారు.


## వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు

ఆర్.సి.నెం.273/2022 తేది: 30-11-2022

టెండరు నోటీసు

వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు వారు మార్కెట్ యార్డు, గుంటూరు నందు ఏడు నెలల కాలమునకు కార్యాలయము ప్రక్కన గల షోడా కిళ్ళీ బంకు నిర్వహణ మరియు కార్యాలయము అవసరార్ధము కంప్యూటర్ కొనుగోలు నిమిత్తం టెండర్లు పిలవటమైనది.

టెండరు షెడ్యూల్ ఇచ్చుతేది : ది.02-12-2022 నుంచి ది.08-12-2022 సాయంత్రము గం.5.00 వరకు

టెండరు దాఖలు తేది : ది.09-12-2022 గురువారము ఉదయము గం.10.30 నుంచి మధ్యాహ్నం గం.1.00 వరకు

టెండరు తెరచు తేది : ది.09-12-2022 గురువారము మధ్యాహనం గం.3.00లకు

ఇతర వివరములకు మరియు టెండరు షెడ్యూళ్లకు కార్యాలయపు పనివేళలలో సంప్రదించవలెను.

సం.---
అధ్యక్షులు
వ్యవసాయ మార్కెట్ కమిటి
గుంటూరు

సం...
ఉన్నత శ్రేణి కార్యదర్శి
వ్యవసాయ మార్కెట్ కమిటి
గుంటూరు

# సీఎస్ జవహర్‌రెడ్డికి అభినందనలు



**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** ఎపి ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కెఎస్ జవహర్‌రెడ్డిని సాక్షి శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్తి విద్యార్థి, రాష్ట్ర ఓసీ యూత్ అధ్యక్షుడు గోగిరెడ్డి గోవిందరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన గోవిందరెడ్డి సీఎస్‌న్ కలిసినట్లు చెప్పారు. జవహర్‌రెడ్డి మంచి అధికారి అని, ఆయన ఎక్కడ పనిచేసినా ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చే విధంగా పనిచేస్తారనే నమ్మకం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని కింది స్థాయికి తీసుకెళ్ళే విధంగా కింది స్థాయి అధికారులను ఎప్పటికప్పుడు గైడ్ చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్ళీ వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని గోవిందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్మోహనరెడ్డి ప్రతి పేద కుటుంబానికి లబ్ది చేకూరే విధంగా చేశారని, ప్రజలు తప్పనిసరిగా జగన్‌కే మళ్ళీ పట్టం గడతారని గోవిందరెడ్డి చెప్పారు.

# ప్రతి ఒక్కరూ లక్ష్యాలను చేరాల్సిందే!

**- మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటనారాయణ**



**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** జగనన్న కాలనీల్లో నూరుశాతం ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా లబ్దిదారులను చైతన్య పరచాల్సి బాధ్యత నోడల్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లదేనని జగనన్న కాలనీ ప్రత్యేకాధికారి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే కొంత మంది లబ్దిదారులకు అవసరమైన మెటీరిల్ ఇవ్వడం జరిగిందని, మెటీరియల్ తీసుకొన్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చూడాలన్నారు. శనివారానికి కల్లా ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాల్సిందేనన్నారు. మొత్తం 3,805ఇంటి నిర్మాణాలు చేపట్టాల్సిందేనన్నారు. శనివారం నాటికి 90గృహాలను బేస్‌మట్టం స్థాయికి తీసుకెళ్ళాలని వారికి టార్గెట్లను ఇచ్చారు. మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు చేపట్టేవారికి ఉచితంగా ఇసుక ఇస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలు సరిపోకపోయినట్లయితే డ్వాక్రా సంఘంలో సభ్యులై ఉన్నట్లయితే రుణంగా రూ.35వేలు ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో గృహనిర్మాణశాఖ డిఇ డిఎన్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నందినికి రిలీఫ్ ఉత్తర్వులను అందజేత



**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** ఇటీవల హత్యకు గురైన అంజి బర్నబాస్ భార్య నందినికి రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద పోస్టుమార్టం అనంతరం అందజేయాల్సిన రిలీఫ్‌కు సంబంధించిన ఉత్తర్వులను బుధవారం నందికి అందజేశారు. మరో రెండు మూడు రోజుల్లో నందిని బ్యాంకు ఖాతాకు నేరుగా ఈ నగదు జమ అవుతుందని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్ తెలిపారు. రూ.4,12,500లను జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

# చదువు ఆగకూడదనే జగనన్న విద్యాదీవెన

**- మండల పరిషత్ అధ్యక్షురాలు పద్మలీల**



**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి చేస్తే, ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మరో రెండడుగులు ముందుకేసి జగనన్న విద్యా దీవెనను అమలు చేస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల అన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను తు.చ తప్పకుండా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డికే దక్కుతుందన్నారు. పేద విద్యార్థుల చదువు ఆగకూడదనేదే సీఎం ధ్యేయమన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో నాల్గవ విడత జగనన్న విద్యా దీవెన పథకాన్ని ప్రారంభించారు. విద్యావిధానంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు విద్యను నిర్లక్ష్యం చేశారన్నారు. పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులను కల్పించి కార్పోరేట్ తరహాలో విద్యను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలని కోరారు. పిల్లలను పనిలోకి పంపినా, పనిలో పెట్టుకొన్నా శిక్షార్హులవుతారన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి డి.వందనం మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని విద్యార్థులకు రూ.3,89,09,491 విద్యాదీవెన కింద విడుదల చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు బ్యాంకు ఖాతాల్లో నేరుగా చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, జగనన్న కాలనీల ప్రత్యేకాధికారి వెంకటనారాయణ,డాక్టర్ జెపి వెంకటేశ్వర్లు, డాక్టర్ వివి ఆర్‌బాబు,బి.శారదారాణి పాల్గొన్నారు.

# జగనన్న గోరుముద్ద పక్కాగా అమలు చేయాలి

**- మండల విద్యాశాఖాధికారి శోభాచంద్**



**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం జగనన్న గోరుముద్దను అమలు చేస్తుందన్నారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో నూరుశాతం పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పట్టణంలోని 5వ వార్డు మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం తనిఖీ చేశారు. ప్రభుత్వం నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి, శుచిగా ఆహారపదార్ధాలను తయారు చేసి అందజేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వివి రాఘవరావు, సిఆర్పీలు దేవరపల్లి దాసు, గోవర్ధని తదితరులున్నారు.

# గొట్టిపాటి స్వామినాయుడుకు ఘనసత్కారం



**తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని పెమ్మసాని థియేటర్లో సంవత్సరం పాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలలో భాగంగా సోమవారం నుండి శుక్రవారం వరకు నేడు బుధవారం వారసత్వం చిత్రం ప్రదర్శింపబడినిది. ప్రేక్షకులు షుమారు 250మందిపైగా హాజరయ్యారు. శత జయంతి సత్కారాల పండుగ రోజుకొక కళాకారునికి సత్కారం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రంగస్థల సీనియర్ కళాకారులు, కళారాధకులు, గొట్టిపాటి స్వామినాయుడు బిఎస్‌ఎన్‌ఎల్ విశ్రాంత ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కావూరి సాంబశివుడు, సుంకర శ్రీనివాసరావు, బల్లి వసంతరావు, నన్నపనేని శ్రీనివాసరావు, షేక్ జున్ను, మైలా శివశంకరరావులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, మందరపు శ్రావణ్, నల్లూరి శ్రీనివాస్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమం అభివృద్ధి

**కర్లపాలెం,నవంబర్30,ప్రభాతవార్త:** కుల,మత పార్టీలకతీతంగా అన్నివర్గాల సంక్షేమం,అభివృద్ధి అందజేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని మాజీ డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి అన్నారు. కర్లపాలెం మండల నర్రావారిపాలెం పంచాయితీలో గడప గడపకు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కోనాకు పంచాయితి ప్రజలు పూలమాలలు,బాణా సంచారాతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కోనా మాట్లాడుతూ నల్లవారిపాలెం పంచాయితీకి రూ.50 లక్షలతోనూతన మంచినీటి ట్యాంకునుమంజూరు చేశామన్నారు. అదే విధంగా నూతన విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.కట్టవాద గ్రామంలో ఉన్న ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలగా నాడునేడు కింద పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరారన్నారు.నర్రావారిపాలెం ఎస్టీ కాలనీలో కమ్యూనీటిభవనం,తుఫాన్ షెల్టర్ ఏర్పాటు,ఎస్సీలకు స్మశానవాటిక కావాలని కాలనీ వాసులు సమస్యలనుఅయన దృష్టితి తీసుకువచ్చారు.సమస్యలను విన్న కోనా స్పందించి సమస్యల పరిష్కార దిశగా చర్యలుచెపట్టడంజరుగుతుందన్నారు. కట్టావాద గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న కోనారఘుపతిని ప్రజలు పూలమాలలతో స్వాగతం పలికారు.గ్రామంలో కార్యక్రమం విజయవంతం కావాలని దైవ సేవకులుపాస్టర్ డేవిడ్ ప్రార్థన చేసి బైబిల్‌ను కోనా రఘుపతికి బహుకరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి,పారీ కన్వీనర్ సీతారామిరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు ఎల్లావుల ఏడుకొండలు,వైసిపి నాయకులు మార్పు బెనర్జీ,సర్పంచ్‌లు అదాం శ్రీనివాసరెడ్డి,కరుణకుమారి,ఎంపిటీసిలు సుబ్బారావు,బుల్లియ్య,నాయకులు పెద్దబ్బాయి, తాండ్ర సాంబశివరావు, చీరాల సత్యనారాయణరెడ్డి,నాగేశ్వరరెడ్డి,లోకేషన్‌రెడ్డి,డ్వాక్రా మహిళలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



మాజీ డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతిని పూలమాలలు,దుశ్శాలువాలతో సన్మానిస్తున్న కట్టావాద గ్రామ ప్రజలు

# అధికారులు తప్పని సరిగా ఆదాయపన్నును చెల్లించాలి



**బాపట్ల,నవంబర్30,ప్రభాతవార్త:** అధాయ పన్నుశాఖ నిభందనలను అతిక్రమించకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధాయపన్నుశాఖ ఉప కమీషనర్ పి.ప్రేమ్‌కుమార్ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అధికారులతో పిడిఎస్ పై శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు తప్పనిసరిగా అధాయ పన్ను,టిడిఎస్ క్లైమ్ చేయాలన్నారు.జిల్లా అధికారులు ట్యాన్ నెంబర్‌ను తీసుకోవాలన్నారు.ఉద్యోగులకు సంబందించిన అధాయ పన్ను నెలవారిగా జమచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిఎస కమీషనర్ మేఘనా చౌదరి,అదనపు కమీషనర్ కె.శ్రీనివాసులు,బాపట్ల జిల్లా ట్రెజరరీ అధికారి కామేశ్వరీ,అసిస్టెంట్ ట్రెజరీ అధికారి అనురాధా,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ఇదేం కర్మ మనకి... కార్యక్రమం ప్రారంభం



**మంగళగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త :** తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇదేం కర్మ మనకి...కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జగన్ పరిపాలన మేము చూశాం అందుకే సాక్షాత్తు ఇదేం కర్మ మనకి అని కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.గడపగడపకు వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకుంటామని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆ సమస్యలను యుద్ధప్రాతిపదికన నెరవేరుస్తామని గత ఎన్నికల్లో చంద్రబాబు గెలిచి ఉంటే రాష్ట్రం పరిస్థితి వేరేలా ఉండేదని అన్నారు.రాష్ట్రానికి జగన్ వల్లే ఈ కర్మ పట్టిందని ఈ జగనోరా వైరస్ పోవాలనే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.బాబాయిని చంపింది అబ్బాయి గతంలో తిరుపతిలో మేము ప్రయాణం చేశాం జగన్ ఎందుకు రాలేదని అన్నారు.అమరావతి విషయంలో తెలుగుదేశం పార్టీ చాలా క్లియర్‌గా ఉందని పరిపాలన ఇక్కడే ఉండాలి.అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి అది మేము చేసి చూపించామన్నారు.గతంలో అనేక పరిశ్రమలు తీసుకొచ్చాం భారతదేశంలోని అతిపెద్ద డేటా కంపెనీ విశాఖ తీసుకొచ్చామని అన్నారు.ఈ రోజు వీరి చేతకానితనం వల్ల మహారాష్ట్రకు వెళ్ళి పోయిందన్నారు.ఈరోజు కులమత ద్వేషాలు రెచ్చగొట్టి జగన్మోహనరెడ్డి రాజకీయ లబ్ది పొందుతున్నారన్నారు.వైజాగ్‌లో ఏమి అభివృద్ధి చేశారు ఉన్న కొండలు దోచేశారని పేద ప్రజల ఇళ్ళను మేము కొట్టించుకునే బ్యాచ్ కాదు కొట్టే బ్యాచ్ వైసిపి గుర్తు పెట్టుకోవాలన్నారు.కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు,ప్రధాన కార్యదర్శి దారా దాసు,పోతినేని శ్రీనివాసరావు,సత్యనారాయణ,ఓలేటి రాము,తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు,టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు,ఇట్టా భాస్కర్,ఇట్టా పెంచలయ్య,అన్నెం కుసుమ,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీల్లో తాడేపల్లి చిత్రకారుడి ప్రతిభ

**తాడేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ తాడేపల్లి పట్టణం నులకపేటకు చెందిన గర్నెపూడి కళ్యాణ్ ఆర్టిస్ట్‌గా మరోసారి గుర్తింపు సాధించారు.ఇటీవల కోనసీమ జిల్లా అమలాపురంకు చెందిన క్రియేటివ్ హార్ట్స్ వారి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ కాత్రేనికోన సప్తమ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన నమామి వేదమాతరం ఆన్‌లైన్ కాంపిటీషన్ జరిగింది.ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుండి 250మంది చిత్రకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.అలాగే తాడేపల్లి నులకపేటకు చెందిన గర్నెపూడి కళ్యాణ్‌కుమార్ కూడా ఈ పోటీల్లో పాల్గొన్నాడు.ఇక ఈ రోజు ప్రకటించిన విజేతల లిస్ట్‌లో కళ్యాణ్ కూడా "గ్రేట్ క్రియేటివ్ ఆర్టిస్ట్ " అవార్డుకు ఎంపికైనట్లు పోటీల నిర్వాహక సంస్థ క్రియేటివ్ హార్ట్స్ వారి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ప్రకటించినట్లు,అలాగే గ్రేట్ క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డు యొక్క సర్టిఫికేట్ తన ఈ-మెయిల్‌కి పంపినట్లు కళ్యాణ్ తెలిపారు.తాను వేసిన రాధాకృష్ణుల పెయింటింగ్‌కు 77మంది విజేతలల్లో 23వ స్థానం రావడానికి చాలా ఆనందంగా ఉందని కళ్యాణ్ అన్నారు.అయితే ప్రశంసాపత్రం అన్‌లైన్‌లో అందజేయడం జరిగిందని కళ్యాణ్ తెలిపారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన డొక్కా మాణిక్యవరప్రసాద్‌కు ఘన సన్మానం



**మంగళగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షునిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను ఎంఈఎఫ్ ఎమ్మార్పిఎస్ నాయకులు బుధవారం 11గంటలకు ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువాతో మాదిగ ఉద్యోగుల జాతీయ ప్రధాన కార్యదర్శి ఇందుపల్లి రామారావు ఎంవిఎఫ్ సీనయర్ నాయకులు మల్లవరపు రామూర్తి,హిందూ కళాశాల లెక్చరర్ గరికపాటి రమేష్ అలాగే ఎమ్మార్పి ఎస్ కుక్కమళ్ళ శేషు మాదిగ తదితరులు ఘనంగా ఆయన కార్యాలయం సన్మానించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 2024సాధారణ ఎలక్షన్లలో మాదిగలకు 17అసెంబ్లీ స్థానాలను ఎంపి స్థానాలను నాలుగింటిని మాదిగలకు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్‌ను ఒప్పించి మాదిగలకు సంక్షేమ రంగాల్లో అభివృద్ధిలో సీట్లతో పాటు అభివృద్ధిలో మీరు సహాయపడాలని కోరారు.

# జగనన్న విద్యాదీవెన చెక్కు అందజేత



**తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త :** పేద విద్యార్థులు ఉన్నత చదువుల చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాల్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. బుధవారం రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జగనన్న విద్యాదీవెన పథకం క్రింద విద్యార్థులకు జులై, సెప్టెంబర్ త్రైమాసికం నిధులను విడుల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 5,411మంది విద్యార్థులకు రూ.3.7కోట్లు అందించామన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల చదువు గురించి ఎప్పకటిపుడు వాకబు చేస్తుండాలని, తాను కూడా ఇక నుండి ప్రతి 3నెలల కోసారి పేరెంట్స్‌తో లైవ్‌లో మాట్లాడి వారిని పిల్లల చదువుల్లో భాగస్వాములను చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1.02లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.694కోట్లు జమ చేసిందన్నారు. రాబోవు పది సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌ను విద్యా రాష్ట్రంగా మారుస్తామన్నారు. ఆర్థిక స్తోమత లేక ఏ విద్యార్థి ఉన్నత చదవులకు దూరం కాకూడదని, తల్లిదండ్రులపై భారం పడకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ సయ్యద్ ఖాలేదా నసీం, మండల అధ్యక్షులు చెన్నుబోయిన శ్రీనివాసరావు, కాళిదాసు వెంకటేశ్వరరావు, బూరెల దుర్గ, మన్నవ ప్రభాకర్, చుండూరి శాయి, ఐసిడిఎస్ పిడి గీతాంజలి, సాంఘీక, సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి లాయర్ గుమస్తాల సంఘ అధ్యక్షుడిగా లక్కరాజు మురళి



**తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త :** బుధవారం లాయర్ గుమస్తాల సాధారణ సమావేశంలో లక్కరాజు మురళీని అధ్యఓఉనిగా ఎంపిక చేశారు. కోర్టు ఆవరణలో జరిగిన లాయర్ గుమస్తాల సమావేశంలో తమ పాలక వర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వి. శామ్యూల్‌జాన్, కార్యదర్శిగా బసవయ్య, జాయింట్ సెక్రటరీగా బొనిగల దయాసాగర్, ట్రెజరర్‌గా యతీశ్వర గుప్తా, ఎన్నికయ్యారు. వీరితో కార్యవర్గ సభ్యులను నలుగురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు గుమస్తాలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ అందజేత



**తెనాలి, నవంబర్ 30, ప్రభాత వార్త :** మండల పరిధిలోని పెదరావూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి పేరిట మెటీరియల్ కానుకగా ఇచ్చినట్లు పెదరావూరు సర్పంచ్ కాకి రమాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.ప్రభాకరరావు, విద్యా కమిటీ ఛైర్మన్ దమ్ము అనూష, ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాల అదుపుకు పటిష్టమైన చర్యలు

**డిఐజి త్రివిక్రమ వర్మ**



**వేమూరు, నవంబర్ 30, ప్రభాత వార్త :** గుంటూరు రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాలలో నేరాల అదుపుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు రేంజి డిఐజి త్రివిక్రమ వర్మ తెలియజేశారు. బుధవారం వేమూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కొత్తగా రేపల్లె సబ్ డివిజన్ గాను వేమూరును సర్కిల్‌గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేమూరు సర్కిల్ పరిధిలో వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలుతో కూడిన సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. నూతనంగా ఏర్పడినటువంటి సబ్ డివిజన్, సర్కిల్ కార్యాలయకు సిబ్బందితో పాటు వసతులు కూడా సమకూర్చుతున్నట్లు తెలియజేశారు. రేంజ్ పరిధిలోని జిల్లాలలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, అదే విధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అందుకు సంబంధించి రోడ్ సేఫ్టీ విభాగాన్ని ఏర్పాటు చేసి పెట్రోలింగ్ వాహనాలు నడుపుతున్నామన్నారు. వాహనాలకు జిపిఎస్ సిస్టంను క్రోడీకరించడం జరిగిందని, దీని ద్వారా ఎప్పటికపుడు పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సెల్‌ఫోనుల ద్వారా వచ్చే లోన్‌యాప్‌లను, మెసేజ్‌లో వచ్చే లింకులను నమ్మి డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో నేరాల అదుపులోనే ఉన్నాయని, క్రైమ్ రేట్ తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా సచివాలయ మహిళ పోలీసులకు పలు సూచనలు ఇస్తూ మహిళల పట్లఅసభ్య ప్రవర్తన చేసే వారిపై ఎప్పటికపుడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు దిశా నిర్ధేం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆయనతో పాటు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డిఎస్పీ మురళీకృష్ణ, వేమూరు, చుండూరు సిఐలు కె.వెంకటేశ్వరరావు, కళ్యాణ్‌రాజ్, వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు, అమర్తలూరు ఎస్సైలు చౌడయ్య, శామ్యూల్, రాజీవ్, సురేష్, అనిల్‌కుమార్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అభివృద్ధి..సంక్షేమమే లక్ష్యంగా పాలన

**--ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**కొల్లిపర,నవంబరు 30 ప్రభాతవార్త:**

అభివృద్ధి..సంక్షేమం లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని చక్రాయపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.పింఛన్ అందుతుందా..వైఎస్సార్ చేయూత నగదు వచ్చిందా..వైఎస్సార్ ఆసరా ఎంత వచ్చింది..వైఎస్సార్ సున్నా వడ్డీ తీసుకున్నారా..అంటూ చక్రాయపాలెం గ్రామంలో గడప గడపకు తిరిగి శివకుమార్ ప్రజలతో మాట్లాడారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ నాడు పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి నవరత్నాల పథకాలను ప్రకటించి..ఇచ్చిన హామీలన్ని సీఎం అయిన తరువాత మూడేళ్ళలో నూరు శాతం అమలు చేసిన ఘనత వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తూ గడప గడపకు సంక్షేమాన్ని దరిచేరుస్తున్నట్లు చెప్పారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికీ వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు.నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పాటుపడుతున్నానని శివకుమార్ అన్నారు.రాష్ట్ర సర్కారు వల్ల ప్రతి కుటుంబానికి లక్షల్లో ప్రయోజనం కలిగిందని..,వారిలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు.గ్రామ సచివాలయ వలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని వివరించారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ చందు బాబూరావు,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్దార్ నాంచారయ్య,ఈఓపిఆర్‌డి సమతావాణి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,నాయకులు అడపాల నాగేశ్వరరావు,అవుతు పోతిరెడ్డి,రెడ్డిరౌతు వెంకటేశ్వరరావు,అవుతు నగేష్‌రెడ్డి,రెడ్డిరౌతు బాలరాజు,పసుపులేటి రమేష్,కఠారి హరీష్,పసుపులేటి చిన్నా,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

## : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** వైకాపా నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఇదేమి కర్మ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ అసెంబ్లీలో మాజీ సిఎం చంద్రబాబు చేసిన శపథాన్ని నెరవేర్చాలన్నారు. ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే



లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. క్లస్టర్, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించుకోవడం సంతోషమన్నారు. డిసెంబర్ 1 నుండి ఇంటింటికి వెళ్ళి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, కడియాల రమేష్, విశ్వేశ్వరరావు, బాలకోటిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఐవిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**నరసరావుపేట టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త :** హెచ్‌ఐవిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, హెచ్‌ఐవి సోకిన వ్యక్తుల పట్ల వివక్షత చూపరాదని ప్రజలకు కళాకారులు తెలియజేశారు. ఏపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నివారణ, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏంజల్ టాకీస్,



మార్కెట్ సెంటర్‌లలో వీధి నాటకం, పాటలను ప్రదర్శించారు. వ్యాధులపై అవగాహన కల్పించారు. ఏఆర్‌టి సెంటర్ ద్వారా ఉచితంగా మందులు ఇస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మధుసూదన్, ప్రాజెక్ట్ మేనేజర్ ఉదయ్‌రాజు, డైరెక్టర్ ఆనంద్‌బెంజిమెన్, బాబు, వాసవి, మేరీ, శివ పాల్గొన్నారు.

# జాతీయ బాలల సైన్స్ జిల్లాస్థాయి పోటీలు

**నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీలు జరిగాయి. జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటప్పయ్య పోటీలను ప్రారంభించారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ అధ్యక్షత వహించారు. ఎస్ఎస్ఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పిఎన్‌విడి మహేష్ సందేశాన్ని ఇచ్చారు. పోటీలలో 154 ప్రాజెక్ట్‌లను



విద్యార్థులు సమర్పించారు. విజేతలైన విద్యార్థులకు భాగ్యశ్రీ, కిషోర్, వీరనారాయణ, వేణుమాధవ్, శ్రీలక్ష్మి, గుప్తా, గంగాధర్, రాజశేఖర్, కోటేశ్వరరావు, గౌస్, అప్పారావు, వీరప్పయ్య, రఘురామ్‌లు బహుమతులను అందజేశారు.

# ఈశ్వర్ కళాశాలలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

**నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో దాదాసాహెబ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ - 2022 పోటీలు అటహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను గ్రామీణ ఎస్.ఐ. బాలనాగిరెడ్డి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, డైరెక్టర్ షరీఫ్, కార్యదర్శి కరీమ్ పాల్గొన్నారు. మొదటి రోజు మూడు మ్యాచ్‌లు జరిగాయి. సత్తెనపల్లి జట్టు ఎస్‌కెఆర్‌బిఆర్



కళాశాల జట్ల మధ్య పోటీ జరుగగా విజేతగా ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాల జట్టు నిలిచింది. రెండవ మ్యాచ్‌లో ఎస్‌జిపి జూనియర్ కళాశాల జట్టు, కృష్ణవేణి కళాశాల జట్ల మధ్య పోటీ జరిగింది. కృష్ణవేణి కళాశాల జట్టు పోటీలో విజేతగా నిలిచింది. మూడవ పోటీలో ఎస్ఎస్ఎన్ కళాశాల జట్టు, విశ్వసాయి జూనియర్ కళాశాల జట్లు పోటీ పడ్డాయి. విజేతగా ఎస్ఎస్ఎన్ కళాశాల జట్టు నిలిచింది.

# వందలాది మందితో షిర్డిసాయిబాబా మాలధారణ స్వాముల ఊరేగింపు

**రొంపిచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో బుధవారం శ్రీషిర్డిసాయిబాబా మాలధారణ స్వాములు ఊరేగింపు నిర్వహించారు. వారి వెంట వందలాది మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బాబాగుడి వరకు పూలజల్లులతో ఊరేగింపు కొనసాగింది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా సాయిబాబా భక్తులు 41 రోజులు దీక్ష వహించి ప్రతి రోజు పది గృహాలను సందర్శించి బాబా గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ కె.శ్రీధర్, బాబా భక్తులు పాల్గొన్నారు. స్వామి గుడి వద్ద వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# ప్రపంచ వికలాంగ దినోత్సవ ఆటల పోటీలు

**నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** పట్టణంలోని భవిత స్కూల్‌లో ప్రపంచ వికలాంగ దినోత్సవ ఆటల పోటీలను బుధవారం నిర్వహించారు. నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి, ఎ.వెంకట కృష్ణారావు, వీరవల్లి, అభిరామ్, కె.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ఆంజనేయులతో పాటు పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం నాయకులు కుంచాల స్వామి పోటీలను పర్యవేక్షించారు. విద్యార్థులకు పరుగు పోటీలు, చిత్రలేఖనం, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు జరిగాయి. హెచ్‌ఎం కె.పద్మజ, మేరీకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలకు అవసరమయ్యే పరికరాలను వీరవల్లి అభిరామ్ ఆర్థిక సహాయంతో అందజేశారు.

# వైభవంగా భగవద్గీత పారాయణం

**నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** పట్టణంలో అత్యంత వైభవంగా భగవద్గీత పారాయణం శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గణపతి సచిదానంద స్వామిజీ సహస్ర చంద్రదర్శన ప్రవక్త సంపూర్ణ భగవద్గీత పారాయణం జరగడం సంతోషకరమని వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి తెలిపారు. స్థానిక కపలవాయి విజయ్‌కుమార్ కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ మాట్లాడుతూ భగవద్గీతలోని 18 అద్యాయాలు పఠించామన్నారు. ప్రపంచంలో యుద్ధ వాతావరణం, ఆర్థికమాద్యం, ఒకే నెలలో రెండు గ్రహణాలు కావడంతో దేశానికి అరిష్టమని భావించి ప్రపంచ శాంతి కోసం పారాయణం నిర్వహించినట్లు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలియజేశారు.

# టిడిపి నాయకుని మృతికి డాక్టర్ చదలవాడ సంతాపం

**రొంపిచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని ఎడ్వర్డ్‌పేట గ్రామానికి చెందిన కె.రమేష్ బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. మృతుని తండ్రి సైదయ్య గతంలో గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. మృతుని తల్లి కామేశ్వరమ్మ జెడ్పీటీసీగా సేవలందించారు. ఈ సందర్భంగా డాక్టర్



అరవింద్‌బాబు మాట్లాడుతూ గ్రామ, మండల అభివృద్ధికి వారి కుటుంబం అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రమేష్ మృతి బాధాకరమన్నారు. మండలంలోని మునమాక గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కోనేటి శ్రీనివాసరావు మృతి నుండి కోలుకోక ముందే పార్టీని నడిపించే నాయకులలో రమేష్ వంటి వారిని కోల్పోవడం ఎంతో విచారకరమన్నారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఈ సందర్భంగా సానుభూతిని తెలియజేశారు.


# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,


### అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ల మధ్య తీవ్రస్థాయి వాదనలతో

# ముగిసిన కౌన్సిల్ సమావేశం

**చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త:** అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ల మధ్య తీవ్రస్థాయి వాదనలతో బుధవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. తొలుగ ఎజెండాలోని అన్ని అంశాలను ఆమోదించిన పిదప జరిగిన చర్చలో వైసిపి కౌన్సిలర్‌బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ తన వార్డులో జరిగిన పనిలో అవినీతి జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దానిపై ప్రతిపక్ష నాయకుడు గంగాశ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా అదికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం ప్రశ్నించడం జరిగిందని ఛైర్మన్‌కు తెలిపారు. 10వవార్డు పరిధిలోవాటర్ ప్లాంట్ నిర్మాణం జరిగినట్లు షుమారు దానికి రూ 1.67 లక్షలు నిధులు వెచ్చించినట్లు అదికారులు సమాచారం ఇచ్చారన్నారు. వాస్తవమేమిటో తెలియచేయా లని కమీషనర్‌ను కోరగా అక్కడ ఎటువంటి నిధులు ఖర్చుచేయలేదని తెలిపారు. ఈ విషయంపై బేరింగ్ మౌలాలి, గంగా శ్రీనివాసరావు మధ్య తీవ్రస్థాయిలో వాదోప



కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన ఛైర్మన్ షేక్ రఫాని

వాదనలు జరిగాయి. ఛైర్మన్ రఫాని కలుగచేసుకొని సర్దిచెప్పడంతో ఆ సమస్య సద్దుమణిగింది. అనంతరం టిడిపి కౌన్సిలర్ పాములపాటి శివకుమారి మాట్లాడుతూ 4 సంవత్సరాల క్రితం టిడిపి హయంలో నిర్మించిన టిడ్కో



గృహాలను ఇంకా ఎప్పటికి లబ్దిదారులకు అందచేస్తారని ప్రశ్నించారు. దానికి ఛైర్మన్ సమాధానం చెప్తూ డిసెంబర్ 15వ తేదీలోగా మొదటివిడతగా 2,500మందికి, మిగిలిన వారికి జనవరి నెలాఖరుకి అందచేయునున్నట్లు వివరించారు. వాటికి మౌళిక వసతులు కల్పించ డంకోసం ప్రయత్నం చేస్తున్నామని, అందువలనే లబ్దిదారులకు గృహాలు ఇవ్వడం ఆలస్యమైందని ఛైర్మన్ వివరించారు. ఆ వసతులు కల్పించటానికి మూడున్నర సంవత్సరాలు పట్టిందా అని ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రశ్నించారు. దీనిపై తిరిగి వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, పాములపాటి శివకుమారి, కొత్తకుమారిల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదనలు జరిగాయి. దీనిపై గంగా శ్రీనివాసరావు ఛైర్మన్ పోడియం వద్దకు వచ్చి వివరించే ప్రయత్నం చేశారు. దానికి వైసిపి కౌన్సిలర్లు ఇది పద్దతి కాదని, పోడియం వద్దకు కాకుండా తమ స్థానం నుంచే మాట్లాడాలిఅని అన్నారు. అనంతరం అదికార ప్రతిపక్ష కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో వ్యక్తిగత ధూషణలకు దిగే సమయాన్ని గమనించిన ఛైర్మన్ సమావేశాన్ని ముగించినట్లు తెలియచేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, మున్సిపల్ మేనేజర్, పారిశుధ్య అధికారులు, ఎఈలు పాల్గొన్నారు.

# 18మంది ముస్లిం మైనారిటి వారిని ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వటం అన్యాయం

## : టిడిపి కౌన్సిలర్లు

**చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త:** పట్టణంలోని చీరాల రోడ్డులో రోడ్డు మార్జిన్‌లో 40 సంవత్సరాలనుంచి నివసిస్తున్న 18 ముస్లిం మైనారిటి కుటుంబాలనుఉన్నపళంగా ఖాళీ చేయమని పురపాలక సంఘం అధికారులు నోటీసులు ఇవ్వటం దారుణమని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు ఆరోపించారు. కౌన్సిల్ సమావేశం అనంతరం కౌన్సిల్ హల్ బయట విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలన్నింటిని కౌన్సిల్ సమావేశంలోచర్చించాలని మేము అనుకుంటే, మేము మాట్లాడే ప్రతి ప్రజాసమస్యపై అధికార పార్టీ కౌన్సిలర్లు అడ్డుకుంటున్నారని, సరైన సమాధానం చెప్పటంలేదని, ఛైర్మన్‌సమాధానం చెప్పే సమయంలో కూడా వైసిపి కౌన్సిలర్లు పెద్దగా అరుస్తూ అడ్డుకుంటున్న సమయంలో ఛైర్మన్



సమావేశం వాయిదా వేయటంతో ప్రజా సమస్యలనుకౌన్సిల్‌లో అన్ని చర్చించలేకపోయామని వారు తెలిపారు. అందుకనే ఆ సమస్యలను మీడియాద్వారా కౌన్సిల్ సమావేశం అనంతరం కౌన్సిల్ హల్ దగ్గర తెలియచేస్తున్నామని వారు వివరించారు. చీరాల రోడ్‌లో ప్రైవేటు వ్యక్తులు వేసిన వెంచర్‌కు అనుకూలంగా అధికారపార్టీ వారు సహకరిస్తూ ఆ వెంచర్‌కు అడ్డుగా ఉన్న 18మందిముస్లిం మైనారిటి కుటుంబాలను మాత్రమే ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారని వివరించారు. అదేదారిలో చాలామంది ఇంకా రోడ్డు మార్జిన్‌లో నివసిస్తున్నా వారెవరికి నోటీలసులు ఇవ్వకుండా కేవలం ఆ వెంచర్‌కు ఎదురుగా ఉన్న వారికి మాత్రమే నోటీసులు ఇవ్వటంలో ఆర్దం ఏమిటో ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. అదే విధంగా జగనన్న కాలనీలోకూడా జరుగుతున్న అవకతవకలపై తాము కౌన్సిల్ సమావేశంలో చర్చిద్దామంటే ఆ అవకాశం కూడా వారివ్వలేదని అన్నారు. అయితే ఆక్కడేఉన్న మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ ఆ 18 కుటుంబాలు ఇంతవరకూ మున్సిపాలిటికి వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి చెప్పలేదని, వారు వస్తేవారికి సమాధానం చెప్తామని వివరించి వెళ్లిపోయారు. అనంతరం గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వారు మున్సిపాలిటికి వచ్చి పిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోకపోవటంతో మాజీమంత్రి ప్రత్తిపాటి వద్దకు రావటం జరిగిందన్నారు. స్పందించిన ప్రత్తిపాటి హైకోర్టునుంచి ఆ నివాసాలు ఖాళీ చేయించకుండా ఉండేందుకు స్టే తేవటంజరిగిందని వివరించారు. ఈ సమావేశంలో టిడిపి కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, కొత్తకుమారి, కె లక్ష్మి తిరుమల, రాయని హరిత, జంగా సుజాత, కంచర్ల కరుణ కుమారిలు పాల్గొన్నారు.

# కుక్కపల్లివారిపాలెంలో రీ సర్వేపై రైతులతో సమీక్ష

**చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త:** మండలంలోని కుక్కపల్లివారిపాలెం గ్రామంలో బుధవారం రైతులతో తహసిల్దార్ జి సుజాత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భూములు రీ సర్వే నిమిత్తం రైతులకు 9(2) నోటీసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అదికారులు.వార్డు రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సెక్రటరీలు, గ్రామ సేవకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర మహసభ పోస్టర్ ఆవిష్కరణ

**చిలకలూరిపేటటౌన్,నవంబర్30,ప్రభాతవార్త:** డిసెంబర్ 7,8 తేదీలలో ఒంగోలులో జరిగే ఏఐటియుసి అనుభంద సంస్ద ఎపి మున్సిపల్ వర్కర్స్ 4వ రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు తెలిపారు. అనంతరం మహసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ సమాజ అభివృద్దిలో, ప్రజారోగ్యంలో కీలకంగా వ్యవహరిస్తూ అమూల్యమైన సేవలు



అందించే పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్దీకరించాలని తెలిపారు. కార్మికులను క్రమబద్దీకరిస్తానని జపం చేసిన జగన్ అప్కాస్ పేరుతో ప్రతి నెల లక్షల రూపాయలు అప్కాస్ కంపెనీ వారికి 2 శాతం కమీషన్ ఇవ్వడంఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి చిన యోగయ్య, కొమరగిరి చెంచయ్య, నాయకులు జయరావు, పోతురాజు, నాగేశ్వరరావు, మార్తమ్మ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే పీఆర్కే

**వెల్దుర్తి, నవంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని శిరిగిరిపాడు-2 పంచాయతీ పరిధిలోని వజ్రాలపాడు, సేవా నాయక్ తండా, పాపిరెడ్డికుంట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే ఆయా గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వైసీపీ



ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఇందుకోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నారు. గొడవలకు దూరంగా ఉండి పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెద మల్లుస్వామి, అయ్యన్న, లచ్చిరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తమ ఫలితాలకై విద్యాజ్యోతి

**మాచర్ల, నవంబరు 30 ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకే ప్రభుత్వం ప్రభుత్వం జగనన్న విద్యాజ్యోతి పుస్తకం ప్రవేశపెట్టిందని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం జగనన్న విద్యాజ్యోతి పుస్తకాన్ని వారు ఆవిష్కరించి విద్యార్థినులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి విద్యార్థి చదువుకోవాలని,



డబ్బు లేక విద్యార్థి చదువు మధ్యలో నిలిచిపోకూడదనే సంకల్పంతో ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యకు ఎంతో కృషి చేస్తోందన్నారు. ఇందుకోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కోరారు. అనంతరం ప్రజాప్రతినిదులు, అధికారులను దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మలుస్వామి, వైసీపీ నేత శ్రీనివాసరావు, ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్, ఎంఈవో నాగయ్య, మున్సిపల్ కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాజ్యోతి పుస్తకాలు పంపిణీ

**విజయపురిసౌత్, నవంబరు 30 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం జగనన్న విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్‌ఎం లక్ష్మీ మాట్లాడుతూ పదో తరగతిలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాజ్యోతి పుస్తకం ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ పుస్తకంలో అన్ని సబ్జెక్టులకు సంబంధించి ఆన్‌ఇన్‌వన్ మెటీరియల్ ఉందన్నారు. ఈ



కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఆనందబాబు, విజయ్‌బాబు,కోటేశ్వరరావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# నేడు కృష్ణా జలాశయంలో చేపపిల్లల విడుదల

**విజయపురిసౌత్, నవంబరు 30 ప్రభాతవార్త:**

స్థానిక కృష్ణా జలాశయంలో శుక్రవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా చేపపిల్లలను విడుదల చేయనున్నారు. లాంచీ స్టేషన్ వద్ద ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నాలుగు లక్షల రవ్వ, బొచ్చ చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు ఎఫ్‌డీవో రఘుకిషోర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ ద్వారా మిషన్ ఫింగర్లింగ్ పథకం కింద ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ నూకరాజు ఉన్నారు.

# విద్య ద్వారానే ఉన్నత స్థానాలు

## న్యూటన్స్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి

**విజయపురిసౌత్, నవంబరు 30 ప్రభాతవార్త:** విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగడం సాధ్యమని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల మండలంలోని అలుగురాజుపల్లి వద్ద గల న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా



చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీనివాసరెడ్డిని విద్యార్థులు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణయాప్ మోసాలపై కళాజాత బృందం అవగాహన

**దుర్గి, నవంబర్ 30, ప్రభాతవార్త :** రుణయాప్ మోసాలపై కళాజాత బృందం అవగాహన కల్పించారు. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కర్నూల్ వారి సహకారంతో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మాచర్ల వారి ఆధ్వర్యంలో ఓబులేశునిపల్లెలో బ్యాకింగ్ పథకాలపై రాంబాబు కళాజాత బృందం పాటలు,



గేయాలు, కళల ద్వారా అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ మాదాసు రాజాబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ అందించే పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవాలని, సైబర్ నేరాలకు గురైనప్పుడు సైబర్ క్రైం టోల్ ఫ్రీ నెంబర్ 1930కు మూడ్రోజుల్లో తెలియచేయాలన్నారు. కళాజాత బృందం నిర్వహించిన పాటలు, గేయాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ ఏలూరి నాగరాజు, విఓఏ కవిత, కళాబృందం మాగులూరి రాంబాబు, మాగులూరి ప్రసాద్, పులిమెల భాస్కర్‌రావు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాదీవెన చెక్కు అందజేత

**చిలకలూరిపేట,నవంబర్30,ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న విద్యాదీవెన పథకమునకు సంబందించిన రూ4,31,86,572 కోట్ల చెక్కును బుధవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అందచేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటి సెల్ అధ్యక్షులు, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 24వ వార్డు కౌన్సిలర్ కరిముల్లా, యూసఫ్ ఆలీ, నసీమాబేగం, మీరాబి, కాజా భాను, రమణిబాయి, తదితరులు పాల్గొన్నారు.


**ESWAR COLLEGE OF ENGINEERING**
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU-K, Kakinada)
Kesanapalli(V), Narasaraopet(M)-522549, Ph 9885578652 9963634414
Website: www.eswarcollegeofengg.org
Coad:ESWR Admissions as per the AP state Govt. Rules.
Admission Notification for MBA & M.Tech

| Spot & CAT-B MBA | | Spot & CAT-B M.Tec SPECILIZATION |
|---|---|---|
| SPOT | [illegible] | [illegible] |
| | | PEED |
| CAT - B | [illegible] | CAD/CAM |
| | | CSE |

Applications are invited from eligible candidates for admission in category - B seats and SPOT admissions in MBA & M.Tech Courses for the Academic year 2022-23. Application form from can be ovtained from the website www.eswarcollegeofengg.org or @ office(9:30AM to 4:pm) Last date for submitting the filled in application along with copies of relevant cirtificates, in @free of cost. Admission will be as per AP Govt. Guidelines.
Dt:30-11-2022 Sd/-Principal

# 'వారసుడు' నుంచి ఫస్ట్ సింగిల్

దళపతి విజయ్, సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి క్రేజీ కాంబినేషన్‌లోభారీ అంచనాల మధ్య వారసుడు, వారిసుచిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. టైటిల్ అనౌన్స్‌మెంట్ నుంచి ఫస్ట్‌లుక్‌తో పాటు ఇతర పోస్టర్లు ఆకట్టుకుంటున్నాయి.. ఫస్ట్‌సింగిల్ రంజితమే తమిళ్‌లో చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. 75 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ చేసి సెనే ్సషనల్ అయ్యింది.. తెలుగు అభిమానులను ఆనందపరిచేవిధంగా మేకర్స్ రంజితమే పాట తెలుగు వెర్షన్‌ను విడుదల చేశారు.. థమన్ ఈ పాటను మాస్‌ఫుల్ ట్యాపింగ్ నంబర్‌గా స్కోర్ చేశారు. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం, అనురాగ్ కులకర్ణి, మానసి వోకల్స్ మాస్‌ని మెస్మరైజ్ చేశాయి.. ఈ పాటలో విజయ్ రష్మికల కెమిస్ట్రీ



చూడముచ్చటగా ఉంది.. ఈ అవుట్‌అండ్‌అవుట్ ఎంటర్‌టైనర్‌ను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా బ్యానర్స్‌పై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, పరమ్ వి.పొట్లూరి,పెరల్‌వి పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రభు, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుద, శ్రీకాంత్, షామ్, యోగిబాబు , సంగీత, సంయుక్త ఈసినిమాలో నటిస్తున్నారు. ఈచిత్రానికి వంశీ పైడిపల్లితోపాటు హరి అహిషోర్ సల్మాన్ కథను అదించారు.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది.

# అందరి మనసుల్లో గుర్తుండిపోయే మూవీగా నిలుస్తుంది

## -'గుర్తుందా శీతాకాలం' నిర్మాత చింతపల్లి రామారావు



చాలామంది తమ జీవితంలోసెటిల్ అయిన తర్వాత వెనక్కు తిరిగి చూసుకుంటే కొన్ని జ్ఞాపకాలను ఎప్పటికీ మరిచిపోరు.. ముఖ్యంగా టీనేజ్ కాలేజ్ తర్వాత వచ్చే యూత్‌లైఫ్‌లో జరిగే సంఘటనలు జీవితాంతం గుర్తుకువస్తూనే ఉంటాయి.. ఇలాంటి సంఘటనలు ప్రేక్షకులకుగుర్తుచేసే ఉద్దేశ్యంతో తెరకెక్కిన ఈచిత్రమే గుర్తుంతా శీతాకాలం.. చినబాబు ఎం. సుబ్బారెడ్డి సమర్పణలో వేదాక్షర ఫిల్మ్స్ నాగశేఖర్ మూవీస్ మరియు మణికంఠ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్లపై టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్ హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా. కావ్యశెట్టి , మేఘా ఆకాష్ , ప్రియదర్శి , సుహాసిని తదితరులు నటిస్తున్నారు.. కన్నడలో సక్సెస్‌ఫుల్ దర్శకుడు, మరియు నటుడైన నాగశేఖర్‌ను తెలుగుకి దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఈచిత్రాన్ని భావన రవి, నాగశేఖర్, రామారావు చింతపల్లి, ఎంఎస్ రెడ్డి, చినబాబు సంయుక్తంగా నిర్మించారు.. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 9న ప్రప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. మాది గుంటూరుజిల్లా. నాకు చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఇష్టం.. చిన్నపుడు చిరంజీవిగారి నెగటివ్ సినిమాలు తీసుకుని తెరమీద వేయటం అలాగే ఆ నెగిటివ్ ఫిల్మ్ షర్ట్ కిందా పెట్టి ఐరన్ చేస్తే షర్ట్‌మీద చిరంజీవి బొమ్మ పడేది ..ఇలా సినిమాపై ప్యాషన్ అనేది అపుడే ఏర్పడింది.. నా చదువంతా కూడ గవర్న మెంట్ హైస్కూల్, కాలేజ్‌లోనే చదివాను.. ఆ తర్వాత బెంగళూరు టాప్ టెన్‌లో కాలేజ్‌లో ఇంజనీరింగ్ చదివాక కన్‌స్ట్రక్షన్‌ఫీల్డ్‌లో ఉంటూ ఎలివేటర్స్ బిజినెస్‌లోరాణించి సినిమామీద మక్కువతో ఇండస్ట్రీకి వచ్చాను.. సుబ్బారెడ్డితో కలిసి ఆడు మగాడ్రా.. బుజ్జీ కి అసోసియేట్‌గా వర్క్‌చేశాను.. ఆతర్వాత గజకేసన్, సమంతతో టెన్, వంటి సినిమాలు డబ్బింగ్ సినిమాలు చేసిన తర్వాత ఇపుడు గుర్తుందా శీతాకాలం వంటి స్ట్రెయిట్ సినిమాను చేస్తున్నాను.. ఇది నేనుసెలక్ట్ చేసుకున్న సినిమా కాదు.. ఈసినిమాను ముందే కమిట్‌అయ్యి వాల్లు సినిమా స్టార్ట్‌చేశారు.. అయితే వారు ఫైనాన్షియల్‌గా ఇబ్బంది పడుతుంటే వీరు నాకు తెలిసిన వారు కావటంతో నేను టేకోవర్ చేసుకున్నాను.. వారి భాగస్వామ్యంతోనే సినిమాను పూర్తిచేశాను.. ఈసినిమాలో భాగస్వామ్యంగా ఉన్న సుబ్బారెడ్డి 120 సినిమాలు డిస్ట్రిబ్యూటరగా చేశారు.. వారి సలహాలు తీసుకున్నాను.. ప్రతినిర్మాతకు మొదట కొంత ఇబ్బంది అన్పించినా అనుభవంతో అంతా సెట్ అయ్యి అలవాటు అవుతుంది. సత్యదేవ్ మంచి వ్యక్తి మొదటి నుంచి చివరి వరకు కూడ నేను సెట్సకు సరిగా వెళ్లకపోయినా అకౌంట్స్‌తోసహా ప్రతి విషయంలో మాకు అన్ని విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తూ మమ్మల్ని ముందుండి నడిపించారు. తమన్నాగారు ప్రొఫెషనల్ యాక్టర్.. అంతా కొత్త వారితో చేస్తే మా సినిమా బిజినెస్ కూడ జరగాలి.. కాబట్టి తనును తీసుకోవటం జరిగింది.. ఇందులో తను ఇందులో బాగా చేసింది. డిసెంబర్ 9న సుమారు 12 సినిమాలు రిలీజ్ ఉన్నా కూడ మా సినిమాను మాత్రం రెండు రాష్ట్రాల్లో 600 థియేటర్లలోరిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా తర్వాత కృష్ణ వంశీ గారి రంగమార్తాండ సినిమాకు ఫైనాన్షియల్ అసోసియేట్ అయ్యాం.. సినిమా పూర్తి అయ్యింది. ఎన్టీఆర్ బావమరిదితో శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా చేస్తున్నాం.. డబ్బింగ్ కూడ అయిపోయింది.. రెండు సాంగ్స్ మినహా పూర్తి అయ్యింది. డిసెంబర్‌లోపూర్తిచేసుకుని ఫిబ్రవరిలో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం.. ఇవి కాకుండా ఇంకా కొన్ని కొత్త కతలు, లైనప్‌లోఉన్నాయి..

# మరో పాన్‌ఇండియా మూవీతో దిగ్గజ నిర్మాణ సంస్థలు

పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి ఫిల్మ్‌సంయుక్త నిర్మాణంలో సత్యదేవ్, డాలీ ధనుంజయ, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో ఫైనాన్షియల్ క్రైమ్‌యాక్షన్ థ్రిల్లర్ రాబోతోంది.చెన్నై బేస్డ్ ప్రొడక్షన్ హౌస్, ఓల్డ్ టౌన్‌పిక్చర్స్, హైదరాబాద్ బేస్డ్ పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి చేతులు కలిపి







సినిమా ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్, అన్ని ఫార్మాట్లలో సహకారం అందించనున్నారు.. పెంగ్విన్ ఫేమ్ ఈశ్వర్ కార్తీక్ రచన,దర్శకత్వంలో హైదరాబాద్, కోల్‌కతా, ముంబై ప్రాంతంలో షూటింగ్ జరుపుకునే ఈ చిత్రం డెవలప్‌మెంట్ నిర్మాణ భాగసా ్వమ్యాన్ని ప్రారంభించారు.. ఇంకా టైటిల్ ఖరారుకాని ఈ పాన్‌ఇండియా చిత్రంలో తెలుగు నుంచి సత్యదేవ్,కన్నడ నుంచి ధనుంజయ, తమిళం నుంచి సత్యరాజ్ నటిస్తున్నారు. ఈచిత్రం విజయవంతంగా మొదటి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి ఎస్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ, క్వాలిటీ జానర్‌చిత్రాలను ప్రేక్షకులకు అందించటం కోసం ఓల్డ్ టౌన్ పిక్చర్స్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ టీమ్‌తో కలిసి పనిచేయటం ఆనందంగాఉందన్నారు. బాల సుందర్ 'ఓల్డ్ టౌన్ పిక్చర్స్' మాట్లాడుతూ, మా అసోసియేషన్ నాణ్యమైన అతు ్యన్నత చిత్రాలను అందించటానికి పాజిటివ్‌మైండ్‌సెట్‌ను అందించిందన్నారు. ఇటీవల కాలంలో మంచి స్క్రిప్టులు హద్దులుచెరిపాయన్నారు. మేం కూడఅదిశగా కలిసి పనిచేస్తామన్నారు.

# 'చెప్పాలని ఉంది' యూత్ చూడాల్సిన మూవీ

ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్‌ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బి చౌదరి సమర్పణలో రూపొందిన 94వ చిత్రం చెప్పాలని ఉంది.. ఒక మాతృభాష కత అనేది ఉప శీర్షిక.. యష్ పూరి, స్టెఫీ పటేల్ ప్రధాన పాత్రలో ఆరుణ్‌భారతి ఎల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రానిన వాకాడ అంజన్‌కుమార్, యోగేష్ కుమార్ నిర్మించారు.. అస్లాంకీ సంగీతం అందించారు.. డిసెంబర్ 9న థియేటర్లలోవిడుదలకానున్న



ఈచిత్రం ఆడియో రిలీజ్ వేడుక గ్రాండ్‌గా జరిగింది.. తెలంగాణమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, హీరోనిఖిల్ ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. యష్ పూరి, స్టెఫీ పటేల్ అల్బమ్‌లోని పాటలకు వైదికఫైడాన్స్ చేయటం అలరించింది.. మంత్రి తలసాని మాట్లాడుతూ, యువత ఎంతో సంతోషంగా చూడదగ్గచిత్రమన్నారు. హీరోగా పరిచయం అవుతున్న యష్ పూరికి అభినందలు అన్నారు. యష్ పూర్తితల్లిదండ్రులు సంతోషపడే రోజిది అన్నారు. తెలుగుచిత్ర పరిశ్రమలో యువతకు గొప్పఅవకాశం ఉందనానరు. వారికి అవకాశం వస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. యువతను ప్రోత్స హించటానికి తమ వంతు కృషిచేస్తామన్నారు. నిఖిల్ మాట్లాడుతూ, చెప్పాలని ఉంది..ట్రైలర్ చాలా బాగుందన్నారు. యష్ పూరి మాట్లాడుతూ, ఈసినిమా కోసం మా టీం అంతా కష్టపడిందన్నారు. మంచి సినిమా కచ్చితంగా అడుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో స్టెఫీ పటేల్, దర్శకుడు అరుణ్ , సంగీత దర్శకుడు అస్లాంకీ , సి.కల్యాణ్ తదితరులు మాట్లాడారు.

# అయోధ్య ఆలయాన్ని సందర్శించిన 'హను-మాన్' యూనిట్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్ ఒరిజినల్ ఇండియన్ సూపర్‌హీరో చిత్రం హను-మాన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతునానరు. ఇందులోతేజ సజ్జా టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్‌యూనివర్స్ నుంచి వస్తున్న తొలి సినిమా ఇది.. ఇటీవలే విడుదలైన ఈక్రేజీ పాన్‌ఇండియా సినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. హను-మాన్ టీజర్ యూవత్ దేశం హనుమంతుని నామం జపించేలా చేసింది.. నిన్న దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరోతేజ సజ్జాతో సహా



హను-మాన్ టీమ్ శ్రీరాముని ఆశీర్వాదం కోసం అయోధ్య ఆలయాన్ని సందర్శించారు.. టీజర్‌కు వచ్చిన స ్పందనతో ఆనందంలో ఉన్న టీమ్, ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ప్రారంభించటానికి ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు.. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ క్రేజీ పాన్ ఇండియా చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తునానరు.. వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ అండ్ రాజ్ దీపక్ శెట్టి కీలకపాత్రల్లో కన్పించనున్నారు. టాప్‌గ్రేడ్ టెక్నీషియన్లు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరబ్ ఈచిత్రానికి సౌండ్ ట్రాక్‌లను అందిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్‌జెట్టి,అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌పొడక్షన్ దశలోఉంది.. మేకర్స్ త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# 'బెదురులంక 2012' ఫస్ట్‌లుక్

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా బెదరులంక 2012 ..ఇందులో డీజే జిల్లు ఫేమ్ నేహాశెట్టి హీరోయిన్.. క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్నారు.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకుడు.. ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ పురస్కారం అందుకున్న కలర్ ఫొటో నిర్మించిన బెన్నీ ముప్పనేని



నిర్మిస్తున్న తాజా చిత్రమిది.. నాచురల్ స్టార్ నాని ఈ రోజు బెదురులంక 2012 ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. సోషల్‌మీడి యాలో మంచి స ్పందన వస్తోంది.. వినూత్నంగా ఉందని పలువురు ప్రశంసిస్తు న్నారు.. ఈసంద ర్భంగా చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడారు. మోషన్ పోస్టర్‌నుచూస్తుంటే చిత్రం విభిన్నంగా ఉంటుందని తెలుస్తోంద న్నారు. ఒక పల్లెటూరిలో 2012 యుగాంతం నేపథ్యంలో జరిగే కథతో తీసిన చిత్రమన్నారు.. అవుట్ అండ్ అవుట్ ఫన్‌ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ఇందులో ఓ పాటు దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి రాశారు. కొత్త కానె ్సప్ట్‌తో రూపొందుతున్న ఈచిత్రాన్ని కొత్త ఏడాదిలో ప్రేక్షకులముందుకు తీసుకొస్తున్నా మన్నారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, డ్రామెడీ (డ్రామాప్లస్ కామెడీ) జానర్ చిత్రమన్నారు. ఇందులో స్ట్రాంగ్ కంటెంట్ ఉంది..అలాగే కడుపుబ్బా నవ్వించే వినోదం ఉందన్నారు. అజయ్‌ఘోష్, రాజ్‌కుమార్ కెసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటో రామ్‌ప్రసాద్ తదితరులు నటిస్తున్నారు.







# 'డర్టీ ఫెలో' మూవీ ఫస్ట్‌లుక్ రిలీజ్

రాజ్ ఇండియా ఎంటర్‌టైనమెంట్ బ్యానర్ శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2019 శ్ర్రిమితీ బతీజా, నిక్కిషా రంగ్ వాల హీరోహీరోయిన్లుగా నటిస్తునా ్నరు. ఆడారిమూర్తి సాయి దర్శకత్వంలోజిఎస్ బాబు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి డర్టీ ఫెలో టైటిల్‌ను ఫిక్స్‌చేశారు.



ఈసందర్భంగాయూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వీరశంకర్, సంగీత దర్శకుడు డాక్టర్ సతీష్, హీరో శాంతి చంద్ర, హీరోయిన్ శ్రిమితీ బతీజా, చిత్ర దర్శకుడు ఆడారి మూర్తిసాయి, నటుడు కుమరన్ తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు నక్కిన త్రినాధరావు మాట్లాడారు.. మోషన్ పోస్టర్ బాగుందని అన్నారు. టైటిల్ విషయంలో ఎక్కువ కాన్స ంట్రేట్ చేసి జనాలకు రీచ్ అయ్యేలా ఉండాలన్నారు. ఆ విధంగా ఈ డర్టీఫెలో టైటిల్ ఈ కథకి యాప్ట్ అన్నారు హీరో శాంతి చంద్ర కొన్నిసినిమాల్లో నటించాడని, ఫైర్ ఉన్న నటుడు అన్నారు. సినిమాపట్ల ప్యాషన్‌తో ఎంతో డెడికేషన్‌గా వర్క్‌చేస్తాడని అన్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కించారని అన్నారు.. మోహన్‌రావుకు ఈసినిమా పెద్ద హిట్ అయ్యి మరిన్ని సినిమాలు చేయాలని అనానరు. హీరో శాంతి చంద్రమాట్లా డుతూ, అరకు, వైజాగ్, హైదరాబాద్‌లో సినిమా షూటింగ్‌చేశామన్నారు.. మాకు బలమైన నమ్మకం ఈసినిమా కథ అన్నారు. చిత్ర దర్శకుడు ఆడారి మూర్తి సాయి మాట్లాడుతూ, ప్రేక్షకులు మెచ్చే అంశాలు ఇందులో ఉంటాయన్నారు. దర్శకుడు వీర శంకర్ మాట్లాడుతూ, మంచి కథనంతో వస్తున్న ఈ చిత్రం ఘన విజయంసాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రిమితీ బతీజా, సంగీత దర్శకుడు డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణ్ విజయ్ 'ఆక్రోశం'

విజయ్ హీరోగా సిహెచ్ సతీష్‌కుమార్‌అసోసియేషన్‌తో శ్రీమతి జగన్మోహిని సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ స్లయిడర్స్ ప్రై.లి. బ్యానర్లపై



జిఎన్ కుమారవేలన్ దర్శకత్వంలో ఆర్ విజయ్‌కుమార్‌నిర్మాతగా రూపొందిన చిత్రం ఆక్రోశం.. యాక్షన్‌క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన తమిళచిత్రం సినంను తెలుగులో ఆక్రోశం పేరుతోడిసెంబర్ 9న విడుదల చేస్తున్నారు. ఈమేరకు నిర్మాత ఆర్ విజయ్‌మార్ సన్నాహాలుచేస్తున్నారు..నిర్మాతలు సిహెచ్ సతీష్‌కుమార్ , ఆర్ విజయ్‌మార్ మాట్లాడుతూ,మంచిసినిమాలు, డిఫరెంట్ కాన్సె ప్ట్ సినిమాలను తెలుగుప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తారని అనానరు. అరుణ విజయ్‌గారు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే అన్నారు. ఆయన హీరోగా నటించిన సినిమాలు కూడ ఇక్కడ మంచి ఆదరణ పొందాయన్నారు. ఈచిత్రాన్ని తెలుగులో ఆక్రోశం పేరుతో డిసెంబర్ 9న విడుదల చేస్తున్నామన్నారు.. పల్లక్ లల్వానిహీరోయిన్ గా నటిస్తున్న ఈచిత్రంలో కాళీ వెంకట్, ఆర్ఎస్ఆర్, మనోహర్, కెఎస్‌జివెంకటేష్ తదితరులు నటిస్తున్నారు.


# ప్రపంచదేశాల్లో 65కోట్లకు చేరువగా కరోనా కేసులు

## 66.39 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, నవంబరు 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా అందుబాటులోలేని చిన్న దేశాలకు ఈ ఆందోళన మరింతగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 64.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.39 లక్షలమంది చనిపోయారు. మరో 36,430 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.58 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.52కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.84 కోట్లమందికికరోనాసోకితే వారిలో 19.61 లక్షలమంది చనిపోయారు. మరో 7616 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.27 కోట్లకుపైగా నమోదుకాగా 37.20 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.91 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.64 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 11.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.56 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.92 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.98 లక్షలమంది చనిపోయారు. మరో 9534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.04 కోట్లకుపైగా నమోదుకాగామరో 72.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.51కోట్లమందికికరోనాసోకి 13.35 లక్షలమంది చనిపోయారు. మరో 10,.174 మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 6.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,74,218 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,079 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,32,083 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.30 కోట్లమందికి కరోనాసోకి 22,239 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,14,597 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# రష్యాలోని సైబీరియాలో 48 వేల సంవత్సరాల నాటి

## వైరస్‌ను గుర్తించిన శాస్త్రవేత్తలు



**న్యూఢిల్లీ, నవంబరు 30:** దాదాపు 48,500 సంవత్సరాలుగా మంచు కిందే ఉండిపోయిన అరుదైన వైరస్‌ను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. రష్యాలోని సైబీరియా ప్రాంతంలో యకూచి అలాస్ సదస్సులో కొన్ని వేల ఏళ్లుగా గడ్డకట్టుకుపోయి ఉన్న మంచు నుంచి కొన్ని వైరస్ నమూనాలను ఐరోపా శాస్త్రవేత్తలు వెలికి తీశారు. వీటిని 13 రకాల సూక్ష్మజీవులుగా వర్గీకరించారు. వీటికి జాంబీవైరస్ అని పేరు పెట్టారు. వేల ఏళ్లుగా ఇవి మంచులో కప్పిపెట్టి ఉన్నా మరో జీవికి సోకే స్థితిలోనే ఉన్నట్లు గుర్తించారు. వీటిల్లో పాండోరావైరస్ ఎడోమాగా పిలిచే సూక్ష్మజీవి అత్యధికంగా 48,500 ఏళ్ల నాటిదని నిర్ధారించారు. 2013లో ఇదే బృందం దాదాపు 30,000ఏళ్లనాటి వైరస్‌ను గుర్తించింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ హౌస్ వాయువుల కారణంగా పురాతన హిమఖండాలు కరిగిపోవడంపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. వాటి కింద నిద్రాణంగా ఉన్న సూక్ష్మజీవులపై ఈ ప్రభావం ఎలా ఉంటుందో తెలియదని పేర్కొంటున్నారు. రష్యా, జర్మనీ, ఫ్రాన్స్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము లక్ష్యంగా చేసుకున్న ఈ వైరస్‌ల వల్ల జీవసంబంధమైన ముప్పులు ఏర్పడే అవకాశాలపై ఆందోళన అక్కర్లేదని పేర్కొన్నారు. అవి అమీబా శ్రేణి సూక్ష్మజీవులకు మాత్రమే సోకగలవని పేర్కొన్నారు. జంతువులు, మనుషులు, మొక్కలకు సోకగల వైరస్ పునరుజ్జీవం సమస్యాత్మకంగా మారే అవకాశం ఉందని ఆ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది.

# భారత్‌లో 3 నెలల్లో 17 లక్షల వీడియోలు తొలగించిన యూట్యూబ్




**న్యూఢిల్లీ, నవంబరు30:** ఇటీవల భారత్‌లో ప్రసారమవుతున్న 17 లక్షల వీడియోలను యూట్యూబ్ నుంచి తొలగించారు. మూడు నెలల వ్యవధిలోనే వీటిని తొలగించారు. అశ్లీల, అసత్య కంటెంట్ వ్యాప్తిని అడ్డు కునేందుకు ఈ చర్య చేపట్టినట్లు యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వీడియోలను ఎప్పటికపుడు తొలగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. 2022 జులై నుంచి సెప్టెంబర్ వరకు యూట్యూబ్ నుంచి 17 లక్షల 7 వేల 204 వీడియోలను తొలగించారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు 13 లక్షల 20 వేల వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 56 లక్షల వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ వెల్లడించింది. వీటిలో 36 శాతం వీడియోలను సగటున ఒక్కరు మాత్రమే వీక్షించగా, 31 శాతం వీడియోలను ఒకటి నుంచి 10 మంది వీక్షించకముందే తొలగించినట్లు పేర్కొంది. వాటిని మెషీన్ లెర్నింగ్ సాయంతో తొలగించామని యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు.

# ఎగురుతున్న విమానం డోర్ తీసేందుకు ప్రయత్నించిన మహిళ

## విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసిన పైలట్



**న్యూఢిల్లీ, నవంబరు 30:** వేల అడుగుల ఎత్తులో విమానం ప్రయాణిస్తుండగా ఓ మహిళ విపరీత చర్యకు పాల్పడింది. దేవుడు చెప్పాడంటూ విమానం డోర్ తీసేందుకు ప్రయత్నించింది. అడ్డుకున్న తోటి ప్రయాణికుడిని గాయపరిచింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమాన సిబ్బంది, ప్రయాణికులను భయాందోళనకు గురిచేసిన ఈ ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. టెక్సాస్‌కు చెందిన 34 ఏళ్ల ఎలోమ్‌అగ్బెనినో ఇటీవల ఒహైయోలోని కొలంబస్ వెళ్లేందుకు టెక్సాస్ నుంచి సౌత్‌వెస్ట్ విమానంలో బయల్దేరింది. అయితే విమానం గాల్లో ప్రయాణిస్తుండగా ఎలోమ్ తన సీటు నుంచి లేచి వెళ్లి ఎగ్జిట్ డోర్‌ను తదేకంగా చూస్తూ నిలబడింది. ఆమెను గమనించిన విమాన సిబ్బంది ఒకరు సీట్లో కూర్చోవాలని సూచించారు. అప్పుడు ఆమె తాను కిటికీ నుంచి బయటకు చూస్తానని చెప్పింది. అందుకు సిబ్బంది అంగీకరించలేదు. వెంటనే ఆమె వారిని నెట్టుకుంటూ వెళ్లి ఎగ్జిట్ డోర్ హ్యాండిల్ పట్టుకుని తెరిచేందుకు ప్రయత్నించింది. దేవుడు నన్ను ఒహైయో రమ్మన్నాడు. విమానం డోర్ తీయమని దేవుడే చెప్పాడు అంటూ గట్టిగట్టిగా అరవడంతో తోటి ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో విమానం గాల్లో 37 వేల అడుగుల ఎత్తులో ఉంది. ఎలోమ్‌ను అడ్డుకునేందుకు తోటి ప్రయాణికుడొకరు ప్రయత్నించగా అతడిని ఆమె గట్టిగా కొరికి గాయపరిచింది. ఈ అనూహ్య పరిణామంతో అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని అర్కన్సాస్‌లోని బిల్ అండ్ హిల్లరీ క్లింటన్ నేషనల్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానం సురక్షితంగా దిగిన తర్వాత ఎయిర్‌పోర్టు పోలీసులు ఎలోమ్‌ను అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఆమెను కోర్టులో హాజరుపరిచారు. అయితే తాను భర్తకు చెప్పకుండానే బయల్దేరినట్లు విచారణలో చెప్పిందట.

# అఫ్ఘానిస్థాన్‌లో పాఠశాలపై బాంబు దాడి

## 17మంది మృతి, పలువురికి గాయాలు

**కాబూల్, నవంబరు 30:** అఫ్ఘానిస్థాన్ మరోసారి బాంబు దాడులతో దద్దరిల్లింది. బుధవారం ఉత్తర సమంగాన్ ప్రావిన్స్ రాజధాని ఐబక్‌లోని అల్ జిహాద్ మదర్సా పాఠశాలపై ముష్కరులు బాంబు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 17మంది విద్యార్థులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. బాధితులంతా యువ విద్యార్థులేనని స్థానికుడొకరు తెలిపారు. దాడికి పాల్పడినవారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని తాలిబన్ల అధికార ప్రతినిధి అబ్దుల్ నఫీ టాకోర్ తెలిపారు. ఈ పేలుడు ఘటనకు బాధ్యత వహిస్తూ ఏ సంస్థా ప్రకటన చేయలేదు. అయితే, అఫ్ఘాన్‌లో తాలిబన్లు గతేడాది ఆగస్టులో అధికారం చేపట్టిననాటి నుంచి ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థకు చెందిన అనుబంధ గ్రూపులు ముస్లింలలోని మైనార్టీ వర్గాలే (షియాలు, వగైరా)లక్ష్యంగా దాడులు జరుపుతున్నాయి. తాలిబన్ల అనుకూల వర్గాలపైనా ఐఎస్ ఉగ్రవాదులు దాడులు జరుపుతున్నారు. తాలిబన్లు, ఐఎస్ ఉగ్రవాదులు సున్నీ వర్గానికి చెందినవారన్నది గమనార్హం. అయితే, ఈ రెండు గ్రూపుల మధ్య ఆధిపత్యపోరు సాగుతోంది. తాజా దాడి జరిగిన ఐబక్ నగరంలో ఉజ్బెక్ జాతికి చెందినవారు అధికంగా ఉన్నారు.

# ఓ వ్యక్తి కడుపులో 187 నాణేలు! - శస్త్ర చికిత్సతో తొలగించిన వైద్యులు



**రాయచూర్, నవంబర్ 30:** కర్నాటకలో ఓ వ్యక్తి కడుపులోంచి 187 నాణేలను వెలికితీశారు. తీవ్ర కడుపునొప్పితో బాధపడ్తూ ఆస్పత్రిలో చేరిన వ్యక్తికి వైద్యులు ఆపరేషన్ చేసి సుమారు కిలోన్నర బరువున్న కాయిన్స్‌ను తొలగించారు. ఎక్స్ రే, ఎండోస్కోపీ ద్వారా ఆ వ్యక్తి కడుపులో కాయిన్స్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే శస్త్ర చికిత్స నిర్వహించి వాటిని తొలగించారు. కర్నాటక రాయచూర్ జిల్లా లింగసుగూర్‌కు చెందిన ద్యామప్ప హరిజన్(58) అనే వ్యక్తి గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. వాంతులు చేసుకుంటున్న ద్యామప్ప కడుపు బెలూన్ మాదిరిగ ఉబ్బింది. బాగల్‌కోట్‌లో వైద్యులకు చూపించగా, వారు ఆయనకు ఆపరేషన్ నిర్వహించారు. గ్యాస్ట్రోటమీ శస్త్ర చికిత్స చేసి 187 నాణేలను వెలికితీశారు. ఐదుగురు డాక్టర్ల బృందం ఈ శస్త్ర చికిత్స నిర్వహించింది. వెలికితీసిన వాటిలో ఐదు రూపాయలు, రెండు, ఒక్క రూపాయి నాణేలు ఉన్నాయి. వీటి మొత్తం విలువ రూ.462. బరువు సుమారు కిలోన్నర. తన తండ్రి మానసికంగా బాగాలేరని, స్కిజోఫ్రెనియాతో బాధపడుతున్నారని బాధితుడి కుమారుడు రవికుమార్ తెలిపారు. నాణేలు మింగానని బాధితుడు ఎవరికీ చెప్పలేదు. కడుపు నొప్పి రావడంతో ఆస్పత్రిలో చేర్పించగా ఈ విషయం వెలుగు చూసింది. రెండు,మూడు నెలలుగా నాణేలు మింగినట్లు వైద్యం చేసిన డాక్టర్ ఒకరు తెలిపారు.

# రెచ్చగొడుతున్న రష్యా సైనికుల భార్యలు



**న్యూఢిల్లీ, నవంబరు 30:** తమ దేశంపై సాగిస్తోన్న దండయాత్రలో రష్యా సైనికులు లైంగిక దాడులను ఆయుధంగా వాడుకుంటున్నారని ఉక్రెయిన్ ప్రథమ మహిళ ఒలెనా జెలెన్స్కా ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ మహిళలపై అత్యాచారాలు చేయడానికి రష్యన్ బలగాలను వారి భార్యలే ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆరోపించారు. యుద్ధాలు, అల్లర్ల సమయంలో లైంగిక హింసను అరికట్టాలన్న అంశంపై లండన్ వేదికగా జరుగుతోన్న అంతర్జాతీయ సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సతీమణి జెలెన్స్కా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధం పేరుతో తమ దేశంలో రష్యా సైనికులు సాగిస్తున్న అకృత్యాల గురించి ఆమె మాట్లాడారు. ఈ యేడాది ఫిబ్రవరిలో మాస్కో సైనిక చర్య ప్రారంభమైనప్పటి నుంచి దురాక్రమణదారులు తమ దేశంలో బహిరంగంగానే లైంగిక హింసకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. ఒకరిపై ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానిక లైంగిక హింస అనేది అత్యంత క్రూరమైన మార్గం. యుద్ధాల సమయంలో ఇలాంటివి జరిగినా బాధితులు భయంతో ఆ విషయాలను బయటపెట్టలేరు. ప్రస్తుతం మా దేశంలో రష్యన్ బలగాలు ప్రయోగిస్తున్న మరో ఆయుధం ఇదే. దీన్ని చాలా క్రమపద్ధతిలో, బహిరంగంగానే ఉపయోగిస్తున్నారు. లైంగిక దాడులకు పాల్పడుతున్న విషయాన్ని రష్యన్ సైనికులు వారి బంధువులు, కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెబుతున్నారు. మరో కఠినమైన వాస్తవం ఏంటంటే ఈ దాడులను రష్య సైనికుల భార్యలు ప్రోత్సహించడం. ఉక్రెయిన్ మహిళలపై అత్యాచారాలు చేయాలని వారు సైనికులకు చెబుతున్నారు అని జెలెన్స్కా వివరించారు. దీనిపై అంతర్జాతీయ సమాజం స్పందించాల్సిన అవసరం ఉందని ఆమె కోరారు. ఇలాంటి యుద్ధ నేరాలకు పాల్పడేవారిని గుర్తించి శిక్ష విధించడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఉక్రెయిన్‌లో ఆ మధ్య పలు నగరాలను తమ ఆధీనంలోకి తీసుకున్న మాస్కో బలగాలు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని గతంలో వార్తలు వచ్చాయి. చిన్నపిల్లలపైనా సాగిస్తున్న ఈ దారుణాలను ఉక్రెయిన్ ఇప్పటికే పలుమార్లు అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకొచ్చింది.

# జమ్ముకాశ్మీర్‌లో 14చోట్ల సిబిఐ సోదాలు

## అకౌంట్స్ అసిస్టెంట్ పరీక్షల్లో అవినీతి కుంభకోణం

**శ్రీనగర్, నవంబరు 30:** జమ్ముకాశ్మీర్‌లో అకౌంట్స్ అసిస్టెంట్ పరీక్షలకు సంబంధించిన పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై సిబిఐ కేసునమోదుచేసింది. అంతేకాకుండా ఆరాష్ట్రంలో 14 ప్రాంతాల్లో కేసునమోదుచేసింది. జమ్ము, సాంబ జిల్లాల్లోని అనే ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు, సోదాలు నిర్వహించింది. ఈపరీక్షల్లో అవినీతి, అవకతవకలు భారీగాచోటుచేసుకున్నట్లు అభియోగాలు వెల్లువెత్తాయి. అభియోగాలు వెల్లువెత్తినవారిపైనా మరికొందరిఇళ్లల్లో ఈ సోదాలునిర్వహించారు. వారిలో ఆనాడు జమ్ముకాశ్మీర్ రాష్ట్ర సర్వీసెస్‌బోర్డు సభ్యులు ఇళ్లల్లో కూడా సోదాలునిర్వహించారు. అంతకుముందు ఇదేనెలలో సిబిఐ అనేకమందిని అరెస్టుచేసింది. వీరిలో ఒకపోలీస్ అధికారి, మరొక సిఆర్‌పిఎఫ్ జవాను కూడా ఉన్నారు. జమ్ముకాశ్మీర్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ నియామకాల కుంభకోణానికి సంబంధించి ఈ అరెస్టులుచేసింది. నాటి బోర్డుసభ్యురాలు నీలమ్ ఖజూరియా ఇంటిలో కూడా సోదాలునిర్వహించారు. సుమారు 20మందిపై కేసులునమోదుచేసింది.



# చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ మృతి

**న్యూఢిల్లీ, నవంబరు30:** చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ (96) షాంఘైలో బుధవారం కన్నుమూసారు. లుకేమియా, ఇతర ఆరోగ్యసమస్యలతో ఆయన బాధపడుతున్నారు. ఈ విషయాన్ని జిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఆయన మృతిని ప్రకటిస్తూ కమ్యూనిస్టుపార్టీ, పార్లమెంట్, మంత్రివర్గం, సైన్యం జారీ చేసిన ఓ లేఖను కూడా ప్రచురించింది. పార్టీకి, సైన్యానికి, చైనా జాతికి జియాంగ్ జెమిన్ మరణం తీరని లోటు. ఆయన మరణం మాకు తీవ్ర వేదన మిగిల్చింది. జెమిన్ మంచి వ్యూహకర్త, గొప్ప దౌత్యవేత్త, పార్టీ అత్యున్నత నాయకుడు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలపైనా చైనా జాతీయ పతకాన్ని అవనతం చేశాస్తరని సిసిటివి పేర్కొంది. 1989లో తియానన్మెన్ స్క్వేర్ ఘటన తర్వాత డెంగ్ షోపింగ్ నుంచి జెమిన్ అధికారం చేపట్టారు. అప్పటికే అంతర్జాతీయంగా చైనా పరపతి దెబ్బతింది. దానిని తిరిగి గాడినపెట్టిన ఘనత జియాంగ్ జెమిన్‌కే దక్కుతుంది. హాంకాంగ్‌పై పట్టు సాధించడం, 2008 ఒలింపిక్స్ బిడ్‌ను గెలుచుకోవడం, ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామి కావడం వంటి కీలక పరిణామాలు ఆయన హయాంలోనే చోటు చేసుకున్నాయి.

# స్టేడియాల నిర్మాణంలో 500 మంది కార్మికుల మృతి

## ప్రపంచకప్ ఖతార్ ప్రతినిధి వెల్లడి

**దోహా, నవంబరు30:** ఖతార్‌లో జరుగుతోన్న ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీల కోసం దేశవ్యాప్తంగా అయిదు నగరాల్లో ప్రత్యేక స్టేడియాలు నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే వీటి నిర్మాణం క్రమంలో ఎంతో మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారంటూ వార్తలు వచ్చాయి. ఈ సంఖ్య సుమారు 400 నుంచి 500 మధ్య ఉండవచ్చని ప్రపంచకప్ నిర్వహణతో సంబంధమున్న ఓ ఖతార్ ఉన్నతాధికారి వెల్లడించారు. కేవలం పదుల సంఖ్యలో మాత్రమే చనిపోయారని ప్రభుత్వ లెక్కలు చెబుతుండగా తాజాగా సదరు అధికారి వెల్లడించిన మృతుల సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. ఖతార్ స్టేడియాల నిర్మాణంపై వచ్చిన ఆరోపణలు, క్రీడల నిర్వహణకు సంబంధించి ఖతార్ సుప్రీం కమిటీ సెక్రటరీ జనరల్ హసన్ అల్ థవాడీ ఓ ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. స్టేడియాల నిర్మాణ క్రమంలో ఎంత మంది కార్మికులు ప్రాణ్యాలు కోల్పోయారనే ప్రశ్నకు సమాధానమిచ్చిన ఆయన ఖచ్చితమైన సంఖ్య లేనప్పటికీ సుమారు 400 నుంచి 500 వరకు ఉండవచ్చని సమాధానమిచ్చారు. ఇప్పటివరకు ఖతార్ అధికారులు వెల్లడించిన గణాంకాల కంటే ఇది చాలా ఎక్కువ. ఖతార్‌కు ఫిఫా ప్రపంచకప్ 2022 నిర్వహణ 2010లో ఖరారయింది. ఇందుకు 2014 నుంచి 2021 వరకు స్టేడియాలు, వేదికలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను చేపట్టింది. ఈ క్రమంలో మొత్తం 40 మంది కార్మికులు మాత్రమే చనిపోయినట్లు వెల్లడించింది. అందులో 37 మంది ఖతార్‌కు చెందినవారేనని తెలిపింది. పని ఒత్తిడి, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, మౌలిక వసతుల లేమి వంటి కారణాలతో చాలా మంది కార్మికులు మరణించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఖతార్ వలస కార్మికుల వేతనాలు, కఫాలా వ్యవస్థ రద్దు వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. మరోవైపు అరబ్ దేశాల్లో పనిచేసే కార్మికుల్లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక దేశాలకు చెందినవారే అధికంగా ఉంటున్న విషయం తెలిసిందే.



# టయోటా కిర్లోస్కర్ వైస్‌ఛైర్మన్ విక్రమ్ కిర్లోస్కర్ కన్నుమూత




**బెంగళూరు, నవంబరు 30:** ప్రముఖ పారిశ్రామికవేత్త టయోటా కిర్లోస్కర్ మోటార్ వైస్ ఛైర్మన్ విక్రమ్ ఎస్ కిర్లోస్కర్ అకాలమరణం చెందారు. ఆయన వయసు 64 ఏళ్లు. గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భారత ఆటో మొబైల్ పరిశ్రమ ఈరోజు ఈ స్థాయిలో ఉన్నదంటే ఆందుకు కారకులైనవారిలోవిక్రమ్ కూడా ఒకరు అమెరికా లోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజ నీరింగ్‌చేసిన విక్రమ్ జపాన్‌కు చెందిన టయోటా మోటార్‌కార్ప్‌ను భారత్‌కు తీసుకురావడంలో ముఖ్యపాత్రపోషించారు. టయోటా, కిర్లోస్కర్‌భాగస్వామ్యంతో ఏర్పడిందే టయోటా కిర్లోస్కర్ మోటార్‌కంపెనీ. టయోటా బ్రాండ్‌పై కార్లను జాయింట్ వెంచర్ కంపెనీయే మార్కెట్‌చేస్తుంటుంది. కిర్లోస్కర్ పారిశ్రామిక గ్రూపునుంచి విక్రమ్ నాలుగో తరం వ్యక్తి. ఈగ్రూపు 1888లోనే వ్యాపార కార్యకలాపాలుప్రారంభించడం గమనార్హం. కిర్లోస్కర్‌సిస్టమ్స్ లిమిటెడ్‌కు ఛైర్మన్ ఎండిగా కూడా విక్రమ్‌సేవలు కొనసాగుతున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో ఆటోమొబైల్‌పరిశ్రమ ఏర్పాటు కావడానికి దోహదంచేసినవారిలో ముఖ్యులు. అందుకే ఆయనకు సువర్ణ కర్ణాటక అవార్డును రాష్ట్రసర్కారు అందించింది. ఇక విక్రమ్‌కు భార్య గీతాంజలి, కుమార్తె మానసిలు ఉన్నారు. హెబ్బెల్ శ్మశానవాటికలో విక్రమ్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసారు. ఆయన మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ కంపెనీ ట్విట్టర్‌లోపోస్టుపెట్టింది కర్ణాటక ముఖ్యమంత్రి బస్వరాజ్ బొమ్మై బయోకాన్ ఎండి కిరణ్ మజుందార్‌షా పలువురుప్రముఖులు విక్రమ్ మృతికి సంతాపంతెలిపారు.

# యుపిలో రోడ్డు ప్రమాదం ఆరుగురు మృతి,

**లక్నో, నవంబరు30:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహ్రాయిచ్‌లో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించగా, 15మంది తీవ్రంగా గాయపడ్డారు. తప్పే సిపా సమీపంలో రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చిన ట్రక్కు..బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితులను ఆస్పత్రికి తరలించారు. బస్సు లక్నో నుంచి బహ్రాయిచ్‌కు, ట్రక్కు బహ్రాయిచ్ నుంచి లక్నోకు వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాయని అధికారులు తెలిపారు. ట్రక్కు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ఈ దుర్ఘటనపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# గ్యాంగ్ రేప్ దోషుల విడుదలపై సుప్రీంకోర్టులో బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్

## విచారణకు స్వీకరించిన చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, నవంబర్ 30 :** తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడంపై బాధితురాలు బిల్కిస్‌బానో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో దోషులకు రెమిషన్(ఉపశమనం) విధానం అనుసరించడానికి గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఆ ఉత్తర్వులను పున:సమీక్షించాలని కోరుతూ బిల్కిస్‌బానో సుప్రీంకోర్టులో సమీక్ష పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందుకు వెళ్లిందని బాధితురాలి తరఫు న్యాయవాది బుధవారం వెల్లడించారు. అయితే, ఇప్పటికే దోషుల విడుదలను సవాల్ చేస్తూ ఓ పిటిషన్ సుప్రీంకోర్టు ముందుంది. దాంతో, తాజా పిటిషన్‌ను దానితో కలిపి విచారించేందుకు వీలున్నదా..? లేదా..? అనే అంశాన్ని పరిశీలిస్తామని చీఫ్ జస్టిస్ తెలిపారు. 2002లో గోద్రా రైలును తగులబెట్టిన అనంతరం గుజరాత్‌లో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో వయసు 21 ఏళ్లు. ఐదు నెలల గర్భవతి. ఆమె కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. చనిపోయినవారిలో బిల్కిస్ మూడేళ్ల కూతురు కూడా ఉంది. బిల్కిస్‌పై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ సంఘటన జరిగినపుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. ఈ కేసులో 11మందికి సిబిఐ ప్రత్యేక కోర్టు 2008, జనవరి 21న జవితఖైదు విధించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు సమర్థించింది. దోషులు 15 ఏళ్లు జైలులో గడిపారు. వారిలో ఒకడు తనను విడుదల చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై గుజరాత్ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో దోషులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. ఆ సిఫారసును సుప్రీంకోర్టుకు సమర్పించగా..దోషులకు 1992నాటి రెమిషన్ పాలసీని అమలు చేయడానికి గుజరాత్ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. దాంతో, ఈ ఏడాది ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం దోషులను విడుదల చేసింది. దోషుల విడుదలను కాంగ్రెస్‌సహా పలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 277, ముగ్గురు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు4,46,72,347

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 277 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,347కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,872 మంది కోలుకోగా 4855 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,620కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,757కి చేరగా, 79,86,919 మంది వరకు కోలు కున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68, 26,175కి చేరింది.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, VIJAYAWADA -520002 (A.P)
SHORT TENDER NOTICE
NIT No.12/CRDA-15021(38)/198/2016-jrASST3-OFFMENT-APCRDA Dated 29.11.2022
Sealed Tenders are invited from Reputed Insurance Companies in Government/Private for Renewal of Comprehensive Standard Fire & Special Perils Policy for the Building cum Assets belongs to O/o.APCRDA, VJA & Commissioner's Quarters at Punnammathota, Vijayawada for a period of One year
The sealed tenders for renewal of insurance should reach the O/o. Commissioner, APCRDA, Lenin Center, Governorpet, Vijayawada on or before 3.00 PM on 09.12-2022. The interested parties can download the tender document from APCRDA website www.crda.ap.gov.in from 02-12-2022 to 09-12-2022.
Sd/- Commissioner

# అక్రమ రవాణా సమాచారం అందజేయాలి - టోల్‌ఫ్రీ నెంబర్ 14500ను వినియోగించుకోవాలి

**కోవూరు(నెల్లూరు), నవంబరు 30 ప్రభాతవార్త :** అక్రమంగా మద్యం , గుట్కా, ఇసుక అక్రమ రవాణా వంటి సమాచారం ఉంటే ప్రజలు 14500 నెంబర్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకుని సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఏఈఎస్ కృష్ణకిషోర్‌రెడ్డి అన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయంలో బుధవారం కోవూరు, ఇందుకూరుపేట, బుచ్చి సెబ్ ఎస్సైలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా మద్యం వంటి నిషేధిత పదార్థాలను అక్రమంగా రవాణా చేయడం పూర్తిస్థాయిలో నేరమన్నారు. దీని వలన శిక్షలు కూడా కఠినంగా ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఇటువంటి వాటి జోలికి పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీధర్, శ్రీనివాసులు, అశోక్‌కుమార్, తిరుపాలు తదితరులు ఉన్నారు.

# కోనసీమలో జనసేన ఆక్వా ఆక్రందన



అమలాపురం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టిన ఆక్వారైతులు,జనసైనికులు

**అమలాపురం,నవంబర్ 30, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రాధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన ఆక్వా రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జనసేనపార్టీ ఆద్వర్యంలో ఆక్వా రైతాంగంతో కలిసి అమలాపురంలో బుధవారం పెద్దఎత్తున ర్యాలీ,ఆందోళన చేపట్టారు.ఆక్వా రైతు ఆక్రందన పేరుతో చేపెట్టిన ఈ ఆందోళనకు జిల్లా నలెమూలల నుండి జనసైనికులు,ఆక్వా రైతులు తరలిరాగా,నియోజకవర్గంలోని రెండు ప్రధాన వర్గాలు ఇందులో పాల్గొనడం మరింత ఊపునిచ్చింది.స్థానిక గడియారస్థంభం సెంటర్ నుండి వందలాది మంది పాదయాత్రగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు.కలెక్టరేట్ ఎదురుగా తమ డిమాండ్‌లపై పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు.జె టాక్స్ పేరుతో రొయ్యిఎగుమతిదారులకు,ఫీడ్ ఉత్పత్తుల కంపెనీలతో కుమ్మక్కయి రైతులకు అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వంపై ఆరోపణలు చేసాంఆక్వా రైతులకు న్యాయం జరిగేంతవరకు తాము అండగా ఉంటామని,అవసరమైతే జనసేనాని పవన్‌కల్యాణ్ కూడా ఆందోళనలో పాల్గొంటారని జనసైనికులు తెలిపారు.రొయ్యిలకు గిట్టుబాటు ధరను కల్పించాలని,చెరువులకు సబ్సిడీపై విద్యుత్ అందించాలని ఆక్వా రైతులు ర్యాలీ చేపట్టారు.జనసేన జెండాలు,ప్లకార్డులు ఈ ర్యాలీలో ప్రదర్శించారు.రొయ్యల మేతల ధరలు తగ్గించడంతో పాటు,ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు.రొయ్యల కొనుగోలుదారులు సిండికేట్ అయ్యి,రొయ్యల దరలు తగ్గించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం కలెక్టరేట్‌లో తమ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా నాయకులు పంతం నానాజీ,డి.ఎంఆర్.శేఖర్,అమలాపురం,కొత్తపేట,ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు శెట్టిబత్తుల రాజబాబు,బండారు శ్రీనివాస్,పితాని బాలకృష్ణ,ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తలతో మున్సిపాలిటిపై అదనపు భారం
## కార్మికులకు అదనపు పని భారం ప్రజలకు శాపం

**శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త** ప్రభుత్వ ఉన్నతాధికారుల కొన్ని అనాలోచిత, సాధ్యం కాని నిర్ణయాలతో మున్సిపాలిటిపై అదనపు భారం పడుతుంది. ఇక కార్మికులకు అదనపు భారం మోస్తుండగా ప్రజలకు శాపంగా మారింది.ఇక ఈ విధానంతో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఎక్కడ బడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. కార్మికుల పర్యవేక్షణలో శానిటేషన్ పనులు నిర్వహిస్తున్నపుడు అద్దంలా ఉన్న మున్సిపాలి నేడు దుర్గంధ భరితంగా మారింది. ఏ వీధిలో చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి.దాంతో దుర్గంధంతో పాటు దోమలు అభివృద్ధి చెంది ప్రజలకు రోగాలు అందిస్తున్నాయి.

ఆదాయమెంత?వ్యయమెంత? మున్సిపాలిటీల నుంచి చెత్తలను సేకరించుకొని కడపజిల్లాలోని ఎర్రగుంట్ల వద్ద ఉన్న జువారి పరిశ్రమకు చెత్తలను అందిస్తారు.ఈమేరకు వారు మునస్సిపాలిటికి ఆదాయాన్ని కల్పించుటకు టెండర్ పాడుకున్నారు. ఒక టన్ను పొడిచెత్తకు పరిశ్రమ వారు రూ.3,500లు చెల్లిస్తారు.అయితే తడి,పొడి చెత్తలనువేరు చేయటానికి ప్రజల్లో చైతన్యం రాలేదు. ఇక నాలుగుమాడావీధుల్లో లాడ్జిలు, అతిధి గృహాలున్నాయి.అక్కడ ఎవరు తడిపొడి చెత్తలను వేరు చేయాలన్నది ఓ ప్రశ్నగా మారింది.దాంతో తడిచెత్తలతో నాలుగుమాడావీధుల్లో కూడా దుర్గంధం చోటు చేసుకుంటుంది. జువారికంపెనికి వారంలో రెండు సార్లు మున్సిపాలిటి తమ వాహనాల్లో



చెత్తలను తరలిస్తారు. ఒక సారి వెళ్ళాలంటే 110లీటర్ల డీజిల్ కావాల్సి ఉంటుంది.అంటే ఒక సారి తరలించుటకు రూ.9వేలు మున్సిపాలిటి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. అంటే నెలకు 16 అంటే రూ.1.5లక్షలు నెలకు తరలింపుకు మున్సిపాలిటి భరించాల్సి ఉంటుంది. అసలే ఒక వీధిలో ఒక విద్యుత్ లైట్ లేదంటే వేయటానికి నెలలు పడుతుంది. రోడ్డు గుంతలో మట్టి పోయటానికి నిధుల కొరత అని మీన మేషాలు లెక్కించుకుంటున్న తరుణంలో సాధారణ నిధుల నుంచి నెలకు రూ.1.5లక్షలు పెట్టడం ఎంత వరకు సమంజసమమే విమర్శలు చోటు చేసుకున్నాయి.మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాలతో మున్సిపాటీల మీద భారం పడుతుంది.

అధికారి వివరణ: ఈ విమర్శలపై మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులును వివరణ కోరగా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో డంపింగ్ యార్డులుచెత్తలో నిండాయి.ఇక చెత్తలు పోసుకోటానికి స్థలం లేదు. అంతేకాక వాతావరణ పరిరక్షణ దృష్ట్యా కూడా ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేస్తున్నామని

# జగనన్న విద్యా దీవెన చెక్కుల పంపిణీలో పార్టీ నాయకుల ప్రమేయం!
## ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు, సోదరుడు జోక్యం, రూ.4.52 కోట్ల చెక్కును
## ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పంపిణీ చేస్తున్నా చోద్యం చూసిన అధికారి

**అంబాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను విస్మరించి,అత్యుత్సాహం ప్రదర్శించిన వైసీపీ నాయకులు అబాసుపాలయ్యారు.జగనన్న విద్యా దీవెన చెక్కు నియోజకవర్గ పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలోని ఎస్.ఎన్.ఎం.డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని అంబాజీపేట,అయినవిల్లి,మామిడికుదురు,పి.గన్నవరం మండలాలకు చెందిన 6,822 మంది విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాలలో వేసేందుకు రూ.4.52 కోట్లకు పైగా జగనన్న విద్యా దీవెన పథకం నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.కోట్ల రూపాయలలో విడుదల చేసిన నిధులను ఎమ్మెల్యే పంపిణీ చేయాల్సి ఉండగా, ఆయన హాజరు కాకపోవడంతో పాటు, స్థానిక మండల ప్రజాప్రతినిధులను విస్మరించి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పంపిణీ చేయడం పలువురి విస్మయానికి గురిచేసింది.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులు పాల్గొనకూడదని ప్రభుత్వం నిబంధనలు జారీ చేసినా...ప్రభుత్వ ఆదేశాలను భేఖాతరు చేసి జగనన్న విద్యా దీవెన చెక్కును పి.గన్నవరం ఎమ్మెల్యే కుమార్డు కొండేటి వికాశ్‌బాబు,సోదరుడు కొండేటి వెంకటేశ్వరరావులు పంపిణీ చేయడంపై పలు విమర్శలకు తావిస్తుంది.నియోజకవర్గ స్థాయిలో జరిగే అధికార కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అందుబాటులో లేకపోతే కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాలని,లేకుంటే స్థానిక ప్రజాప్రతినిధులతో నిర్వహించాలని,అలా కాకుండా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు చెక్కును పంపిణీ చేయడంతో ఎమ్మెల్యే సొంత నిదులను పంపిణీ చేస్తున్నట్లుగా ఉందని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు.ఇంత జరుగుతున్నా అక్కడే ఉన్న సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి టిక్కా వెంకటేశ్వర్లు పట్టించుకోకపోవడం గమనార్హం.అలాగే చెక్కు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలులను చెరో ప్రక్కన పెట్టి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులే పంపిణీ చేయడంపై పలువురు విమర్శిస్తున్నారు.మండల ప్రజాప్రతినిధులకు చెక్కును పంపిణీ చేసే స్థాయి లేదా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇదిలా ఉండగా నియోజకవర్గానికి సంబందించిన అధికారిక కార్యక్రమాన్ని మాచవరం గ్రామ పంచాయితీ పరిధిలోని అంబాజీపేటలో నిర్వహించినా తనను ఆహ్వానించకపోవడంతో గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి సాంఘిక సంక్షేమశాఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మాచవరం పంచాయతీ పరిధిలో తరచూ జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా తనను అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రోటోకాల్ ఉల్లంగించి ప్రభుత్వ కార్యక్రమానికి ఆహ్వానించకుండా తనను అవమానించిన సంబందిత శాకాధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని శాంతకుమారి తెలిపారు.



అంబాజీపేటలో జరిగిన చెక్కు పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమారుడు, సోదరుడు

# బాలల సైన్స్‌ఫేర్‌లో ముట్లూరు జెడ్పి స్కూల్ బాలల ప్రతిభ

**గుంటూరు విద్య, నవంబర్ 30, ప్రభాతవార్త :** జిల్లాస్థాయి 30వ బాలల సైన్స్ కాంగ్రెస్ 2022 సైన్స్ ఫేర్‌లో మూట్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ బాలబాలికలు ప్రతిభను చాటారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి,జిల్లా విద్యాశాఖల సంయుక్తాధ్వర్యంలో గుంటూరులోని సెయింట్



ఇగ్నేషియస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో పోటీలు జరిగాయి.పీపుల్స్ ఫ్రెండ్లీ వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే ప్రాజెక్టును ప్రజంట్ చేసినందుకు గాను షేక్ నాగుర్‌బి, కె.శిరీషలకు ప్రశంసలు దక్కాయి.ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో ఆయా విద్యార్థులకు అభినందనలు వెల్లి విరిసాయి.ప్రాజెక్టు రూపకల్పనలో ఆ స్కూల్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇప్పటికే జాతీయ,రాష్ట్రస్థాయి సైన్స్ ఎక్స్‌పోలలో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ప్రతిభాశాలి వి.ఎస్.రామాంజనేయులు గైడ్‌గా వ్యవహరించారు.తిరుపతిలో డిసెంబర్ 9,10,11తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయిలో ఆయా విద్యార్థులు పాల్గొననున్నారు.ఆయా విద్యార్థులను డిఈఓ పి.శైలజ,డిఎస్ఓ శివనాగేశ్వరరావు,మధుకుమార్,గౌస్‌లు అభినందించారు.మూట్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరాస్వామి,సహచర ఉపాధ్యాయులు విద్యార్థులను సైన్స్ టీచర్ వి.ఎస్.రామాంజనేయులు ను ప్రత్యేకంగా అభినందించారు.

# అవగాహన...లో మహాకవి గురజాడ వర్థంతి సభ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :** దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తి చాటిన తెలుగు వైతాళికుడు గురజాడ అప్పారావని ఆధునిక తెలుగు సాహిత్యానికి నూతన ఒరవడులు దిద్దిన గురజాడ మహాకవి అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వర్థంతి కార్యక్రమంలో నివాళులర్పించారు.సభలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘీక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారుల్లో ఒకరన్నారు.గురజాడ కన్యాశుల్కం నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకస్థానం ఉందన్నారు.గాయకుడు మూర్తి మాట్లాడుతూ బాల్యవివాహాలు కన్యాశుల్కం వంటి సాంఘిక దురాచారాలను ఎదిరించిన గొప్ప సంఘ సంస్కర్త గురజాడ అన్నారు.గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకంలోని ప్రతి డైలాగు తెలుగుసాహిత్యంలో అజరామరమైందన్నారు.బాల్య వివాహానికి బలైపోయిన అమాయక బాలిక దీనగాధని పుత్తడి బొమ్మ పూర్ణమ్మ పేరుతో గురజాడ రచించిన గేయగాధ కఠినాత్ముడినైనా కరిగించేలా కంటతడి పెట్టించేలా ఉంటుందన్నారు.కార్యక్రమంలో కవులు మురళీకృష్ణ,ప్రసాద్,జనార్ధనరావులు నివాళులర్పించారు.

# ఘనంగా జాతీయ జెండర్ క్యాంపెయిన్

**పెదనందిపాడు, నవంబర్ 30, ప్రభాతవార్త :** జాతీయ జెండర్ క్యాంపెయిన్ నవంబర్ 25నుంచి డిసెంబర్ 23వ తేది



వరకు జరుగుతున్నందున ఇందులో భాగంగా బుధవారం పెదనందిపాడు మండలంలోని సచివాలయం-2లో కుటుంబంలో వివక్షత పనిచేసే ప్రదేశాల్లో వివక్షత స్త్రీ హింస నిరోధించడం 2013నియమాలు ఫిర్యాదు గురించి మరియు మహిళా సంఘాలు సమాఖ్య,సమైఖ్యాల బాద్యత గురించి మండలంలోని లైన్ డిపార్ట్‌మెంట్స్‌తో కలసి పెదనందిపాడు మండల సమైఖ్య పరిధిలో సభ్యులు పాల్గొనడం జరిగింది.తదుపరి జెండర్ ప్రతిజ్ఞ చేసి నినాదాలు చేయడం జరిగింది.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భారతీదేవి,ఏపిఎం సుబ్బారావు,డిజిటల్ అసిస్టెంట్ కె రవీంద్ర,హెడ్‌డిసిసి సుబ్బారావు,కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ వి.శ్రీనివాసరావు,ఎఫ్ఈఓ సైదావలి,మాధవి,మహిళా పోలీస్ పి.మానస,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాతూరు రాజశేఖర్ కి డాక్టరేట్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 30, ప్రభాతవార్త :** వర్సిటీలోని గణితశాస్త్ర విభాగంలో పరిశోధకుడు రాజశేఖర్‌కి పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.అమరేంద్రబాబు పరిశోధన పర్యవేక్షణలో "ఆన్ న్యూట్రోసోఫిక్ క్రిస్ప్ సుప్రా టాపలోజికల్ స్పేసస్" అనే అంశంపై పరిశోధనా గ్రంధాన్ని సమర్పించినందుకు గాను రాజశేఖర్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కిరణ్మయి తెలిపారు.ప్రస్తుతం రాజశేఖర్ పనిచేస్తున్న ప్రియదర్శిని కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల టీచర్స్,పరిశోధక విద్యార్థులు అభినందించారు.



### విద్యార్థులు జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి

**గుంటూరు కల్చరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :** కళాశాల విద్యార్థులు తమ భావి జీవితానికి సంబంధించిన లక్ష్యాన్ని స్థిరపరచుకొని ముందడుగు వేయాలని రాష్ట్ర ఇన్‌ఫర్మేషన్ కమీషనర్ బి.వి.రమణకుమార్ అన్నారు.బుధవారం స్థానిక హిందూ కళాశాలలో డాక్టర్ ప్రసాదరాయ కులపతి పురస్కార ప్రధానోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. సభకు కళాశాల పాలకమండలి అధ్యక్షుడు ఎస్.వి.ఎస్.సోమయాజీ అధ్యక్షత వహించారు.రమణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత పదవుల్లో రాణించిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలన్నారు.సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడి వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువత అవినీతి రాజకీయాలను ప్రక్షాళన చేసే దిశగా ఆలోచించాలన్నారు.రాష్ట్ర పోలీస్ కంప్లయింట్ అథార్టి మెంబర్ బి.ఉదయలక్ష్మి మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో ముందుకు నడిచే నిస్వార్థపరులు అవసరమన్నారు.సభను కళాశాల పాలకమండలి ఉపాధ్యక్షుడు ఎస్.వి.ఎస్ .లక్ష్మీనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా జేడి లక్ష్మీనారాయణ, రమణకుమార్,ఉదయలక్ష్మి దంపతులకు డాక్టర్ ప్రసాద్‌రాయ కులపతి పురస్కారాలను ఇచ్చి సత్కరించారు.వీరితో పాటు హిందూ కళాశాల శాఖాధ్యక్షులు డాక్టర్ యల్లాప్రగఢ మల్లికార్జునరావు, కళాశాల పరిపాలన విభాగం ఉద్యోగి డి.శివశంకర్ లకు డాక్టర్ ప్రసాదరాయ కులపతి విద్యా పురస్కారాలను ఇచ్చి సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సిహెచ్ రామకృష్ణమూర్తి ,ప్రిన్సిపాల్ పి.ఎం.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కె.వి.ఎస్.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జగన్ హఠావో, బుర్కా బచావో నిరసన కార్యక్రమంలో పోలీసులు నిర్బంధించిన టిడిపి మైనార్టీ నాయకులతో యువనేత ధనుంజయ, బిసి మహిళానేత రామలక్ష్మి.

# జగన్ హఠావో, బుర్కా బచావో నిరసనకు జగ్గయ్యపేటలో పోలీసుల ముందస్తు అరెస్టులు

**జగ్గయ్యపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** నరసాపురంలో జరిగిన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి బహిరంగ సభలో ముస్లిం మహిళల బుర్కా తొలగించి సభకు అనుమితించటాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాలతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించేందుకు సిద్ధమైన నాయకులను బుధవారం తెల్లవారుఝామున జగ్గయ్యపేటలో పోలీసులు ముందస్తు అరెస్ట్‌చేశారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ నాయకత్వంలో జగన్ హఠావో, బుర్కా బచావో నినాదంతో ఒక కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్‌కు మెమోరండమ్ ఇచ్చేందుకు సిద్ధమైన జగ్గయ్యపేట నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సత్తార్, విజయవాడ పార్లమెంట్ టిడిపి మైనార్టీ కార్యదర్శి షేక్ మదార్‌లను పోలీసులు నిర్భంధించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి యువనేత శ్రీరాం ధనుంజయ, పార్టీ పట్టణ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, కర్ల జోజి పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి మైనార్టీ నాయకులను కలుసుకుని పరామర్శించారు.

# విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
## పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు :** వెనుకబాటుతనాన్ని అధిగమించేందుకు విద్యే ఆయుధమని గుర్తించి విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకుండా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'జగనన్న విద్యా దీవెన' నాల్గో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి లబ్దిదారులైన విద్యార్థులకు రూ.34,97,81,299 విలువైన మెగా చెక్కును ఆయన అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లేకుండా ప్రతి త్రైమాసికానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందన్నారు. ఈ క్రమంలో జిల్లాలో నాలుగు విడదలలో కలపి జగనన్న విద్యా దీవెన క్రింద సుమారు 55వేల మంది విద్యార్థులకు రూ.144.25 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. బడుగు, బలహీన విద్యార్థుల చదువుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి ఇదే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. దీంతో పాటు వసతి దీవెన పథకంలో కూడా మరో రూ.109 కోట్లకు పైగా ప్రయోజనం కలిగించినట్లు చెప్పారు. అమ్మ ఒడి, విద్యా కానుక, పాఠశాలల్లో నాడు-నేడు, మధ్యాహ్న భోజనం తదితర పథకాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సురేష్ అన్నారు. పేదరికాన్ని అధిగమించేలా మెరుగైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. విద్య మీద చేసే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పేదరికం వల్ల ఎవరూ విద్యకు దూరం కాకూడదనే ఆశయంతో ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సహాయాన్ని సమర్థంగా వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, బీసీ సంక్షేమ అధికారి అంజల, మైనార్టీల సంక్షేమ అదికారి ఝాన్సీ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమాధికారి అర్చన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం
## - మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారే

**కోడుమూరు, నవంబర్ 30, ( ప్రభాతవార్త ) :** కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో బుధవారం మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీ వ్ర గాయాలకు గురైయ్యారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. వివరాలు ఇలా ఉన్నాయి. కోడుమూరు నుంచి ఎపి21 బిజి 8147 గల కారులో కర్నూలుకు వెళ్తూన్న షిఫ్టు కారు ప్రమాదవశాత్తు కల్వర్టును ఢీ కొనగా కారులో ప్రయాణిస్తున్న నల్గురులో ఒకే కుటుంబానికి చెందిన మంగళి ఎల్లమ్మరాజు(54), మంగళి వెంకటస్వామి(66), మంగళి నారాయణ (23)లు అక్కడిక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్ రఘునాయక్‌కు తీవ్రగాయాలకు గురి కావడంతో అతనిని వైద్య చికిత్సల కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో మంగళి వెంకటస్వామికి కృతిమ కాలు కొరకు తుగ్గలిలోని ఆర్‌డిటి ఆసుపత్రిలో చికిత్స చేసుకొని తిరిగి ప్రయాణం చేశారు. అక్కడి నుంచి కోడుమూరు నుంచి వారి స్వంత ఊరికి బయల్దేరారు. వీరంతా ప్రమాదవశాత్తు కోడుమూరు దగ్గర మృత్యువాతకు గురైయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు హుటా హుటిని సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కోడుమూరు సిఐ శ్రీద్దర్ మాట్లాడుతూ మృతులంతా నందికొట్కూరు తాలుకా మిడుతూరు మండలం అలగనూరు గ్రామానికి చెందిన వారు గుర్తించామన్నారు. కారు అతివేగంగా రావడంతో ఈ వేగం వల్ల టైరు పగలడంతో ఎదురుగా ఉన్న కల్వర్టును ఢీ కొట్టిందన్నారు. కల్వర్టును ఢీ కొట్టే సమయంలో ఎదురుగా మరో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొట్టగా మోటార్ సైకిలిస్టు కోడుమూరుకు చెందిన చిన్న ఖాసీంకు గాయాలు కాగా అతనిని కూడా చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు.

# వంటగ్యాస్ లీకై కాలిన వస్తువులకు రూ. 3.83 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశం

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 30, ప్రభాతవార్త:** వంట గ్యాస్ లీక్ అయి మంటలు సంభవించి వస్తువులు కాలిపోయిన బాధితుడికి రూ. 3.83 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ బుధవారం తీర్పునిచ్చారు. ఈ మేరకు ఐసీఐసీఐ లంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీని ఆదేశిస్తూ తీర్పు ఇచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరు జెఆర్ పేటకు చెందిన మాడపర్తి కిషోర్ ఇంటిలో 2017 డిసెంబరు 16న ఇండేన్ గ్యాస్ సిలిండర్ లీక్ అయి మంటలు వ్యాపించి వస్తువులు కాలిపోయాయి. తమకు నష్టం కలిగినందుకు ఐసీఐసీఐ లంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి రూ. 5.63 లక్షల నష్టపరిహారం అందించాలని వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు సీసీ నెంబరు 24/2019 కేసు దాఖలు చేసి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్, ఐసీఐసీఐ లంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌ను ప్రతివాదులుగా చేర్చారు. కేసును విచారించిన వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ అవడం వలనే మంటలు వ్యాపించి వస్తువులు కాలిపోయాయని నిర్ధారణకు వచ్చి బాధితుడికి రూ. 3.83 లక్షల నష్టపరిహారం 2017 డిసెంబరు 16వ తేదీ నుంచి 9 శాతం వడ్డీతో చెల్లించాలని, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.5వేలు తీర్పు చెల్లించాలని ఆదేశించారు. ఈ మొత్తాన్ని తీర్పు వెలువడిన 45 రోజుల్లో ఇవ్వాలని స్పష్టం చేశారు.

# నాడు-నేడు పనులు పరిశీలించిన క్వాలిట్ కంట్రోల్ అధికారులు

**సీతారామపురం(నెల్లూరు) నవంబర్ 30 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని సీతారామపురం మండలం బసినేనిపల్లి ,సీతారామపురం, ఒగురువాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకం కింద రెండోవ దశ పనులను క్వాలిటి కంట్రోల్ ఏపిఇడబ్ల్యూఐడిసి ఇఇ శ్రీనివాస్‌కుమార్ ,డిఇఇ మహేంద్ర బుధవారం పరిశీలించారు. జరిగిన పనులపై సంతృప్తి వ్యక్తపరచారు. నిధులకు సంబంధించి రిజిష్టర్లు తనీఃచేశారు.పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు.

ఈకార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్‌వలి,ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిఆర్‌పిలు,పేరంట్స్ కమీటి చైర్మన్లు గుత్తేదారులు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ఎస్.ఏ.ఎస్ కామేశ్వరరావు 49వ సంస్మరణసభ

**దాచేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:** ఎస్.ఏ.ఎస్ కామేశ్వరరావు 49వ వర్ధంతి స్థానిక సబ్‌డివిజన్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధులుగా మాచర్ల హరిబాబు పాల్గొని కామేశ్వర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ ఎస్.వి.ఎస్.అని నినాదాలు మార్మోగాయి. ఈ సందరబ ంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేజ్ రివిజన్ జరిగి మెరుగైన జీతాలు తీసుకొంటున్నామంటే దానికి



కారణం ఆనాడు ఎస్.ఏ.ఎస్ కామేశ్వరరావు ఆత్మ బలిదానమేనన్నారు. విద్యుత్ బోర్డులోని ఉద్యోగుల స్తితిగతులు ప్రత్యేక్షంగా చూసి చలించిపోయి ఉద్యోగ సంఘ స్థాపించి విద్యుత్ కార్యాలయాల్లో వారిని కలుపుకొని పోయి ఎమర్జెన్సీ, ఎల్.డి.సిలుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేసిన ఘనత కామేశ్వరరావుదేనని కొనియాడారు. అనంతరం అనాధలకు పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యాక్రమంలో దాచేపల్లి డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.విరేశ్వరరావు, జనసందీప్‌కుమార్, ఏఒ ,ఏఈ బి.భగవాన్.డి.నాగేశ్వరరావు, 327యూనియర్ సెక్రటరీ ఎస్.పరవేశ్వరరావు తదితర విద్యుత్ అధికారులు పాల్గోన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేయాలి

**కొల్లిపర, నవంబరు 30 ప్రభాతవార్త:** సీపీఎస్‌ను రద్దు చేయాలని యూటిఎఫ్ జిల్లా నాయకురాలు ఆదిలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో యూటిఎఫ్ కొల్లిపర మండల కౌన్సిల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.



యూటిఎఫ్ నాయకుడు వి.మృత్యుంజయరావు అద్యక్షతన జరిగిన సమావేశంలో ఆదిలక్ష్మి మాట్లాడుతూ .ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావలసిన అన్ని బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు యూటిఎఫ్ పోరాటం చేయటానికి సిద్దంగా ఉందన్నారు. అనంతరం కొల్లిపర మండల నూతన కమిటీ అద్యక్షుడుగా సీహెచ్.శంకరరావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ కాళేషావలి, ఉపాద్యక్షుడుగా శ్యామలను ఎన్నుకున్నారు. సమావేశంలో గుదిబండి రజనీకాంత్‌రెడ్డి, సుగుణకుమారి, ప్రభుదాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.


## హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**పెదకూరపాడు, నవంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని దొడ్లేరు గ్రామంలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఆరోగ్య సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పి భూలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో ప్రేమతో నడిచి వారు సాధారణ జీవితం గడిపేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె.బుల్లిబాబు, సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## పేదరికం నుంచి బయట పడటం చదువుల వల్ల సాధ్యం

### తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

**తుళ్లూరు, నవంబర్30, ప్రభాతవార్తః** రాష్ట్రంలో విద్యార్థుల తలరాతలు మార్చడం కోసమే విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. బుధవారం తుళ్లూరు మండల పరిధిలోని పెదపరిమి గ్రామంలో విద్యా దీవెన నిధులు విడుదల సందర్భంగా రూ.3.29(నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు) మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ఏ బిడ్డకైనా అతిగొప్ప దీవెన ఏదైనా ఉంటుదంటే అది చదువే.. ఇది ఏ ఒక్కరూ కొల్లగొట్టలేని ఒక ఆస్తి అన్నారు. పేదరికం నుంచి బయట పడటం చదువు వల్లే సాధ్యమవుతుందన్నారు. ఇందులో భాగంగానే కేవలం ప్రాథమిక విద్యను మాత్రమే కాకుండా పెద్ద చదువులన్నీ కూడా పేదలకు హక్కుగా మారుస్తూ వంద శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఇలాంటి పథకం దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలోనూ లేదని.. ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే అమలవుతోందన్నారు. ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందినీ చదివిస్తున్నామని.. అక్కచెల్లెమ్మల్లకు అన్నగా.. తమ్ముడిగా.. మీ ఇంటి మనిషిగా జగనన్న అండగా ఉంటున్నారన్నారు. గత ప్రభుత్వం



ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 2017-18, 2018-19కి సంబంధించి రూ.1,778 కోట్లు వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే పిల్లల కోసం చిరునవ్వుతో చెల్లించిందన్నారు. జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, మనబడి నాడు- నేడు, ఇంగ్లీష్ మీడియం, బైజూస్‌తో ఒప్పందం, ఉన్నత విద్యలో విప్లవాత్మక మార్పుల్లో భాగంగా కరిక్యులమ్‌లో మార్పులు చేశాం అన్నారు. మూడేళ్లలో ఒక్క విద్యారంగం మీదే రూ.54.9 వేల కోట్లు ఖర్చు పెట్టాం అన్నారు.

## కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యురాలు రమాకుమారి మృతి



**గుంటూరు అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యురాలు పొగతోట రమాకుమారి బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ రమాకుమారి పార్టీ సిద్దాంతాల కనుగుణంగా పనిచేసి భాజపా బలోపేతానికి విశేష కృషిచేశారన్నారు. ఆమె మృథి భాజపాకు తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు తెలిపారు.

## ప్రజల్లో దేశభక్తిని పెంపొందించిన గురజాడ

**గుంటూరు అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త :** కన్యాశుల్కానికి వ్యతిరేకంగా పోరాడి మహిళలకు అండగా నిలిచిన మహానీయుడు గురజాడ అప్పారావు అని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు పేర్కొన్నారు. బుధవారం గురజాడ వర్థంతిని పురస్కరించుకొని జనసేన నేతలు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు రామచంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాధ్, జిల్లా కార్యదర్శి మేకల రామయ్య, నెల్లూరు రాజేష్, తుమ్మల నరసింహారావు, దాసరి వెంకటేశ్వరరావు, మధులాల్ ,శేషు, మహాంకాళి శీను, పటేళ్ళ మల్లికార్జున్, గోపిశెట్టి సాయి, తదితరులు పాల్గొన్నారు.



**-నేరెళ్ళ సురేష్ ఆధ్వర్యంలో**

...జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరెళ్ళ సురేష్ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర భంగా సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో గురజాడ బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేసిన యోధుడన్నారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర ఉపాధ్యక్షులు చింత రేణుకరాజు, ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి ఉపేంద్ర, చామర్తి ఆనంద్ సాగర్ కార్యదర్శులు సోము ఉదయ ్, త్రిపుర, బండారు రవీంద్రకుమార్, పాములూరి కోటేశ్వరరావు, బొమ్మకంటి కవిత, మహబూబ్ భాషా, గుండాల శ్రీనివాసరావు, బొడు ్డపల్లి రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శులు ఉదయ్‌కుమార్, పులిగడ్డ గోపి, నాగేంద్ర సింగ్, సాంబయ్య, సుంకే శ్రీనివాసరావు, బండెల నవీన్‌బాబు, కొత్తకోటి ప్రసాద్, బూషయ్య, కిషోర్ జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## భావితరాలకు ఒక విలువైన సంపద "పొయిట్రీ వర్క్‌షాప్"

**గుంటూరు కల్చరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :** సంకలనకర్త ఏటుకూరు ప్రసాదరావు భావితరాలకు అందించినటువంటి ఒక విలువైన సంపదలాంటిది "పొయిట్రీ వర్క్‌షాప్" అని అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అన్నారు. స్థానిక ఏఎల్ బిఈడి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుంటూరు విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవాల్లో భాగంగా అరసం ఆధ్వర్యంలో బుధవారం అభ్యుదయ సాహితీవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై తెలుగు కవుల చేతిరాతం కవితా సంకలనమైన "పొయిట్రీ వర్క్‌షాప్" ఆవిష్కరణ సభ జరిగింది. "పొయిట్రీ వర్క్‌షాప్" కవితా సంకలనాన్ని వల్లూరు శివప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని భద్రపరుస్తుంది...భవిష్యత్ తరాలకు అందిస్తుంది సాహిత్యాభిమానులు, సాహిత్య సంస్థలేనని చెబుతూ ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రచురింపచేసినందుకు సంపాదకులకు కృతజ్ఞతాభి వందనాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తొలుత అరసం జిల్లా కార్యవర్గ సభ్యులు బుల్లా రవికుమార్ సభకు స్వాగతం పలికారు. ఈ ఆవిష్కరణ సభలో గుంటూరు విశాలాం ధ్ర బుక్ హౌస్ మేనేజర్ మురకొండ మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్30, ప్రభాతవార్త:** గుంటూరు ద్విచక్రవాహనంపై వెళుతున్న షేక్ నాగూర్ ప్రమాదవశాత్తు బోయపాలెం వద్ద ప్రైవేట్ ట్రావెల్స్‌ను వెనుకనుంచిడీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అతని కాళ్లకి తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో గుంటూరు వెళుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి సంఘటన గమనించి తన కారునునిలిపివేసి ప్రమాదంలో గాయపడ్డ యువకుడిని పరామర్శించారు. 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయగా ఎంతసేపటికి రాకపోవటంతో ప్రత్తిపాటి ఆ



ట్రావెల్స్ బస్‌లోనేగాయపడ్డ యువకుడిని కెయంసికి తరలించే ఎర్పాటు చేశారు. కెయంసి వైద్యులతో మాట్లాడి ఆ యువకుడికి మెరుగైన చికిత్స అందించమని కోరారు. అనంతరం పశ్చిమ గోదావరి జిల్లాలో జరగనున్న చంద్రబాబు నాయుడు పర్యటనకు తరలివెళ్లారు. అంత హడావుడిలో కూడా యాక్సిడెంట్ భాదితుడిని ఆదుకొని ఎర్పాట్లను పర్యవేక్షించి ప్రత్తి_పాటి తన మానవత్వాన్ని చాటుకోవటం విశేషం.

## దండమూడి మనోజ్ భౌతిక కాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, నవంబర్30, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నేత దండమూడి మనోజ్ మృతి చెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం విజయవాడలో మనోజ్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ



సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరుజిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా తులాబందుల మణిదీప్

**చిలకలూరిపేట, నవంబర్30, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన తులాబందుల మణిదీప్ నియమితు లయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అడ్డగిరి ద్వారకావాసు నియామక పత్రాన్ని నరసరావుపేటలో



జరిగిన ఓ కార్యక్రమంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల మురళి, చింతా పుల్లారావు, కొత్తూరి కిషోర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్తూరి కోటేశ్వరరావు, ప్రవల్లిక, సత్యం, గౌరు శ్రీనివాసరావు, గజవల్లి ఆదినారాయణ, గాదంశెట్టి రాంబాబు, లక్ష్మణ్, తదితరులుపాల్గొని అభినందనలు తెలియచేశారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేత

**చిలకలూరిపేట, నవంబర్30, ప్రభాతవార్త:** పసుమర్రు మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా పరిషత్ వారు అందించిన విద్యా జ్యోతి స్టడీమెటీరియల్‌ను పాఠశాల లో 10వ తరగతి



చదువుతున విద్యార్థిని, విద్యార్థులందరుకూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటి ఛైర్మన్‌యర్రం వెంకటసుబ్బయ్య, ప్రధానోపాద్యాయుడు షేక్ మహ్మద్ యాసీన్, ఉపాద్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉచిత భోజనం

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉచిత భోజనం 74వ రోజు బుధవారం అన్న క్యాంటీన్ ఉచిత భోజనం నిర్వహించారు. నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు నెలల నుండి ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పేదలకు ఉచితంగా భోజనం అందించడం, పేదవాడి ఆకలి తీర్చడం తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. మాజీ



సిఎం నారాచంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.

## మంచి చేయాలనే సంకల్పంతో అభివృద్ధి

### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**పెదకూరపాడు, నవంబర్ 30 ప్రభాతవార్త :** మంచి చేయాలనే సంకల్పంతో అభివృద్ధిని నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడులో జగనన్న విద్యాదీవెన నిధులను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధిని చేయలేదన్నారు. విద్యాదీవెన పథకం ద్వారా జూలై, సెప్టెంబర్ త్రైమాసిక నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గానికి రూ.3.58 కోట్ల నిధులు



విద్యార్థుల తల్లుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. జగనన్న అందిస్తున్న విద్య పథకాలతో విద్యార్థులు బాగా చదువుకొని కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరికైనా సహాయం చేసేందుకు తాను ముందుంటానని తెలిపారు. యువతలో మార్పు వస్తేనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. కృష్ణానదిపై బ్రిడ్జికి రూ.70 కోట్ల త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే శంకరరావు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బెల్లంకొండ మీరయ్య, నియోజకవర్గ నాయకులు సాంబిరెడ్డి, శివాజీ, హనుమంతరావు, షరీఫ్, అనీల్‌కుమార్, గోవిందరావు, యోహాను పాల్గొన్నారు.

## గ్రామాల్లోకి వస్తే ఏం చేశారని ప్రతిపక్షాలను నిలదీయండి

**బెల్లంకొండ, నవంబర్ 30 ప్రభాతవార్త :** అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోకుండా ఇప్పుడు మళ్ళీ గ్రామాల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్షాలను ప్రజలే నిలదీయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం బెల్లంకొండలో రెండో రోజు పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్ళలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలించిన వాళ్ళు కనీసం స్కూళ్ళలో టాయిలెట్లు కట్టారా, ఒక్క రోడ్డు వేశారా, ఒక్క ఆస్పత్రి కట్టారా అని ప్రశ్నించారు. తమ హయాంలో పాఠశాలల రేపురేఖలు మార్చామన్నారు. బెల్లంకొండకు జూనియర్ కాలేజ్ తెచ్చామన్నారు. గత పాలకులు తెప్పించలేకపోయిన ఆస్పత్రి కోసం తాము రూ.2.5 కోట్లు మంజూరు చేశామన్నారు. బెల్లంకొండలో సంక్షేమానికి రూ.14.3 కోట్లు, అభివృద్ధికి రూ.4.5 కోట్లు



తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. నాడు - నేడు ద్వారా రూ.90 లక్షలతో స్కూళ్ళు బాగు చేశామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.93 లక్షలతో ఇంటింటికి సురక్షిత మంచినీరు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. బెల్లంకొండలో ఎక్కువగా ఉన్న ముస్లిం సోదరుల కోసం రూ.25 లక్షలతో షాదీఖానా ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా రూ.40 లక్షలతో మార్కెట్‌యార్డు గోడౌన్‌ను నిర్మిస్తున్నామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోని వ్యక్తులు ఇప్పుడు ఇదేం ఖర్మరా బాబూ అనే కార్యక్రమం పెట్టారని, దాన్ని చూసి ప్రజలు కూడా మాకు ఇదేం ఖర్మరా అనుకుంటున్నారని ఎద్దేవా చేశ్వారు. టిడిపి నేతలు గ్రామాల్లోకి వసూప్త వాళ్ళేం చేశారని గట్టిగా నిలదీయాలన్నారు. జగనన్న డబ్బు ఇంటికి పంపిస్తున్నారు. మీ హయాంలో ఏం చేశారని ప్రశ్నించాలన్నారు. చెప్పిన హామీలు తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి అని, ఇప్పుడు అర్హులైతే చాలు సంక్షేమ సాయం ఇంటికే వస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని బేరీజు వేసుకొని తేడా తెలుసుకోవాలని కోరారు. మంచి చేసే సత్తాతో పాటు అభివృద్ధి చేయగల సమర్థులను గుర్తించి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## గడపగడపకు వైకాపా విజయవంతం అవాస్తవం

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** పోలీస్ పహారా, పరోక్ష బెదిరింపుల నడుమ గడపగడపకు వైకాపా కార్యక్రమం నిర్వహిస్తూ సమస్యలు ఏమి లేవని చెప్పుకోవడం గొప్పకాదని బిజెపి నాయకులు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ గడపగడపకు వైకాపా కార్యక్రమం



విజయవంతం అని చెప్పుకోవడం సరైంది కాదన్నారు. గడపగడపకు వైకాపా కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు వచ్చే సమయానికి వాలంటీర్లు, కౌన్సిలర్లు వార్డుల్లోని ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ సమస్యలు ఏమి లేవని చెప్పాలని లేని పక్షంలో పథకాలు రాకుండా నిలుపుదల చేయిస్తామని బెదిరిస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు వేపూరి వెంకటేశ్వర్లు, గద్దం శివశంకరరావు, మురారిశెట్టి కోటేశ్వరరావు, ఎద్దులదొడ్డి రమేష్ తదితరులు ఉన్నారు.

## జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో జరిగే ఉత్తరాంధ్ర పొలికేక ను జయప్రదం చేయాలని న్యాయవాది, పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జొన్నలగడ్డ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగిన కరపత్రాల



ఆవిష్కరణలో ఆయన మాట్లాడారు. బహుజన, గిరిజన మైనార్టీ ప్రజలపై రోజు రోజుకి ప్రభుత్వ అరాచకాలు, దాడులు పెరిగిపోతున్నాయన్నారు. డాక్టర్ సుధాకర్‌తో ప్రారంభమైన దాడులు నేటికీ ఆయా వర్గాలపై రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనులకు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కేవలం రాజ్యాధికారం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాదినీడి శ్రీనివాస్ యాదవ్, మేదర అనీల్‌కుమార్, నాయకులు కొరబండి ఆంథోని, షేక్.హైదర్ ఆలీ, మస్తాన్‌వలి, జిల్లెళ్ళ పాల్‌రాజ్, పాపాబత్తుల ప్రభుదాస్, గొర్రెపాటి వెంకట్రావు, మాతంగి సుధాకరరావు, కొరబండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి కళామండలి పూర్వ కార్యదర్శి యస్.వి.యస్.ఆర్.ప్రసాదరావు కన్నుమూత

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** ప్రముఖ కళాకారులు, కళా రంగానికి విశిష్ఠ సేవలందించిన వ్యక్తి, మా ప్రగతి కళామండలి పూర్వ కార్యదర్శి యస్.వి.యస్.ఆర్.ప్రసాదరావు అకాల మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతికలగాలని ప్రగతి కళా మండలి గౌరవ అధ్యక్షులు నూతలపాటి సాంబయ్య మాస్టారు, అధ్యక్షులు కంబాల సత్యనారాయణ, కోశాధికారి కర్నాటి మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు యర్రా ఆదినారాయణ, పులహరి గోవిందు, భానోజీ, అమర్‌నాథ్, పత్రి నరసింహారావు. మధు, శేఖర్‌లు కోరుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రసాదరావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కోర్టుకు హాజరు కాకుండా నిందితుడు పరార్



**పెదకూరపాడు, నవంబర్ 30 ప్రభాతవార్త :** పెదకూరపాడులోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన గంజి సాంబశివరావు పరారీలో ఉన్నట్లు ఎస్.ఐ. కృష్ణారావు బుధవారం తెలియజేశారు. గత మూడేళ్ళ నుండి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుతిరుగుతున్నట్లు తెలిపారు. అతనిపై 130, 498, 307 సెక్షన్‌లతో కేసు నమోదై ఉందన్నారు. తెలుగుభాష మాట్లాడుతూ చామనఛాయ ఉన్న సాంబశివరావు ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ.కృష్ణారావు కోరారు.

## అయ్యప్పస్వామి సద్ది దాతలకు సన్మానం

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్పస్వాములకు సద్ది ఏర్పాటు చేసిన దాతలను ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ చౌటా శ్రీనివాసరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలధారణ స్వాములకు సద్ది ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అయ్యప్పస్వామి వారికి దీవెనలు అందించాలని కోరుకున్నారు.



## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**పెదకూరపాడు, నవంబర్ 30 ప్రభాతవార్త :** టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు బుధవారం అందజేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే శంకరరావు తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎమ్మెల్యే శంకరరావు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వీరాంజనేయరావు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## మండల పార్టీ అధ్యక్ష ఏకగ్రీవ ఎన్నిక సరికాదు

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మండల పార్టీ అధ్యక్షులను ఏకపక్షంగా ఎన్నుకోవడం సరికాదని తెలుగుదేశంపార్టీ నాయకులు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలోనైనా



గ్రామస్థాయి పార్టీ అధ్యక్ష, కార్యదర్శులను అందరి ఆమోదంతోనే మండల పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరుగుతుందని, కాని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలోని గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శుల, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించకుండా నూతన మండలపార్టీ అధ్యక్షులు అంటూ పార్టీ ఏర్పాటు చేసిన కమిటీ నిర్ణయించడం తగదన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపాతో జత కట్టి ఆ పార్టీ గెలుపుకు కృషి చేశారన్నారు. నకరికల్లు మండల పార్టీ అధ్యక్షులు పట్టణ పార్టీ అధ్యక్షులుగా ఉండేవారని ఈసారి ఎక్కడా స్థానం లేకపోవడం శోచనీయమన్నారు. అందరి అభిప్రాయాలను తీసుకొని ఎంపిక చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## యూనివర్శిటీ పరీక్షలలో కాకతీయ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అత్యధిక మార్కులు

**పెదకూరపాడు, నవంబర్ 30 ప్రభాతవార్త :**

ఆచార్య నాగార్జునయూనివర్శిటీ పరీక్షలలో కాకతీయ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అత్యధిక మార్కులు లభించాయి. కాకతీయ డిగ్రీ కళాశాలకు చెందిన బిఎస్సీ జనరల్ గ్రూపులో నూరుశాతం ఫలితాలు సాధించారు. షేక్.అమీన్ 99 శాతం, టి.అనురాధ 95 శాతం మార్కులతో యూనివర్శిటీలో స్థాయిలో అత్యధిక మార్కులను సాధించారు. విద్యాదీవెన, విద్యావసతి నగదు జమ చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దివి లలితబాబు, ప్రిన్సిపాల్ అశోక్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.






# వన్డేసిరీస్ న్యూజిలాండ్ సొంతం!

## వర్షంతో రద్దయిన మూడో వన్డే

**ఆక్లాండ్:** న్యూజిలాండ్ భారత్ మధ్య జరిగిన చివరి వన్డే వర్షం కారణంగా ఫలితం రాకుండానే రద్దయింది. టాస్ మోడీ ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ 47.3 ఓవర్లలో 219 పరుగులకు ఆలౌట్‌కాగా బదులుగా కివీస్‌జట్టు 18 ఓవర్లలో ఒక వికెట్‌నష్టపోయి 104 పరుగులుచేసింది. ఈ దశలో వర్షం రావడంతో మ్యాచ్‌ను నిలిపివేసారు.ఎంతకీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. డక్‌వర్త్‌లూయిస్ నిబంధనలప్రకారం ఫలితం తేలడానికి కనీసం 20 ఓవర్లు ఆడాల్సి ఉండగా మ్యాచ్ 18ఓవర్లుమాత్రమే సాగడంతో కివీస్ 50 పరుగులు ఎక్కువచేసినప్పటికీ కివీస్‌ను విజేతగా ప్రకటించలేదు. అయితే భారత్ సిరీస్‌ను మాత్రం చేజిక్కించుకోలేకోయింది. 18 ఓవర్లకే న్యూజిలాండ్ భారత్‌కంటే 50 పరుగులు తేడాతో నలిచింది. ఫిన్ అలెన్ 54 బంతుల్లో 57 పరుగులు ఎనిమిదిఫోర్లు, ఒకసిక్స్ సాధించాడు. దేవాన్‌కాన్వే 51 బంతుల్లో 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. అలెన్‌కు మంచి సహకారం ఇచ్చాడు. సిరీస్‌ను న్యూజిలాండ్ 1:0తేడాతో కైవసంచేసుకుంది. అంతకుముందు టీమిండియా సాధారణ స్కోరుకే పరిమితం అయింది. కివీస్‌బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో 47.3 ఓవర్లలో 219పరుగులకే ఆలౌట్ అయింది. వాషింగ్టన్‌సుందర్ 64 బంతుల్లో 51పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, ఒకసిక్స్‌సాధించాడు. శ్రేయస్ అయ్యర్ 59 బంతుల్లో 49 పరుగులు ఎనిమిది ఫోర్లుతో రాణించారు. శిఖర్‌దావన్ 45 బంతుల్లో 28 పరుగులుమూడుఫోర్లు ఒకసిక్సర్ పర్వాలేదనిపించాడు. రిషబ్‌పంత్ పది, శుభ్‌మన్‌గిల్ 13, సూర్యకుమార్‌యాదవ్ ఆరు దీపక్ హుడా 12 పరుగులకే విఫలం అయ్యారు. ఆడమ్ మిల్నే డారిల్‌మిచెల్ చెరోమూడు వికెట్లతో టీమిండియా పతనం శాసించారు. టిమ్‌సౌదీ రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. లూకీ ఫెర్గుసన్ మిచెల్ శాంట్నర్‌లకు చెరోవికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు మంచి ఆరంభం అందించారు. బౌలింగ్‌కు అనుకూలించడంతో శిఖర్‌ధావన్, గిల్ ఆచితూచి ఆడారు. వీలు చిక్కినపుడల్లా బౌండరీలుబాదారు. అయితే సెట్ అవుతున్న జోడీని మిల్నే విడదీశాడు. 13 పరుగులుచేసిన గిల్ మిల్నే బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. 39 పరుగులవద్ద టీమిండియా తొలివికెట్‌నష్టపోయింది. తర్వాత శిఖర్‌ధావన్ కూడా ఔట్ అయ్యాడు.మిల్నేబౌలింగ్‌లోనే 28 పరుగులుచేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీనితో 55 పరుగులవద్ద రెండో వికెట్‌నష్టపోయింది. తర్వాత పంత్ పదిపరుగులతోమరోసారి తన చెత్తఫాం కొనసాగించాడు. టి20ల్లో రెచ్చిపోయిన సూర్యకుమార్ వన్డేల్లో మాత్రం మరోసారి నిరాశపరిచాడు. వాషింగ్టన్‌సుందర్ టీమిండియాను ఆదుకున్నాడు. వీలున్నపుడల్లా కబౌండరీలు బాదుతూ టెయిలెండర్లసాయంతో స్కోరు బోర్డును ముందుకుతీసుకువెళ్లాడు. ఈ క్రమంలో టీమిండియా స్కోరు 200 దాటింది. వాషింగ్టన్‌సేఉందర్ తన అర్ధసెంచరీకూడా పూర్తిచేసుకున్నాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయాడు. దీనితో 219 పరుగులవద్ద టీమిండియా ఇన్నింగ్స్ ముగిసింది. తొలివన్డేలో విజయం సాధించడంతో న్యూజిలాండ్ ఇపుడు 1:0తో వన్డేసిరీస్‌ను సొంతంచేసుకుంది. టి20 సిరీస్‌లోనూ తొలిమ్యాచ్ వర్షం కారణంగా రద్దుకాగా రెండో టి20లో భారత్ విజయం సాధించింది. మూడోమ్యాచ్‌లోభారత్ లక్ష్యఛేదనలో ఉన్న సమయంలో వర్షం కురవడంతో డక్‌వర్త్‌లూయిస్ నిబంధనలప్రకారం మ్యాచ్‌టైగా ప్రకటించారు. దీనితో టి20 సిరీస్‌ను టీమిండియా 1:0తేడాతో గెలిచింది.

### అట్టహాసంగా అర్జున క్రీడా
## అవార్డులు ప్రధానం
### తెలంగాణనుంచి నిఖత్‌జరీన్‌కు అర్జున అవార్డు



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతిభవన్‌లో జాతీయ క్రీడాపురస్కారల ప్రధానం వైభవంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివిధక్రీడల్లోప్రతిభచూపించిన క్రీడాకారులకు పురస్కారాలు అందించారు. ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును టేబుల్‌టెన్నిస్ లెజెండ్ ఆచంట శరత్‌కమాల్ అందుకోగా అర్జున అవార్డును 25 మంది క్రీడాకారులు స్వీకరించారు. భారత స్టార్ బాక్సర్ తెలంగాణ బిడ్డ నిఖత్‌జరీన్ అర్జున అవార్డు అందుకుంది. ఆమెతోపాటే టెన్నిస్‌ప్లేయర్ ఆకుల శ్రీజ కూడా ఉంది. రోహిత్‌వర్మ చిన్ననాటికోచ్ దినేష్ లాడ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇచ్చారు. అర్జున అవార్డుల్లో అథ్లెటిక్స్ లో సీమా పూనియా, ఆల్డస్‌పాల్, అవినాష్ సాబుల్, బ్యాడ్మింటన్‌లో లక్ష్యసేన్; హెచ్‌ఎస్‌ప్రణయ్, బాక్సింగ్‌లో అమిత్, నిఖత్‌జరీన్, చెస్‌లో భక్తి కులకర్ణి, ఆర్‌ప్రజ్ఞానంద, హాకీలో దీప్‌గ్రేస్ ఇక్కా, జుడోలో సుశీలాదేవి, కబడ్డీలో సాక్షికుమారి, లోన్‌బాల్‌లో నయన్‌మోని సైకియా, మల్కాంబ్‌లో సాగర్ ఓవల్కర్, షూటింగ్‌లో ఎలవెనిల్ వలరివన్, ఓంప్రకాష్ మిథర్వాల్, టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ ఆకుల, వెయిట్‌లిఫ్టింగ్ వికాస్ ఠాకూర్, రెజ్లింగ్ అన్షు, సరిత, వుషులో పర్వీన్, పారా బ్యాడ్మింటన్‌లో జోషి, తరుణ్‌ధిల్లాన్, పారా స్విమ్మింగ్‌లో స్వప్నిల్‌పాటిల్, చెవిటి బ్యాడ్మింటన్‌లో జెర్లిన్ అనికాజె లు అర్జున అవార్డులు అందుకున్నారు. ఇక ద్రోణాచార్య అవార్డుల్లో కోచ్‌లకు జీవన్‌జోత్‌సింగ్ తేజ(ఆర్చరీ), బాక్సింగ్‌లో మహ్మద్ అలీకమర్, పారాషూటింగ్‌లో సుమా షిరూర్, రెజ్లింగ్‌లో సుజిత్‌మాన్‌కు పురస్కారాలు అందాయి. జీవితకాలపురస్కారం కింద దినేష్ లాడ్(క్రికెట్) ఫుట్‌బాల్ బిమల్‌ఘోష్, రెజ్లింగ్ రాజ్‌సింగ్‌లకు దక్కింది. ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు అథ్లెటిక్స్‌లో అశ్విని అక్కుంజీ, హాకీలో ధరమ్‌వీర్‌సింగ్; కబడ్డీలో బిసి సురేష్, పారా అథ్లెటిక్స్‌లో నీర్‌బహదూర్‌గురుంగ్‌లకు దక్కాయి. నేషనల్ క్రీడా ప్రమోషన్ అవార్డు ట్రాన్స్ స్టేడియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ సంస్థకు, కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, లడక్ స్కీ అండ్ స్నోబోర్డు అసోసియేషన్‌లకు దక్కాయి.




### బిసిసిఐ సెలక్టర్‌రేసులో
## సన్‌రైజర్స్ ఫీల్డింగ్‌కోచ్

**న్యూఢిల్లీ:** బిసిసిఐ కొత్త సెలక్షన్‌కమిటీ ఏర్పాటుకోసం దరఖాస్తులుపిలిస్తే గడువు ముగిసేనాటికి 50 దరఖాస్తులు వచ్చినసంగతి తెలిసిందే. సెక్షన్ ప్యానెల్ లోపనిచేసేందుక సన్‌రైజర్స్ ఫీల్డింగ్‌కోచ్ హేమంగ్ బదానిసహా పలువురు మాజీలు దరఖాస్తుచేసారు. మాజీ కీపర్ నయాన్ మోంగియా, శివ్‌సుందర్‌దాస్; మనిందర్ అమర్‌నాథ్, అజయ్‌రాత్రా తదితరులు సెలక్టర్ రేసులో ఉన్నారు. ఐదుగురుసభ్యులతో కొత్త సెలక్షన్ కమిటీ ఏర్పాటవుతోం ది. శివ్‌సుందర్‌దాస్‌ప్రస్తుతం పంజాబ్‌జట్టు బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరి స్తున్నారు. నేషనల్ క్రికెట్ అకాడమీలోపనిచేసిన ఆయన భారత మహిళల జట్టు బ్యాటింగ్‌కోచ్‌గాను పనిచేసారు. ఐపిఎల్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ ఫీల్డింగ్‌కోచ్‌గా ఉన్న హేమంగ్‌బదానిసైతం సెలక్టర్‌పోస్టుకోసం పోటీపడు తున్నాడు. తమిళనాటు ప్రీమియర్‌లీగ్‌లో వరుసగా మూడుసార్లు టైటిల్ గెలిచిన చెపాక్‌సూపర్ లీగ్‌కు ఆయన హెడ్‌కోచ్‌గా వ్యవహరించాడు. సెలక్ట ర్‌రేసులో ఉన్న అభ్యర్థుల్లో సీనియర్ నయన్‌మోంగియా ఒకరు. ఆయన 44 టెస్టులు 140 వన్డేల్లోభారత్‌కు ఆడారు. బరోడా టీమ్‌కు సీనియర్, జూనియర్‌స్థాయిల్లో ఆయన సెలక్టర్‌గా ఉన్నారు.మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌పేరుకూడా వచ్చినా ఆయన దరఖాస్తుచేయలేదని తెలుస్తోంది. 2023లో శ్రీలంకజట్టు భారత్‌కు రానుండగా ఈ పరిమిత ఓవర్ల సిరీస్‌కు ఆటగాళ్లఎంపిక కొత్తసెలక్షన్‌కమిటీకి తొలి టాస్క్ అవుతోంది. అప్పటి వరకూ చేతన్‌శర్మ నాయకత్వంలోని సెలక్షన్‌ప్యానెల్‌మాత్రమేపనిచేస్తుంది. ప్రస్తుత ప్యానెల్ సభ్యులు విజయ్ హజారే ట్రోఫీ, కుచ్‌బిహార్‌ట్రోఫీల్లో ఆటగాళ్ల ప్రతిభను నిశితంగాపరిశీలిస్తున్నారు. ప్రస్తుత కమిటీ సభ్యులు కూడా మళ్లీ దరఖాస్తుచేసుకోవచ్చు. ముంబైకి చెందిన సమీర్ దిఘే, సలైల్ అంకోలా, యుపికి చెందిన జ్ఞానేంద్రపాండే,పంజాబ్‌కు చెందిన రీతిందర్‌సోదీసైతం సెలక్టర్‌పోస్టుపట్ల ఆసక్తిచూపారని తెలుస్తోంది. సెలక్టర్‌పోస్టుకు దరఖాస్తుచేసే అభ్యర్థులు కనీసం ఏడు టెస్టులు లేదా 30 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు లేదంటే పది వన్డేలు 20 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడి ఉండాలనే షరతు విధించింది. కనీసం ఐదేళ్లముందు రిటైర్ అయి ఉండాలి. 50 ఏళ్లలోపువారై ఉండాలి. ఐదు జోన్లనుంచి ఒక్కొక్కరిని ఐదుగురు సెలక్టర్లను ఎంపికచేయనున్నారు.

## ఐసిసి ర్యాంకుల్లో గిల్, శ్రేయస్‌కు ర్యాంకులు




**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్‌లో మంచి ప్రదర్శనకుగాను టీమిండియా యువ ఆటగాళ్లశ్రేయస్ అయ్యర్, శుభమన్‌గిల్‌లు మరోఘనత సాధించారు. ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఈ బ్యాటర్లు తమ స్థానం మెరుగుపరుచుకున్నారు. 129 పరుగులుసాధించిన శ్రేయస్ అయ్యర్ ఆరుస్థానాలు దాటి 27వ స్థానంలోకి వచ్చాడు. 108పరుగులుచేసి మూడు స్థానాలు ఎగబాకిన శుభమన్‌గిల్ 34వ ర్యాంకులో నిలిచాడు. 0:1 సిరీస్‌ను న్యూజిలాండ్ జట్టుసాధించిన సంగతి తెలిసిందే.కివీస్‌తో మ్యాచ్‌లో అర్ధసెంచరీ సాధించినా కెప్టెన్‌శిఖర్‌ధావన్ రెండుస్థానాలు దిగజారిపోయాడు. సిరీస్‌కు దూరంగా ఉన్న విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ ఒక్కోస్థానం కిందకు దిగి 8,9 ర్యాంకుల్లో నిలిచారు. న్యూజిలాండ్ బ్యాటర్లు, టామ్ లాథమ్, కేన్ విలియమ్సన్‌సైతం ఒకస్థానం పురోగతినిసాధించారు. తొలి వన్డేలో ఆ జట్టు 300పరుగుల లక్ష్యం సాధించడంతో లాథమ్ కీలకపాత్రపోషించిన సంగతి తెలిసిందే. కేన్‌సైతం టాప్‌పదోస్థానంలో చేరాడు.



### పాక్‌లో ఇంగ్లండ్
## క్రికెటర్లకు వైరస్!

**కరాచి:** పాకిస్థాన్ గడ్డపై పర్యటిస్తున్న ఇంగ్లండ్‌క్రికెటర్లకు వైరస్‌సోకింది. ఇస్లామాబాద్‌లోని టీమ్ హోటల్‌లో ఉండగా వారంతా వైరస్ బారినపడ్డారు. రావల్పిండి స్టేడియంలో శిక్షణ సెషన్‌కు కూడా ఇంగ్లండ్‌క్రికెటర్లు దూరంగా ఉండిపోయారు. తొలి టెస్టుకు ముందురోజు ఇంగ్లండ్ జట్టులోని జోరూట్ జాక్‌క్రాలే, హ్యారీబ్రూక్, ఓలీపోప్, కీటన్ జెన్నింగ్స్ మాత్రమే ట్రెనింగ్‌లో పాల్గొన్నారు. మిగతా వాళ్లందరినీ విశ్రాంతితీసుకోవాలనిసూచించారు. అంతకుముందు రోజు గాయం బారినపడిన మార్క్‌వుడ్ మినహా మిగిలిన వారందరినీ విశ్రాంతితీసుకోవాలని సూచించారు. ముందురోజు గాయపడిన మార్క్‌వుడ్ మినహా అందరూ ట్రెనింగ్‌లోపాల్గొన్నారు. ఇంగ్లీష్ ఆటగాళ్లకు సోకిన వైరస్ లక్షణాలతో కొవిడ్19 వైరస్‌కు సంబంధం లేదని చెపుతున్నారు. ఎలాంటి ఇన్ఫెక్షన్ బారినపడ్డారు? ఎంతమందికి ఈ వైరస్‌సోకిందన్న అంశంపై జట్టు ప్రతినిధి డ్యానీ ర్యూబెన్ వెల్లడించలేదు. కానీ అనారోగ్యంపాలైన ఆటగాళ్లను హోటల్‌లోనే విశ్రాంతి తీసుకోవాలనిసూచించినట్లు చెప్పాడు. బెన్‌స్టోక్స్ సహా ఇంగ్లండ్ ఆటగాళ్లు ఇన్ఫెక్షన్ బారినపడటంతోట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం తొలిటెస్టుకు టాస్‌కుముందు నిర్వహిస్తారు. రెండునెలలక్రితమే ఇంగ్లండ్‌జట్టు టి20 సిరీస్ ఆడటంకోసం పాకిస్థాన్‌కురాగా ఆహారంతో సమస్యలురావడంతో ఈసారి పర్యటనకు తమతోపాటు సొంతంగా చెఫ్‌ను కూడా వెంటతెచ్చుకుంది. కాబట్టి ఇంగ్లండ్‌క్రికెటర్లు అనారోగ్యం బారినపడటానికి ఆహారం కారణం కాదనిభావిస్తున్నారు. పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌లో విజయంకోసమే తాము ఆడతామని ఇంగ్లండ్‌పేసర్‌జేమ్స్ ఆండర్సన్ వెల్లడించాడు. తాము డ్రాకోసం ఆడబోమని తమకోచ్‌కెప్టెన్‌డ్రాకోసం ఆడరన్నాడు. రావల్పిండి వేదికగా జరిగే తొలిటెస్టులో ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఆడించేందుకు ఇంగ్లండ్ నిర్ణయించింది. జట్టు చివరిసారిగా 2005లో పాకిస్థాన్‌లోపర్యటించింది. అప్పటిజట్టులో ఆండర్సన్ సభ్యుడే. మరోవైపు పాక్‌కు చెందిన టిటిపి ఉగ్రవాదసంస్థ ప్రభుత్వంతోకుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించింది. రద్దుచేసుకుంటున్నట్లుప్రకటించింది. దాడులకు తెగబడాలని పిలుపునిచ్చింది. దీనితో పాకిస్థాన్‌క్రికెట్‌ఫ్యాన్స్ ఆందోళనలోపడ్డారు.

# వాణిజ్యం

# టాప్ ఐటి కంపెనీలు ఇవే..


**ముంబై, నవంబరు 30:** ప్రముఖ ఐటి కంపెనీ అయిన హైపర్ లింక్ ఇన్ఫో సిస్టమ్స్ వివిధ రకాల డిజిటల్ సేవలను అందిస్తూ టాప్ లిస్ట్‌లో నిలిచింది. సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్ అండ్ మొబైల్ యాప్ డెవలప్ మెంట్, సేల్స్ ఫోర్స్ డెవలప్‌మెంట్ వంటి సేవలను కంపెనీ అందిస్తోంది. 2011లో ప్రారంభమైన హైపర్‌లింక్ ఇన్ఫోసిస్టమ్ సర్వీస్ కంపెనీ ఉంది. ఇది బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సొల్యూషన్స్ సైతం అందిస్తోంది. ఇంజి నీరింగ్ పరిశ్రమలకు సేవలు అందిస్తున్న సైపేజ్ సాఫ్ట్‌వేర్ జాబితాలో రెండవ స్థానంలో ఉంది. బ్యాంకులు, ఆర్థిక సేవలు, ఇన్సూరెన్స్, హెల్త్ కేర్ సేవలు, టెలికమ్యూనికేషన్స్, మీడియా, వినోదం, రవాణా వంటి రంగాలకు సేవలను అందిస్తున్న వెర్టుసా కార్పొరేషన్ కూడా టాప్ కంపెనీల జాబితాలో నిలిచింది. ఈ జాబితాలో వాలేంమ లేబ్స్, పెర్సి స్టెన్స్ సిస్టమ్స్, ఐటిసి ఇన్ఫో టెక్,



టిసిఎస్, క్యాట్ జెమిని ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టు ది న్యూ వంటి సంస్థలు ఉన్నాయి. యూరప్, యుఎస్‌లలో ఆర్థిక మందగ మనం భారత ఐటి రంగంపై ప్రభావం చూపుతుందని అందరూ భావించినప్పటికీ, అది జరగలేదు. దీనికి విరుద్ధంగా మెజారిటీ ఐటి సేవల సంస్థలు ఐరోపాలో కూడా బలమైన వృద్ధిని నమోదు చేశాయి. పరిస్థితులు అస్థిరంగా ఉన్నప్పటికీ, కంపెనీలు విజయవంతంగా వృద్ధి బాటలో ముందుకు సాగగలమని నమ్మకంగా ఉన్నాయి. మార్కెట్ కేపిటల్ టాప్ గెయినర్స్‌లో మొదటి రెండు స్థానాల్లో టిసిఎస్, ఇన్ఫోసిస్ నిలిచాయి. ఈ క్రమంలో టిసిఎస్ మార్కెట్ విలువ రూ.17,215.83 కోట్ల నుంచి రూ.12,39,997.62 కోట్లకు పెరిగింది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో రూ. 15,946.6 కోట్లు పెరిగి రూ.6,86,211.59 కోట్లకు చేరు కుంది. సూచీలోని టాప్-10 కంపెనీల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మినహాయిస్తే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్‌తో పాటు టాప్ కంపెనీల వ్యాల్యుయేషన్ పెరిగింది.

## రికార్డులు సృష్టిస్తున్న ఝున్‌ఝున్‌వాలా షేర్లు

**ముంబై, నవంబరు 30:** రాకేష్ ఝున్‌ఝున్‌వాలా మరణించిన తర్వాత ఆయన భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలా పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. దేశంలోని చాలా మంది చిన్న ఇన్వెస్టర్లు ఇప్పటికీ వారి పోర్ట్‌ఫోలియోను ఫాలో అవుతు న్నారు. తాగా ఇందులోని ఒక స్టాక్ మార్కెట్లో విజృంభించింది. రేఖా పోర్ట్‌ఫోలియోలోని నాగార్జున కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ స్టాక్ ఎన్‌ఎస్‌ఇలో యేడాది గరిష్టానికి చేరింది. చాలా కాలం నెమ్మదిగా ఉన్న స్టాక్ ప్రస్తుతం జోరును కొనసాగిస్తోంది. గడచిన 6 నెలల్లో స్టాక్ 30 శాతం ర్యాలీ చేసింది. గతంలోని రికార్డులను అధిగమిస్తూ కొత్త గరిష్టమైన రూ.84



మార్కుకు చేరింది. ప్రస్తుతం కంపెనీ మంచి ఆర్డర్ బుక్ కలిగి ఉందని తెలుస్తోంది. రానున్న బడ్జెట్‌లో కేంద్రం మౌలిక సదుపాయాల అభి వృద్ధిపై దృష్టిసారించవచ్చని తెలుస్తోంది. ఇది కంపెనీకి కూడా పరోక్షంగా కలిసొచ్చే అంశమని నిపుణులు అంటున్నారు. వీరి అంచనా ప్రకారం ప్రీ-బడ్జెట్ టార్గెట్‌గా రూ.110ని స్టాక్ టార్గెట్‌గా ఇచ్చారు. ఈ క్రమంలో స్టాప్ లాస్ రూ.75గా సూచించడం జరిగింది. ఇన్వెస్టర్లు కూడా కంపెనీపై మంచి అభిప్రాయాన్ని కలిగి ఉన్నా రు. ఎన్‌సిసి షేర్లు యేడాది గరిష్టస్థాయికి చేరుకున్నాయని ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ అనూజ్ గుప్తా అన్నా రు. కంపెనీ షేర్లు రూ.88కి చేరువైతే, ఆ తర్వాత అవి రూ.98 స్థాయికి వెళ్లవచ్చని అంచనా వేశారు. 2023 యూనియన్ బడ్జెట్‌కి ముందు కంపెనీ షేర్లు రూ.110 స్థాయిని చేరు కుంటుందని తాము భావిస్తున్నట్లు వెల్లడించా రు. ఈ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో రేఖా వాటాలను హోల్డ్ చేస్తున్నారు. జులై-సెప్టెంబర్ త్రైమాసికం వివరాల ప్రకారం ఆమెకు కంపెనీలో 7,99,33,266షేర్లు ఉన్నాయి. అంటే కంపెనీ లో రేఖాకు ఏకంగా 12.64శాతం వాటాఉంది.

## ఎల్ఐసి సొమ్ము గల్లంతు.. నిండా ముంచిన అనిల్ అంబానీ సంస్థ !

**ముంబై, నవంబరు 30:** ఆసియా కుబేరుడు ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ దివాలా తీసిన విషయం విదితమే. అప్పుల ఊబిలో కూరుకుపోయిన పారిశ్రామికవేత్త వల్ల ఎల్ఐసి భారీ మొత్తంలో సొమ్మును కోల్పోనుంది. రిలయన్స్ కేపిటల్ ఎల్ఐసికి రూ.3,400 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే ఈ మొత్తంలో కేవలం రూ.782 కోట్లు మాత్రమే ప్రస్తుతం రికవీ కానున్నట్లు తెలుస్తోంది. అంటే మొత్తం సొమ్ములో 73శాతం ప్రజల సొమ్ము మునిగిపోవచ్చు. రిలయన్స్‌లోని తన రుణాన్ని విక్రయించేందుకు ఎల్ఐసి స్విస్ ఛాలెంజ్‌ని ఆశ్రయించింది. అయితే దీనిని కొను గోలు చేసేందుకు ఎవ్వరూ ముందుకు రాలేదని తెలుస్తోంది. అయితే దీని కోసం ఎల్ఐసి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. స్విస్ ఛాలెంజ్ అనేది బిడ్డింగ్ పద్ధతి. ఇందులో ఒక పార్టీ ఆస్తి కోసం వేలం వేస్తుంది. దీని వివరాలు బహిరంగపరచబడతాయి. ఇతర వ్యక్తుల నుంచి బిడ్లు కోరబడతాయి. కానీ రిలయన్స్ క్యాప్ విషయంలో మాత్రం ఎవరూ వేలం వేయలేదు. ప్రాసెస్ అడ్వైజర్ ఐడిబిఐ ట్రస్టీషిప్ ఎల్ఐసి రుణాన్ని విక్రయించ డానికి ఎటువంటి బిడ్‌ను స్వీకరించలేదు. ఎల్ఐసి, అక్రె ఎస్ఎస్‌జి రెండూ రిలయన్స్ కేపిటల్ క్రెడిటర్స్ కమిటీ లో సభ్యులు. అక్రె కంపెనీపై రూ.1,350 కోట్ల అప్పు ఉంది. డఫ్ అండ్ ఫెల్ప్స్ రిలయన్స్ క్యాప్ స్వతంత్ర వాల్యుయేషన్ చేసింది. ఎల్ఐసి-అక్రె లావాదేవీ కంటే స్వతంత్ర వాల్యుయేషన్ ఎక్కువగా ఉంటే, ఎల్ఐసి రుణ విక్రయం తక్కువ విలువను ప్రశ్నించవచ్చని బ్యాంకర్ చెప్పారు. రిలయన్స్ కేపిటల్ దాదాపు 20 ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలను కలిగి ఉంది. వీటిలో సెక్యూరిటీల బ్రోకింగ్, ఇన్సూరెన్స్, ఎఆర్‌సి ఉన్నాయి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కేపిటల్ బోర్డును ఆర్‌బిఐ నవంబరు 30, 2021లో రద్దు చేసింది.




## ఉద్యోగులను పెంచుతున్న 'నెక్స్ట్‌జి అపెక్స్'

**ముంబై, నవంబరు 30:** బిజినెస్‌కన్సల్టెన్సీ సేవల్లోనినెక్స్ట్ జి అపెక్స్ తన ఉద్యోగుల సంఖ్యను పెద్దఎత్తున పెంచు కోనున్నట్లు ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో ఎఫ్ఎంసిజి, హెల్త్, ఎఫ్అండ్‌బి తదితర విభాగాల్లోకి విస్తరించాలన్న తమ ప్రణాళికల మేరకు అదనపు ఉద్యోగులను తీసు కోనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ సంస్థకు 543 మంది ఉద్యోగులు ఉండగా, 2023 మార్చి చివరికి 902కు తీసుకెళ్లనున్నట్లు ప్రకటించింది. అదే విధంగా 2025 మార్చి నాటికి రూ.5,361కి పెంచుకోనున్నట్లు తెలిపింది. ప్రధానంగా తమకు 80శాతం వ్యాపారం వస్తున్న పట్టణాల నుంచి నియామకాలు ఎక్కువగా ఉంటాయని,తదుపరి 40-50శాతం ద్వితీయ, తృతీయ పట్టణాల నుంచి తీసుకోనున్నట్లు పేర్కొంది. 70శాతం మంది ఫీట్ ఆన్ స్ట్రీల్ ఫ్లీట్ నుంచి ఉంటారు. 20శాతం మంది మధ్యస్థాయి పర్యవేక్షక విభాగాల్లో, 5శాతం నిర్వహణ స్థాయిలో, 3శాతం బ్యాక్ ఎండ్, 2శాతం టాప్ మేనేజ్‌మెంట్ కోసం ఉద్యోగులను తీసుకుంటాం అని సంస్థ సిఇఒ అమర్‌నాథ్ హెలెంబర్ ప్రకటించారు.

## ఐపిఒకు సిగ్నేచర్ గ్లోబల్

**న్యూఢిల్లీ, నవంబరు 30:** రియాల్టీ రంగ కంపెనీ సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు తాజాగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి పొందింది. ఇష్యూలో భాగంగా రూ.750 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీచేయనుంది. వీటికి జతగా ప్రమోటర్ సంస్థ సర్వ ప్రియా సెక్యూరిటీస్, ఇన్వెస్టర్ సంస్థ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ విడిగా రూ.125 కోట్ల విలువైన షేర్లను విక్రయానికి ఉంచనున్నాయి. తద్వారా కంపెనీ రూ.1000 కోట్లు సమీకరించే సన్నాహాల్లో ఉంది. మధ్యస్థాయి, చౌక గృహ విభాగంపై దృష్టి పెట్టిన కంపెనీ ఈక్విటీ జారీ నిధులను అనుబంధ సంస్థల రుణ చెల్లింపులు, భూముల కొనుగోలు, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. 2014లో ఏర్పాటైన సిగ్నేచర్ గ్లోబల్ ఐపిఒ చేపట్టేందుకు జులైలోనే సెబీకి ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. కంపెనీ ప్రధానంగా హర్యానాలో కార్యకలాపాలపై దృష్టికేంద్రీకరించింది.




## ఏడు బ్యాంకులపై రూ.1.25 కోట్ల జరిమానా

**ముంబై, నవంబరు 30:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలు పాటించని బ్యాంకులపై చర్యలు చేపడు తోంది. లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తూ కఠినమైన నిర్ణ యాలు తీసుకుంటోంది ఆర్‌బిఐ. ఇప్పటికే చాలా బ్యాంకు లపై భారీగా జరిమానాలు విధిస్తూ కఠినమైన చర్యలు చేపట్టింది. ఇక తాజాగా ముంబైలోని జొరాస్ట్రియన్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌ఇండియా రూ.1.25కోట్ల జరిమానా విధించింది. బ్యాంకుల పని తీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తుంది. సెంట్రల్ బ్యాంకు ఒక బ్యాంకు నిశ్చలంగా లేదా నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి జరిమానాను విధిస్తుంది. ఈ నేపథ్యంలో జొరాస్ట్రియన్ కో-ఆపరేటివ్ బ్యాంకు కొన్ని మార్గదర్శ కాలను ఉల్లంఘించినందుకు ఆర్‌బిఐ రూ.1.25 కోట్ల జరిమానా విధించింది. ఇందులో బిల్లుల రాయితీకి సంబంధించి కూడా కొన్ని నిబంధనలు పెట్టారు. ఆర్‌బిఐ తెలిపిన వివరాల ప్రకారం, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు కోసం జారీచేయబడిన బిల్లల తగ్గింపుకు సంబంధించిన నిబంధనలను జొరాస్ట్రియన్ బ్యాంకు పాటించడంలో విఫలమైంది. ఈ నియమాలు బ్యాంకులకు క్రెడిట్ లెటర్ లను జారీచేయడానికి సంబంధించిన వివిధ పరిమితులను పరిష్కరిస్తాయి. ఎనిమిదేళ్లపాటు వారి లావాదేవీలు, పత్రాల రికార్డులను నిర్వహించడంలో బ్యాంకు విఫలమైంది. అందుకే పెనాల్టీ విధించినట్లు తెలిపింది. సెంట్రోల్ బ్యాంకులు మరో 5 సహకార బ్యాంకులపై కూడా జరి మానా విధించింది. అయితే వీటన్నింటి గురించి పెద్దగా వివరాలు ఇవ్వలేదు. వివిధ నియంత్రణ నిబంధనలను పాటించకపోవడం ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉల్లంఘించి నందుకు బ్యాంకులపై ఈ జరిమానాలు పడింది.




## ఎఫ్ఎంసిజికి పెరుగుతున్న డిమాండ్

**న్యూఢిల్లీ, నవంబరు 30:** చలి పెరగడంతో చర్మ, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లు పెరిగాయి. ఈ సీజన్‌తో అయినా గ్రామీణ ప్రాంతాల్లో తమ ఉత్పత్తుల అమ్మకాలు పుంజుకుంటాయని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలు అంచనా వేసుకుంటున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుముఖం పట్టనుండడంతో వినియోగం మరింత పెరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల నుంచి వృద్ధి రికవరీ ఉంటుందని భావిస్తున్నాయి. డాబర్, ఇమామీ, మారికోస కంపెనీలకు సంబంధించి చర్మ సంరక్షణ, రోగ నిరోధక శక్తిని పెంచే ఉత్పత్తుల అమ్మకాలు గ్రామీణ ప్రాంతాల్లో, ఇ-కామర్స్ వేదికలపై పెరిగాయి. ఈ యేడాది సాగు బలంగా ఉండడం, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతున్నందున, రానున్న త్రైమాసికాల్లో గ్రామీణ ప్రాంత అమ్మకాలు బలపడతాయన్న అంచనాలు కంపెనీల్లో ఉన్నాయి. తమ ఉత్పత్తుల్లో బాడీ లోషన్, సఫోలా ఇమ్యూనివేద శ్రేణి తదితర అమ్మకాలు శీతాకాలం కీలకమని మారికో ఇండియా బిజినెస్ తెలిపింది. ఈ యేడాది కూడా అమ్మకాలు బలంగా ఉంటాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే హెయిర్ ఆయిల్ అమ్మకాలు పెరిగాయని తెలిపారు. గత కొన్ని నెలలుగా చూస్తే బాడీ లోషన్ అమ్మకాలు రెండంకెల స్థాయిలో పెరిగాయన్నారు. కనుక అంతకుముందు యేడాది ఇదే కాలంతో పోలిస్తే బాడీలోషన్ అమ్మకాల్లో 50శాతానికిపైనే వృద్ధి నమోదు చేయగలమని భావిస్తున్నట్లు మిశ్రా చెప్పారు. ఈ యేడాది పండుగల సీజన్ తమకు రికవరీపై ఆశలు కలిగించినట్లు డాబర్ ఇండియా తెలిపింది. డాబర్ చ్యవన్ ప్రాశ్, డాబర్ హనీ, గులాబరితో పాటు, చర్మ సంరక్షణ ఉత్పత్తులతో వింటర్ పోర్ట్‌ఫోలియోను రూపొందించామని చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14